VISALAANDHRA VIJAYAWADA-4 Phone 376 * * * Regd No H-203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 148] విజయవాడ • 11-8-1964 మంగళవారం [6 పేజీలు 7 పై.

7o(761

File Copy
Dept of Info & Public Relations A.P.

'విశాలాంధ్ర'
చందా వివరాలు

		ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరం	,,	28 00	,,	30 00
ఆరు మాసాలు	,	14 00	,,	15 00
మూడు మాసాలు	,,	7 00	,,	7 75
ఒక మాసం	,,	2 40	,,	2 60

సైప్రస్‌లో ప్రశాంతత

నికోషియా అగస్టు 10

సైప్రస్ అంతటా నేడు ప్రశాంతత నెలకొన్నదని గతరాత్రి ఘర్షణలు కాల్పులు జరిగినటుగా వార్తలు లేవని ఐరాస ప్రతినిధి ఒకరు ఇక్కడ తెలియజేశారు

ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా రాష్ట్రవ్యాపిత ప్రదర్శనలు

విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, గుడివాడ, మంగళగిరి, మిర్యాలగూడెం, మెదక్ లలో

సైప్రస్‌పై టర్కీదాడి తక్షణం ఆపివేయాలి

లేనిపక్షంలో అన్ని పరిణామాలకు టర్కీ బాధ్యత వహించవలసి వుంటుందని కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, అగస్టు 10

సైప్రస్‌పై టర్కీ సాగిస్తున్న దాడులను తక్షణం విరమించాలి అని కానిపక్షంలో ఆ సైనికచర్యలనుండి ఉత్పన్నమయ్యే ప్రమాదకర పరిణామాలను టర్కీ ఎదుర్కొనవలసి వుంటుందని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడు టర్కీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

టర్కీ ప్రధాని ఇనోనుకు కృశ్చేవ్ పంపిన సందేశంలో ఇలా ఉంది:

"సైప్రస్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా టర్కీ రిపబ్లిక్ ప్రభుత్వం సైనిక చర్యలకు పూనుకున్నట్లు సోవియట్ ప్రభుత్వానికి సమాచారం అందింది.

సైప్రస్ భూభాగాలపైన టర్కీ విమాన దళం బాంబులతోను మర తుపాకులతోను అగ్ని వర్షం కురిపించటం సైప్రస్ తీరానికి టర్కీ యుద్ధనౌకలను తరలించటం అందరికీ విదితమే

తత్ఫలితంగా అనేకమంది ఈ దాడులకు బలి అయ్యారు"

సైప్రస్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా సాగిస్తున్న సైనిక చర్యలను నిలిపివేయవలసిందిగా టర్కీ ప్రభుత్వానికి సోవియట్ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నది

జాతుల మధ్య సంబంధాలకు చెందిన చిక్కు సమస్యలను పరిష్కరించటానికి ఆయుధాలను ఉపయోగించటం సరియైన మార్గం కాదు

బలప్రయోగం ద్వారా ఆయుధాలను ఉపయోగించటంద్వారా ప్రజల ప్రయోజనాలకు అనుగుణ్యంకాని నిర్ణయాన్ని రుద్దటానికి జరిపే ప్రయత్నాలు పరిస్థితిని మరింత విషమం చేయటానికి మాత్రమే తోడ్పడతాయి యుద్ధప్రమాదాన్ని ఎక్కువచేయటానికి సంఘర్షణ విస్తృతమవటానికి అది దోహదం చేస్తుంది ఈ విషయాన్ని టర్కీ ప్రభుత్వం దృష్టికి యింతకు ముందే సోవియట్ ప్రభుత్వం తీసుకొచ్చింది

ఎటువంటి విదేశీజోక్యం లేకుండ తమ దేశానికి సంబంధించిన సమస్యలన్నిటిని తమకు తామే పరిష్కరించుకునే అవకాశాన్ని సైప్రస్ ప్రజాసీకమయిన టర్కీ, గ్రీకు జాతుల ప్రజలకు ఇవ్వాలి.

"తమ అంతర్గత సమస్యలను ప్రశాంత వాతావరణంలో శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకునేందుకై సైప్రస్ ప్రజలకు అవకాశం ఉండాలి. ఆ అన్వేషణ కొనసాగించేందుకు అవకాశం ఇవ్వాలి

సైప్రస్‌పై సాయుధ దాడికి స్వస్తి చెప్పవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను సర్వం సహాధికారంగల దేశమైన ఐరాసలో సభ్యురాలైన సైప్రస్ రిపబ్లిక్ పైన సైనిక దాడికి పూనుకోవటంలో ఎంతటి బృహత్ బాధ్యతను టర్కీ స్వీకరిస్తుందో మీ అనుభవమే మీకు దాని చెప్పగలదని ఆశిస్తున్నాను

శాంతి భద్రతల పునఃఉద్ధరణకుగాను సైప్రస్‌లోని ఐరాస శాంతి దళాల కమాండర్ జనరల్ తిమ్మయ్యతో అందరూ సహకరించవలసిందిగా ఆ తీర్మానం విజ్ఞప్తి చేసింది.

అమెరికా ప్రతినిధి స్టీవెన్‌సన్ ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనేక అభ్యంతరాలురావడంతో మూడు సార్లు సవరణలను చేయవలసి వచ్చింది.

సోవియట్ అభ్యంతరం

సైప్రస్ ప్రభుత్వం అంతరంగ చర్యలతో సైప్రస్‌పై దురాక్రమణ జరిపిన టర్కీచర్యను సమాన స్థాయిలో పరిగణించటానికి ఈ తీర్మానం అవకాశమిస్తున్నదని ఇది ఐరాస ప్రణాళికకు విరుద్ధమని సోవియట్ యూనియన్ జెకోస్లోవేకియాల ప్రతినిధులు అన్నారు.

సైప్రస్‌లో టర్కీ సైనికుల ప్రవేశం నిజంకాదని గ్రీకు మంత్రి ప్రకటన

ఏథెన్సు అగస్టు 10

కొక్కినా ప్రాంతంలో టర్కీ సైనికులు దిగుతున్నారని నేటి ఉదయం వచ్చిన వార్తలు యదార్థమైనవి కావని గ్రీకు విదేశాంగమంత్రి కోస్టోపోలస్ అన్నారు.

అయితే సైప్రస్ జలాలలోకి టర్కీ యుద్ధనావలు అక్రమంగా ప్రవేశించి సైప్రస్‌కు ప్రమాదం కలిగించిన మాట నిజమేనని ఆయన అన్నారు

సైప్రస్ తీరంపైన టర్కీ డిస్ట్రాయర్లు ఎంబతో దాడి చేసినమాట నిజంకాదని టర్కీ ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

భద్రతాసంఘ సమావేశానికి సైప్రస్ కోర్కె ఉపసంహరణ

లండన్ అగస్టు 10

సైప్రస్‌లో టర్కీ సైనికులను సైనిక సామగ్రిని టర్కీ డిస్ట్రాయర్లు రెండు దింపుతున్నట్లు వచ్చిన వార్తలు నిజంకాదని తేలటంతో భద్రతాసంఘ సమావేశం జరగాలని చేసిన విజ్ఞప్తిని సైప్రస్ ఉపసంహరించుకొంది.

శాంతి పునరుద్ధరణకు భద్రతాసంఘం విజ్ఞప్తి

ఐరాస అగస్టు 9

సైప్రస్‌పై తక్షణ పోరాట విరమణ జరగాలనీ పరిస్థితిని విషమింపజేసే ఏచర్యనూ ఎవరూ చేపట్టరాదనిభద్రతాసంఘం నేడు విజ్ఞప్తి చేసింది.

సైప్రస్‌పై టర్కీ విమానాలు బాంబుల వర్షాన్ని కురిపిస్తూ దాడి చేస్తున్నాయని వార్తలు రాగానే భద్రతాసంఘం తిరిగి సమావేశమై బ్రిటన్ అమెరికాలు ప్రతిపాదించినతీర్మానాన్ని ఆమోదించాయి సోవియట్ యూనియను జెకోస్లోవేకియాలు గైరుహాజరయ్యాయి

అంతకుముందు భద్రతాసంఘ సమావేశంలో అధ్యక్షుడు నీల్సన్ ప్రసంగిస్తూ, శాంతిని పునరుద్ధరించవలసిందిగా ఉభయపక్షాలకు విజ్ఞప్తి చేశారు

సైప్రస్‌కు వ్యతిరేకంగా అన్ని సైనికచర్యలను తక్షణం ఆపివేయవలసిందిగా టర్కీకి పోరాట విరమణను ప్రకటించవలసిందిగా సైప్రస్ ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు

తీర్మానాన్ని ఆమోదించకముందు గ్రీకు రాయబారి బిట్‌సోస్ ప్రసంగిస్తూ 3 గంటలకల్లా సైప్రస్‌పై విమానాల దాడిని టర్కీ నిలపని పక్షంలో గ్రీసు జోక్యం కలిగించుకుని సైప్రస్ ప్రభుత్వానికి సహాయపడుతుందని హెచ్చరించారు

"టోంకిన్ సంఘర్షణపై పరిశీలన జరిపే హక్కు జెనీవా సభకే ఉంది"

ఉత్తర వియత్నాం విదేశాంగశాఖ ప్రకటన

హనోయ్ అగస్టు 9

ఉత్తర వియత్నాం సముద్ర జలాలలో ఈ మధ్య సంభవించిన సంఘర్షణలలో జెనీవా మహాసభ సహాధ్యక్షులైన బ్రిటన్ సోవియట్ దేశాలకూ ఆ మహాసభలో పాల్గొన్న యితర దేశాలకూ మాత్రమే వియత్నాంపై అమెరికా చేసిన అత్యంత ప్రమాదకరమైన దురాక్రమణ యుద్ధ చర్యను పరిశీలించడానికి అర్హతవుందని అమెరికా కోరిన విధంగా పరిశీలించే అంతర్జాతీయ భద్రతా సమితికిలేదని ప్రకటిస్తూ ఉత్తర వియత్నాం విదేశీ మంత్రిత్వశాఖ ఇక్కడొక ప్రకటన జారీచేసింది

"కుట్రలూ, దుష్ప్రచారం ప్రాతిపదికగా అమెరికా భద్రతా సమితిలో చేసిన ఫిర్యాదును ఉత్తర వియత్నాం ప్రభుత్వం పూర్తిగా నిరాకరించింది.

ఈ సమస్యను పరిశీలించేదుకు భద్రతా సంఘానికి హక్కులేదు 1954 జెనీవా ఒప్పందాలను గౌరవించాలని ఆ ప్రకటన స్పష్టీకరించింది

మరో చంద్రలోక యాత్ర



చుక్కలనంటే ఆహార ధరలు (శంకర్స్ వీక్లీ సౌజన్యంతో)

'ప్రభుత్వ శుష్కవాగ్దానాలను ప్రజలు ఇక నమ్మేస్థితిలో లేరు'

అగస్టు 12 న "మహారాష్ట్ర బంద్" తప్పదని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎమ్. జోషీ హెచ్చరిక

ప్రభుత్వంలో చలనం లేకపోతే దేశవ్యాపిత సమ్మె తప్పదని శ్రీ డాంగే

బొంబాయి అగస్టు 9

ఆహార విధానంలో సమూలమయిన మార్పులు తేవడానికి ఏ నిర్ణయమూ చేయకుండా ప్రతిపక్షాలు తమ ఆందోళనను విరమించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేసినంత మాత్రాన తమ ఆందోళనను విరమించుకోడానికి ప్రజలు సిద్ధంగా లేరనీ అగస్టు 12 న "మహారాష్ట్ర బంద్ తప్పదని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ యస్ యం జోషి నేడిక్కడ హెచ్చరించారు అప్పటికీ ప్రభుత్వానికి చలనం లేకపోతే దేశవ్యాపితసమ్మె తప్పదని కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ డాంగే హెచ్చరించారు

సెంట్రల్ బొంబాయిలో ఒక కార్మికుల సభలో శ్రీ జోషీ ప్రసంగిస్తూ ప్రధాన అంశాలపై కేంద్రం రూపొందించే విధానాలమీద రాష్ట్ర ప్రభుత్వానికి ఏరకమయిన కంట్రోలు లేనందున శుష్క వాగ్దానాలు హామీలవల్ల ప్రయోజనమేమీ లేదన్నారు కేంద్రప్రభుత్వమే ఒక నిర్ణయానికి రాలేక గందరగోళంలో పడి వుంది అని చెప్పారు

ఆయనింకా యిలా అన్నారు:

ఆహారసంక్షోభ ఒక్కసారిగా అకస్మాత్తుగా వచ్చిందేమికాదు. రానున్న ప్రమాదాన్ని గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపక్ష పార్టీలు ప్రజాసంస్థలు పదేపదే హెచ్చరికలు చేశాయి కాని మంత్రులకు చీమకుట్టినట్లయినా లేక పోయింది

ఆహార సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ ప్రభుత్వం చాలా కాలంగా వాగ్దానాలు చేసింది. ఏటా ఆహార పదార్థాల కృత్రిమ కరువు ఏర్పడటం ఏవో చర్యలు తీసుకుటున్నామని చెప్పటం, తర్వాత సమస్యను దాటవేయటం ఇతవరకు జరిగింది. ప్రతిపక్ష పార్టీలలో ఉన్న అనైక్యత ప్రభుత్వపు పాచివేత విధానాలకు కొంత వీలిచ్చింది కాని ఈసారి పరిస్థితి వేరు సంక్షోభం తీవ్రతరమవటంతోపాటు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమస్త ప్రజలు కార్యాచరణకు సన్నద్ధమవుతున్నారు ప్రభుత్వం తన విధానాలను యిక మార్చుకోనయినా మార్చుకోవాలి లేదా గద్దె దిగాలి

దొంగ డబ్బు చర్హావ్యాపారుల ప్రమాదాన్ని తొలగించడానికి ప్రస్తుత చలామణిలో వున్న కరెన్సీని రద్దుచేసి కొత్త కరెన్సీని ప్రవేశపెట్టాలి అటువంటి చర్య ద్వారా ప్రభుత్వం అవినీతిని కొంతవరకు నిరోధించవచ్చు

ట్రేడ్ యూనియన్ నాయకుడు జార్జి ఫెర్నాండీస్ మాట్లాడుతూ యిలా అన్నారు

ఆహార సంక్షోభాన్ని గురించి మాట్లాడేటప్పుడు ప్రతిపక్షాలు కావాలని ఆందోళన చేస్తున్నట్లు అధికారంలోని పెద్దలు చెబుతున్నారు ఈ సంవత్సరం జనవరిలోనే రాగల ప్రమాదాన్ని గురించి ప్రతిపక్షాలు హెచ్చరించాయి ధాన్యం వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలనిసూచించాయి అప్పటినుంచి నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుని ఇప్పుడు ఎవరో ఏదో కావాలని చేస్తున్నారంటే ప్రయోజనమేముంది?

ఇప్పటికయినా సమయం మించిపోలేదు

అధిక ఆహార ధరలకు నిరసనగా గుజరాత్ బంద్ సందర్భంలో పోలీసు కాల్పులకు గురయినవారి స్మృతి చిహ్నంగా సభ మూడు నిమిషాలు మౌనం పాటించింది

డాంగే హెచ్చరిక

అగస్టు 12న జరిగే మహారాష్ట్ర బంద్ ఉద్యమాన్ని జయప్రదం చేయడానికి ప్రజలు సమాయత్తం కావాలని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే మరో సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తిచేశారు.

మహారాష్ట్ర బంద్ తర్వాత నయినా ఇంకా ప్రభుత్వానికి చలనంలేకపోతే త్వరలో దేశవ్యాపిత నిరసన సమ్మె జరుగుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ధనాఢ్య వర్గాలతో కాంగ్రెస్‌పార్టీ కుమ్మక్కయింది అందువల్లనే బ్లాక్ మార్కెటీర్లను ముట్టుకోవడానికి ప్రభుత్వం వెనుకాడుతున్నది అని ఆయన అన్నారు

లాల్‌నిషాన్ పార్టీ నాయకుడు శ్రీ దత్తా దేశ్‌ముఖ్ గిర్నికాంగార యూనియన్ నాయకుడు

(మిగతా 6 వ పేజీలో)

ఆహార ధాన్యాల నిల్వలను బైటికి తీయించి కిలో 46 పైసలకు అమ్మించాలని తీర్మానాలు

(విశాలాంధ్ర విలేఖరి) విజయవాడ అగస్టు 10

అధిక ధరలకు ఆహార కొరతకు నిరసనగా రాష్ట్రవ్యాపిత ప్రదర్శనలు జరుపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి యిచ్చిన పిలుపు ననుసరించి విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, గుడివాడ, మిర్యాలగూడెం, మెదక్, నర్సాపురం మొదలైనచోట్ల వేలాది ప్రజలు నిన్న ప్రదర్శనలు జరిపినట్లు ఇప్పటివరకు వార్తలు అందాయి ఆహారధాన్యాల నిల్వలను బైటికి తీయించాలనీ కిలో బియ్యం 46 పైసలచొప్పున అమ్మించాలని ఆయాచోట్ల సభలలోతీర్మానించారు

విజయవాడలో గవర్నరుపేటలోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంనుండి పెద్ద ఊరేగింపు ప్రారంభమయి గాంధీనగరం, వించిపేట కొత్తపేటలగుండా సాగి అన్సారీ పార్కుకు చేరింది.

వెయ్యిమందితో జరిగిన ఈ ప్రదర్శనకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ బెల్లపు శ్రీరాములు, శ్రీ ఎస్ వెంకటేశ్వరరావు పట్టణ సమితి సభ్యులు శ్రీ సుకమం రంగారావు ప్రభృతులు నాయకత్వంవహించారు

హోటల్ రిక్షా ప్రెస్ మునిసిపల్ సిమెంట్ టింబరు /ఫైర్‌వుడ్ ఇంజనీరింగ్ మోటారు ట్రాన్స్‌పోర్టు తదితర పరిశ్రమలకు చెందిన కార్మికులు కార్మికపురం, సీతారాంపురం, మాచ్యారావుపేట, దుర్గాగ్రహారాలకు చెందిన మహిళలు ఈప్రదర్శనలో పాల్గొన్నారు

అధిక ధరలను అదుపులో పెట్టాలి ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి "బ్యాంకులను జాతీయం చేయాలి" "ఆహారం అందించండి లేదా గద్దెనుండి దిగండి" అనే నినాదాలు పట్టణమంతా మార్మ్రోగాయి

గుడివాడలో 1500 మంది కష్టజీవుల ప్రదర్శన

గుడివాడ అగస్టు 9

అధిక ధరలకు నిరసనగా గుడివాడ పట్టణంలో తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన నేటి సాయంత్రం 5 గంటలకు 1500 మందితో పెద్ద ఊరేగింపు జరిగింది

ఊరేగింపులో గుడివాడ పట్టణంలోని వ్యవసాయ కార్మికులు పట్టణంలోని కార్మికులు పాల్గొన్నారు అనంతరం హైస్కూలు సెంటరులో శ్రీ కానూరి వెంకట రంగదాసుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో రాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అట్లూరి సీతారామయ్యగార్లు నిత్యజీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవటంతోసామాన్యప్రజలు ఎలాకష్టనష్టాలకు లోనవుతున్నారో వివరిస్తూ ప్రసంగించారు

రూపాయికి రెండు కిలోల చొప్పున బియ్యం అమ్మించే ఏర్పాట్లు చేయాలని జీవితావసర వస్తువుల ధరలను కంట్రోలు చేయాలని గుడివాడలో చౌకడిపోలు స్థాపించాలని అగస్టు 24 - 28 మధ్య తేదీలలో భారత కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన దేశవ్యాప్తంగా జరుగుతున్న సత్యాగ్రహంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు విరివిగా పాల్గొనాలని కోరుతూ బహిరంగసభలో తీర్మానించారు.

ఏలూరులో 500 మంది ప్రదర్శన

ఏలూరు, అగస్టు 9

ఏలూరు పట్టణంలో నేటి ఉదయం పది గంటలకు పట్టణ తాలూకా కమ్యూనిస్టు సమితులు తాలూకా వ్యవసాయ కార్మికసంఘం, టౌన్ కార్మికసంఘం, జూట్ కార్మిక సంఘాల

(మిగతా 6 వ పేజీలో)

ఆహారసమస్యపై చర్చకు అఖిలపక్ష సమావేశం

ప్రభుత్వానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి విజ్ఞప్తి

విజయవాడ అగస్టు 10

రాష్ట్రంలో దిన దినం క్లిష్టమవుతున్న ఆహార సమస్యా పరిష్కారానికి మార్గాల నన్వేషించేటందుకు అఖిలపక్ష సమావేశం జరపాలని నేడు శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఎం ఎల్ ఏ ప్రభుత్వాన్ని కోరుతూ దిగువ ప్రకటన చేస్తున్నారు

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆహారసమస్య పరిష్కారానికని ప్రకటనలు విరివిగా చేస్తున్నారు వారు తాము ప్రకటించిన చర్యలు తీసుకొనిన తరువాతకూడ పరిస్థితులు అదుపులోకి రాలేదు ముఖ్యపట్టణాలలో చిల్లర దుకాణాలలో స్టాకు లేవని వ్రాసినట్లు వార్తలు వస్తున్నాయి. రహస్య వ్యాపారం పెరుగుతున్నట్లు ద్యోతకమగుచున్నది.

ప్రభుత్వం ధరలు పెంచినాకూడ ఆహారధాన్యాలు విడుదల కావటంలేదు పరిస్థితులు అన్ని పార్టీలవారిని కలవరపెడుతున్నాయి వీటిని చర్చించి తగు నిర్ణయాలు చేయుటకు అఖిలపక్ష సమావేశం జరపాలిసిన అవసరం వున్నది. ఈ విషయాన్ని శాసనసభ సమావేశంలోకూడా ప్రస్తావించాము కాని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలతో యింత ముఖ్య సమస్యను సంప్రతించుటకు అంగీకరించలేదు ఆహారపరిస్థితి రోజురోజుకూ తీవ్రతరమగుతున్నది. అసమగ్రమైనట్టి చర్యలను కూడ దొంగ వ్యాపారస్తులు నీళ్లు కారుస్తున్నారు. పరిస్థితులు పూర్తిగా చెయ్యిజారకపూర్వం అఖిలపక్ష సమావేశం జరుపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

"ధరలు తగ్గించడానికి బదులు హెచ్చించడం గర్హనీయం"

బందరులో వివిధ రాజకీయాభిప్రాయాలు గల పురప్రముఖుల సంయుక్త ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

బందరు, అగస్టు 8

ఆహారధాన్యాల ధరలు తగ్గించాలని ప్రజానీకం ఆందోళన చేస్తూవుంటే వాటి ధరలను మరికొంత పెంచిన ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ వివిధ రాజకీయాభిప్రాయాలుగల బందరు పురప్రముఖులు నేడొక సంయుక్త ప్రకటన చేశారు

ఈ ప్రకటన చేసినవారిలో పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటస్వామిగారుకూడా వున్నారు

ప్రకటనలో యిలా వుంది

"పెరుగుతున్న ఆహార పదార్థాల ధరలను అరికట్టకపోతే దేశ ఆర్థిక పరిస్థితే దెబ్బతిని విషమ పరిణామాలు సంభవించే పరిస్థితులు కలుగుతున్నాయి బందరు పట్టణంలో పెదనలో పేదకు మాత్రం చౌక బియ్యం డిపోలు తెరిచారు. కాని ఆ డిపోలకు బియ్యం సప్లయి లేక మూసివేశారు ఆ డిపోల్లో బియ్యం అమ్మిన రోజుల్లో కూడా నాసిరకం ఎందుకూ పనికిరానివి కిలో 60 పైసలు అమ్ముతున్నారు పైగా ప్రభుత్వం ఆ రేటును కూడా పెంచి ధరలను ప్రకటించింది. దాంతో 66 పైసల నుండి 70 పైసల వరకూ డిపోల్లో నేడు బియ్యం ధర ఎగిరింది. ప్రజలుధరలు తగ్గించమని ఆందోళనచేస్తుంటే ప్రభుత్వం ధరలు పెంచింది అందువల్ల చౌక డిపోల్లో మంచిరకం బియ్యం రూపాయికి రెండు శేర్లచొప్పున అమ్మించాలనీ డిపోలకు సరిపడా బియ్యం ఎడతెగకుండా సప్లయి చెయ్యాలనీ ధరలను అదుపులో పెట్టుటకు తగుచర్యలు తీసుకోవాలనీ కోరుతున్నాం

ప్రకటనపై సంతకాలు చేసినవారి పేర్లుఇవి

శ్రీయుతులు యర్రంశెట్టి కృష్ణమూర్తి సర్‌పంచ్ (చెన్నూరు గ్రామ పంచాయతీ) పి కృష్ణమూర్తి (అడ్వకేట్), మండల వెంకటస్వామి (పార్లమెంటు సభ్యులు) ఆర్ కె మాధవ్ (కార్యదర్శి భారత్ సేవక్ సమాజ్) ఎ వెంకటేశ్వరరావు (అడ్వకేట్), యం వి సుబ్బారావు (అడ్వకేటు) డాక్టరు కె వెంకట రామశాస్త్రి (మున్సిపల్ కౌన్సిలర్), చిన్నకోట ఉదయ భీమరాజు (అడ్వకేటు), బి కృష్ణమూర్తి (అడ్వకేటు), డా॥ పోతరాజు కోదండపాణిరావు డాక్టర్ దల్లా రామకృష్ణారావు, బి వెంకటేశ్వరరావు (అడ్వకేటు) టి రఘునాథరావు (అడ్వకేటు) డాక్టర్ ఎ యస్ రావు మద్దూరి శేషాచలం, మురారి లక్ష్మీపతి (అడ్వకేటు), కోకా నారాయణ

(మిగతా 6 వ పేజీలో)

ద్వపక్ష సంప్రతింపులపై స్టేట్‌బ్యాంకు మేనేజిమెంటు, ఉద్యోగుల మధ్య అంగీకారం

బొంబాయి అగస్టు 8

బ్యాంకు ఉద్యోగుల కోర్కెల పరిష్కారం నిమిత్తమై స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజ్‌మెంట్‌కూ బ్యాంకు ఉద్యోగుల సంఘానికీ మధ్య త్వరలోనే సంభాషణలు జరుగుతాయని మేనేజ్‌మెంటు ప్రతినిధి ఒకరు చెప్పారు

ఈ సమావేశం ఈనెల 13 వ హైదరాబాద్‌లోగానీ లేదా 20 వ తేదీన బొంబాయిలో గానీ జరుగుతుందని చెప్పారు.

శనివారంనాడు మేనేజిమెంటుకూ ఉద్యోగులసంఘ ప్రతినిధులకూమధ్య ఢిల్లీలో జరిగిన సమావేశం ఈ నిర్ణయం చేసిందని కూడా ఆయన అన్నారు.

రక్తపోటుకు గురయిన ఇటలీ అధ్యక్షుడు క్రమంగా కోలుకుంటున్నారని వైద్య ప్రకటన వెలువడింది.

త్రైపాక్షిక సమావేశం బహిష్కరణ

న్యూఢిల్లీ అగస్టు 9

బ్యాంకు ఉద్యోగులు కొనసాగిస్తున్న నిబంధనల మేరకే పని అన్న ఆందోళనవల్ల ఉత్పన్నమైన వివాద పరిష్కారానికంటూ కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ గురువారం నాడు ఏర్పాటుచేసే త్రైపాక్షిక సమావేశంలో స్టేట్‌బ్యాంక్ ప్రతినిధులూ అఖిలభారత స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రతినిధులూ

(మిగతా 6 వ పేజీలో)

మధ్యధరాసముద్రంలోని అమెరికన్ నౌకా దళం నేపుల్సునుంచి ప్రయాణం

రోమ్ అగస్టు 9

అమెరికా ఆరవ నౌకాదళానికి చెందిన కొన్ని యుద్ధనావలు ఎఫ్ డి రూజ్వెల్టు అనే విమాన వాహక నౌకతో సహా నేపుల్సు రేవు నుంచి నేటిరాత్రి ఎక్కడికో బయలుదేరాయి

రేడియో రాకెట్లను ప్రయోగించే బోస్టన్ అనే నౌకా నాలుగు డిస్ట్రాయర్లూ మరికొన్ని నౌకలూ ఈ విధంగా బయలుదేరాయి ఎక్కడికి పోతున్నదీ అధికార్లు తెలుపలేదు

విశాలాంధ్ర

సైప్రస్ పై టర్కీ దురాక్రమణ

ఒకప్రక్క ఉత్తరవియత్నాంపై అమెరికా విమానాలు రగిల్చిన మంటలు చల్లారనేలేదు అప్పుడే మరొకప్రక్క సైప్రస్ లో టర్కీ యుద్ధాగ్నిజ్వాలలను రగుల్కొల్పింది

ఈ రెండు దురాక్రమణ చర్యలు ఒకేసారి జరగటం యాదృచ్ఛికం కాదు

అమెరికా ఉత్తర వియత్నాంపై దురాక్రమణ జరుపుతున్న సమయమే సందట్లో సడేమియాగా తాను సైప్రస్ పై దాడి చేయడానికి కూడా తగిన కాలమని టర్కీ నిశ్చయించినట్లు కన్పడుతోంది

సైప్రస్ గ్రామాలపై టర్కీ జెట్ విమానాలు మంటలబాంబులు వేశాయనీ గ్రామాలకు గ్రామాలే అగ్నిజ్వాలలకు ఆహుతై నామరూపాలు లేకుండా పోయాయనీ వందలాది సైప్రస్ పౌరులు మరణించారనీ తాజా వార్తలవలన తెలుస్తోంది సైప్రస్ పై విమానదాడులను సైనిక చర్యలను కట్టిపెట్టవలసిందిగా భద్రతాసంఘం చేసిన విజ్ఞప్తినికూడ ఖాతరుచేయకుండా ఇంత దురాగతానికి పూనుకోగల దమ్ము టర్కీకి ఎక్కడనుండి వచ్చింది? ఉత్తర అట్లాంటిక్ కూటమిలోను పశ్చిమాసియా సైనిక కూటమిలోను సభ్యత్వంగల తనకు బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదుల అండదండలుండగలవనే ధీమాతోనే టర్కీ ఈ దారుణానికి ఒడిగట్టింది

సైప్రస్ చిన్న దేశం సుమారు ఆరు లక్షల లోపు జనాభా ఉత్తర అట్లాంటిక్ కూటమి సైన్యాలు ముఖ్యంగా బ్రిటిష్ అమెరికా సామ్రాజ్యవాదుల అదరింపులు, బెదరింపులకు టర్కీ దురాక్రమణ చర్యలకు అది తట్టుకో గల్గిందంటే సైప్రస్ ప్రజల ఐక్యత పశ్చిమాసియాలోవిముక్తిచెందినఅరబ్బుదేశాల అండదండలు అన్నిటికన్నా సోవియట్ సోషలిస్టు దేశాల అభయహస్తమూ అందుకు కారణాలు

ఉత్తర అట్లాంటిక్ కూటమి పరిధిలోనే సైప్రస్ సమస్యను పరిష్కరించాలని సామ్రాజ్యవాదుల ఆకాంక్ష సైప్రస్ ను విభజించి అందులో ఒక భాగాన్ని తమ యుద్ధ వేదికగా ఉపయోగించుకోవాలని బ్రిటన్ అమెరికాల ఊబలాటం

విభజించి పరిపాలించు అనే సామ్రాజ్యవాద నీతినే సైప్రస్ లో కూడ సామ్రాజ్యవాదులు ఉపయోగించుతున్నారు సైప్రస్ జనాభాలో ఐదవ వంతు టర్కీజాతివారు అందుచే స్థూలంగా ఈ సమస్య గ్రీక్ - టర్కీ జాతుల సమస్యగా కన్పించవచ్చు కాని ఆ భ్రమ కల్పించడానికి కారణం సామ్రాజ్యవాదులే

నిజానికి ఈనాటి సైప్రస్ సమస్య ఉత్తర అట్లాంటిక్ కూటమికి - ముఖ్యంగా బ్రిటిష్ అమెరికా సామ్రాజ్యవాదులకు - వ్యతిరేకంగా తమ స్వాతంత్ర్యానికై సైప్రస్ ప్రజలు సాగించుతున్న పోరాట సమస్యయే

పశ్చిమాసియాలోని అరబ్బు తదితర విమోచనోద్యమాలను రక్తపాతంలో ముంచడానికి అవకాశం కల్గించే కీలక సైనిక స్థావరంగా సైప్రస్ ను మార్చాలని ప్రయత్నించుతున్న సామ్రాజ్యవాదుల దుష్టపన్నాగాలను ఎదుర్కొనడమే సైప్రస్ ప్రజాపోరాట లక్ష్యం

సైప్రస్ లో శాంతి నెలకొనాలంటే సామ్రాజ్యవాదులు రుద్దిన జ్యూరిచ్ లండన్ ఒడంబడికలను రద్దు చేయాలనీ సైనిక స్థావరాలను ఎత్తివేయాలనీ సైప్రస్ లో విదేశీ సేనలు తొలగిపోవాలనీ సైప్రస్ ప్రజానీకం ఆందోళన చేస్తూవుంది

సామ్రాజ్యవాదుల జోక్యం తొలగిన నాడు సైప్రస్ లోని మైనారిటీల సమస్యా పరిష్కారం ఏమంత కష్టం కాదు కార్మికవర్గ తదితర అభ్యుదయ ఉద్యమాలలో ఈరెండు జాతులకుచెందినవారు విరివిగాపాల్గొనడమే ఇందుకు తార్కాణం 1958 లోనూ తద్వాతనూ టర్కీసాగించిన హింసాకాండ ఫలితంగా ఈ సామరస్యం కొంత సన్నగిల్లినా మైనారిటీ జాతులు కొంత పెడదారులు పట్టినా సామ్రాజ్యవాదులు వైదొలగిననాడు ఈ సమస్యాపరిష్కారం ఏమంత కష్టమైనది కాదు ఈ నాడు కూడా సైప్రస్ శ్రామిక ప్రజల అభ్యుదయ పార్టీ (ఎకెల్)లో మైనారిటీ జాతి అయిన టర్కీ ప్రజల ప్రతినిధులు తగినంతగా ఉండటమే ఇందుకు తార్కాణం

శతాబ్దాలుగా గ్రీక్ టర్కిష్ మైనారిటీప్రజలు వ్యవసాయ క్షేత్రాలలో కలిసి పనిచేశారు గనులలో ఫ్యాక్టరీలలో రేవులలో కలిసి పని చేస్తూ వచ్చారు తమ వర్గప్రయోజనాలకోసం కలిసి పోరాడారు గ్రీకు టర్కీవారు పాల్గొనని సమ్మె అంటూ సైప్రస్ కార్మికోద్యమచరిత్రలో లేదు

అందుచే ఈ కృత్రిమ విభేదాలూ కలహాలూ సామ్రాజ్యవాదుల పన్నాగాల ఫలితమే

ఏడెనిమిది మాసాలుగా సైప్రస్ సమస్య ఆరని కుంపటిలా వుంది ఈ సమస్యను ఐరాస ద్వారా గాక తెర వెనుక తమ ఆధ్వర్యాన తమ కనుకూలంగా పరిష్కరించుకోవాలని ఉత్తర అట్లాంటిక్ కూటమి ముఖ్యంగా అమెరికా ప్రయత్నించింది గ్రీక్ టర్కీ ప్రధానులను అమెరికా ప్రభుత్వం పిలిపించింది టర్కీకి అనుకూలంగా గ్రీస్ మెడవంచాలని ప్రయత్నించింది కాని గ్రీక్ ప్రధాని ఇందుకు తిరస్కరించాడు సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ కూడా ఐరాస మధ్యవర్తిత్వాన్ని తప్ప మరో మధ్యవర్తిత్వాన్ని అంగీకరించనన్నాడు

మొన్న వియత్నామ్ లో ఈనాడు సైప్రస్ లో - ఇలా సామ్రాజ్యవాదులు వారి తొత్తులూ యుద్ధాగ్నిజ్వాలలు రగుల్చుతూ ప్రపంచాన్ని మరొక మారణహోమంలోకి ఈడ్చుతూ వుంటే స్వాతంత్ర్యప్రియులెవ్వరూ సహించజాలరు శాంతికాముక ప్రపంచం టర్కీ దురాగతాలకు స్వస్తిచెప్పవలసిందిగా ఎలుగెత్తి చాటుతుందనడంలో సందేహం లేదు భద్రతాసంఘ ఆదేశాలను ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ధిక్కరించి హత్యాకాండ ఇంకా ఇలాగే కొనసాగిస్తే సైప్రస్ ఇరుగు పొరుగున ఉన్న సోవియట్ తదితర సోషలిస్టు రాజ్యాలూ విముక్తి చెందిన అరబ్ రాజ్యాలూ మిన్నకుండా కూర్చుంటాయని తలచడం పొరపాటు టర్కీ దురాక్రమణ చర్యలను మొగ్గలోనే త్రుంచి ప్రపంచశాంతిని పరిరక్షించవలసిన బాధ్యత సైప్రస్ స్వాతంత్ర్యాన్ని కాపాడవలసిన ధర్మం ఐరాసపైననే కాదు యావత్ మానవాళిపైన ఉంది

కాశ్మీరులో జాతీయ మహాసభ పునర్నిర్మాణం

శ్రీనగర్ ఆగస్టు 9

జమ్మూ కాశ్మీర్ లో అధికారంలోవున్న జాతీయ మహాసభను పైనుండి క్రిందివరకు పునర్నిర్మించాలనే ప్రతిపాదనను ఆగస్టు 12 నుండి 2 రోజులపాటు జరుగనున్న పార్టీ కార్యకర్తల సదస్సులో చర్చించవచ్చునని తెలుస్తుంది

పార్టీలో న్యాయవాదులకు ఆర్థిక శాస్త్రవేత్తలకు స్థానం కల్పించటం ద్వారా పార్టీని విస్తృత పరచాలనే ప్రతిపాదనకు పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్ మీర్ ఖాసిమ్ సారథ్యంలో తయారుచేయబడిన నివేదికలో అధిక తర ప్రాధాన్యంఇవ్వబడింది

రాష్ట్రంలోని ఆర్థిక పథకాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలను సాగించాలని నివేదికలో సూచించబడింది.

జాతీయ మహాసభకు అనుబంధింపబడిన పాత కేంద్ర కార్మిక సంఘ కార్యవర్గం స్థానంలో కార్మిక సంఘ నిర్మాణానికి నూతన రూపాన్ని ఏర్పరచేందుకు ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటుచేయబడింది.

రాష్ట్రపతి రష్యా పర్యటన
సెప్టెంబరులో

మాస్కో ఆగస్టు 9

సోవియట్ యూనియన్ను దర్శించవలసిందిగా సోవియట ప్రభుత్వం కోరికను రాష్ట్రపతి రాధాకృష్ణన్ అంగీకరించారు సెప్టెంబరు మొదటి 10 రోజులలో వారు రష్యా రాగలరని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

జాంజిబార్ లోని భారతీయులు ఆ దేశ ప్రజల్ని దోచుకొనే పెట్టుబడిదార్లుగా రుజువు చేయడానికి సైనా జాంజిబార్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తుంది.

పెట్టుబడిదారీ వ్యవస్థలోని అరాచకానికి వ్యతిరేకంగా భారత ప్రజల మహా వెల్లువ

గుత్తపెట్టుబడిదారుల, బ్యాంకర్ల, నిల్వవ్యాపారస్తుల దోపిడీ నరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత నగ్నస్వరూపం

గుత్తాధిపతుల దాడుల నుంచి, బ్యాంకర్ల పన్నాగాలనుంచి దొంగ వ్యాపారుల బారినుంచి ప్రజలను కాపాడలేకపోతున్న కాంగ్రెసు పాలక పక్షం అసమర్థత కళ్లకు కట్టినట్లు ఇప్పుడు అందరికి కన్పిస్తున్నది వారు అతి జాగ్రత్తగా పథకం ప్రకారం రూపొందించిన ఆర్థిక విధానం నిజస్వరూపం పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలోని అరాచకత్వం ఇప్పుడు ప్రస్ఫుట మవుతున్నది కనుకనే గడచిన పదిహేడేళ్లలోను ఎన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో బ్రహ్మాండమైన స్థాయిలో లక్షలాది ప్రజానీకం కట్టువిప్పుపొంది కార్య రంగంలోకి దుముకుతున్నారు

దేశమంతటా ఫాక్టరీల్లో పొలాల్లో గనుల్లో కార్ఖానాల్లో పనిచేస్తున్న 18 కోట్ల 80 లక్షల శ్రామిక ప్రజలు వారు కాయ కష్టం చేసేవారవనీయండి లేదా మానసిక శ్రమచేసే బుద్ధిజీవులవనీయండి-అంతా ముక్త కంఠంతో యీనాడు ఒకేఒక ప్రశ్న సూటిగా అడుగుతున్నారు: కొండలు పిండయ్యేలా మా కండలు కరిగిస్తున్నాం దేశానికి మా శ్రమను ధార పోస్తున్నాం. మా శ్రమంతా ఏ బుగ్గిపాలవుతోంది? మా శ్రమ సృష్టించే సంపదయావత్తూ ఏమైపోతోంది? కొద్దిమంది కోటీశ్వరులు అహోరాత్రం తటసీ దాచివేస్తుంటే, చుక్కలంటేలా జీవితావసర వస్తువుల ధరలన్నీ పెంచివేస్తుంటే దేశాన్ని సక్షోభంలో ముంచుతూ ప్రజల ప్రాణాలతో వారి ఉదాసీనతో చెలగాటలాడుతూ చట్టా వ్యాపారాలు సాగిస్తుంటే చూస్తూ వూరుకోవాలా? తిండికి, గుడ్డకూ తలదాచుకొనేటందుకు చేరెడు స్థలానికి మేమెందుకు కటకటలాడి పోవాలి? అని వారడుగుతున్నారు.

వారి ప్రశ్నలకు సమాధానాలు రావటంలేదు పరిష్కారాలు లభ్యమవటంలేదు. అందుకనే ప్రజల ఆర్తిని పట్టించుకొనని బూర్జువావర్గం అవర ప్రభుత్వ దారుణ నిర్లక్ష్యానికి జవాబుగా నిరసన చర్యలకు దిగుతున్నారు. అంతకువినా వారికి గత్యంతరంలేదు. ప్రజలు కదలక తప్పని పరిస్థితి వచ్చింది వారు కదిలారు ఆ కదలిక పాలక వర్గాలపై కొంత ప్రభావమూ కల్గించింది

అయితే అంతమాత్రమే సరిపోలేదు.

బెదిరింపులు బెల్లింపులు

సంఘ వ్యతిరేకచర్యలు చేసే అక్రమ నిల్వదారులపై గట్టి చర్య తీసుకుంటామని అటు కేంద్ర ప్రభుత్వమూ యిటు రాష్ట్ర ప్రభుత్వాలూ పదేపదే హెచ్చరికలు చేశాయి బెదిరించాయి రాజధానిలో గోదాములపై పోలీసుల 'దాడి' వెళ్ళడం సైతం జరిగింది

శ్రీ ఎస్. ఎ. డాంగే

వేల టన్నుల ఆహార ధాన్యపు రాసులు వారి గోదాముల్లో కండ్లఎదుట ప్రత్యక్షంగా కన్పించాయి

మరుక్షణంలో ప్రభుత్వం వారిని వెనక్కు పిలిపించుకొంది. వ్యాపారస్థులు ప్రభుత్వ అధికారులపై 'తిరుగుదాడి' ప్రారంభించారు ప్రభుత్వం లెంపలువాయించుకొని గోదాములను తిరిగివారికే స్వాధీనం చేసింది. ఇది తాయేదో పొరబాటుగా మాత్రమే జరిగినదని అసలు గోదాములపై 'దాడి చేయడం తమఉద్దేశం కానేకాదని సంజాయిషీ చెప్పుకొంది లాంఛనపూర్వకంగా 'తనిఖీ కోసమే యిదంతా చేశామని చెప్పుకొంది. అక్రమ నిల్వదారుల క్షేమ సమాచారాలు విచారించడానికోసం. మాత్రమే ఉద్దేశించిన చుట్టపుచూపు తప్పయిది మరేమీ కాదని తేలింది. వ్యాపార వర్గాలకు అనవసరపు చికాకు కల్పించినందుకు పాలకులు క్షమాపణ చెప్పుకొన్నారు

ఎంత పక్షపాతం?

"హాపూర్ ధాన్యం గిడ్డంగులపై "దాడి" చేసి అక్రమ నిల్వలను వెలికిలాగిన పాపానికి ప్రజలపై విరుచుకుపడింది పదకొండు మంది స్త్రీలను అరెస్టుచేసి జెయిలుకటకటాల వెనుకకు పంపింది. యీ ప్రభుత్వమే.

"అధిక ధరలకు నిరసన తెలిపేటందుకు ప్రభుత్వంపై వచ్చిన అవిశ్వాస తీర్మానానికి తమ సమర్థనను వ్యక్తం చేసేటందుకూ వెయ్యి మంది సత్యాగ్రహులు శాంతియుతంగా బొంబాయి శాసన సభ ముందుకు వెళ్లారు. ప్రభుత్వం వారిని అరెస్టు చేసింది పోలీసు వ్యాన్లలో కుక్కి జైళ్ళకుతరలించారు అర్ధరాత్రి వేళ చడీ చప్పుడు లేకుండా వారిని వీధుల్లోకి విసిరివేసిన ఘనకార్యమూ యీ ప్రభుత్వానిదే

జూలై 31 న కేరళ కార్మికవర్గం యావత్తూ ఐక్యంగా సమ్మె చేసింది ఈ నెల అయిదో తేదీన గుజరాత్ శ్రామిక ప్రజలూ యిదే చేశారు 12 వ తేదీన మహారాష్ట్ర బంద్ జరుగబోతోంది బ్యాంకుల ఉద్యోగులు అమోఘమైన దేశవ్యాపిత ఐక్య కార్యాచరణద్వారా బ్యాంకు ప్రభువుల మగత వదిల్చారు

రాజకీయ పార్టీలన్నీ సత్యాగ్రహాలను రంగంలోకి దించుతున్నవి ఆర్థిక వనరులనూ వాణిజ్య వ్యాపారాలనూ ఉత్పత్తినీ తమ ఉక్కు కౌగిలిలో బంధించుకొని అరాచక స్థితిని కల్పిస్తూ ప్రజలను ఆకటిబాధతో అలమటింపజేస్తున్న గుత్త పెట్టుబడిదారీ వర్గాలపైన గట్టి చర్యలకు తలపడవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నవి.

భారత కమ్యూనిస్టుపార్టీ యీనెల 24 న దేశవ్యాప్తంగా సత్యాగ్రహ మహోద్యమం ప్రారంభించబోతూ వుంది

ఢిల్లీ మార్గదర్శకత్వం

ఢిల్లీ ప్రాంత కమ్యూనిస్టు కౌన్సిల్ యిందు కోసం చేస్తున్న విస్తృత సన్నాహాలను చూస్తే యీ ఉద్యమ వ్యూహవ్యవహారం ఏవిధంగా వుండబోతున్నదో దిఙ్మాత్రంగా బోధపడుతుంది.

మొదటి రోజున కమ్యూనిస్టు పార్టీ ట్రేడ్ యూనియన్ లూ ఇతర ప్రజాసంఘాలూ సమీకరించిన వాలంటీర్లు రాజధానిలోని పెద్ద పెద్ద ధాన్యం మండీలవద్దనూ వస్త్ర వ్యాపార మార్కెట్లువద్దా పికెటింగ్ చేస్తారు. వాటిల్లో దస్త్రావ్యాపారమూ టోకు వర్తకమూ జరగకుండా అడ్డగిస్తారు

మరుసటి రోజు ఆగస్టు 25 న బ్యాంకుల ముందూ, స్టాక్ ఎక్స్ఛేంజీల ముందూ పికెటింగ్ చేసి వాటిపని సాగకుండా చేస్తారు.

మూడవ రోజున దేశ ప్రజలకు తిండి పెట్టాల్సిన బాధ్యతా అందుకు సంబంధించిన ఏర్పాటుకారాలకూ కేంద్రమైన ఆహార మంత్రిత్వశాఖ కార్యాలయంపై 'సత్యాగ్రహ దాడి జరుగుతుంది.

త్రిదళ కార్యాచరణ

అంటే ప్రస్తుత సంక్షోభానికి కేంద్ర స్థానాలయిన మూడు ప్రధానరంగాలపై యీ మూడు రోజులూ దాడులు కేంద్రీకృత మౌతవి ఆహార నిల్వదారులవర్గం, ఆర్థిక వనరుల్ని రాజ్యాంగాధికారాన్ని గుత్తగొని ప్రజా జీవితాన్ని కడగండ్లపాలు చేస్తున్న అపవిత్ర మూర్తిత్రయంపై ఈ మూడురోజులదాడులు కేంద్రీకరించబడతవి దేశం వర్తమాన సంక్షోభంనుండి బయటపడడానికి అనువైన దండాను ఢిల్లీ కార్యాచరణ సూచిస్తుంది.

శాంతియుతంగానూ ప్రజాస్వామిక విధివిహితంగానూ జరిగే యీ సత్యాగ్రహ కార్యాచరణకు పలు ప్రదేశాల్లో జరిగిన రాష్ట్రవ్యాపిత సమ్మెలు నాంది ప్రస్తావన గావించాయి ఈ కార్యాచరణ యింతటితో నిలిచిపోయేది కాదు ఇంతకంటే పటిష్టమైన కార్యాచరణ జరగాల్సి ఉంటుంది స్వాతంత్ర్యోద్యమ దశలో మననేత ప్రజానీకం వాడిన దేశవ్యాపిత జనహర్తాల్ ఎమ్మెహర్తాల్ అనే మహాస్త్రాన్ని ప్రయోగించాల్సి వుంటుంది.

ప్రజాతంత్ర రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలూ ఐక్య కృషికి సమ్మతించి సమైక్యంగా పిలుపివ్వగలిగినప్పుడు మాత్రమే యిలాంటి ఉన్నత తరహా కార్యాచరణ సాధ్యపడుతుంది. ఈనాడింకా కార్మిక వర్గంలోని వివిధ తరగతులూ వివిధ కేంద్ర సంస్థలూ తమంతకు తాముగానో లేదా ఆయా నగరాలకో రాష్ట్రాలకో మాత్రమే పరిమితంగా ఐక్య కార్యాచరణకు సిద్ధపడుతున్నవి

మనమంతా యేకం కాలేకపోయినా ఐక్య వేదిక నుండి ముక్త కంఠంతో మాట్లాడ లేకపోయినా శ్రామిక ప్రజా ప్రయోజనాల రక్షణకోసం యావత్తు జాతిని వర్తమాన సంక్షోభంనుండి బైటపడవేసేటందుకు విడివిడిగానైనా పీడకులపై ఒకేసారి దెబ్బ తీయరాదా? అనే అంశం ఆలోచించాలి

భారత కమ్యూనిస్టుపార్టీ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రజాతంత్ర పార్టీలకూ, కార్మిక సంఘాలకూ ఉమ్మడి కోర్కెల సాధనంకోసం ఐక్య కార్యాచరణకు కలసి రావలసిందిగా విజ్ఞప్తి చేశాయి పార్లమెంటు సమావేశం జరిగే సెప్టెంబరు 7 వ తేదీన దేశవ్యాపిత జనరల్ సమ్మెకూ సమైక్యంగా పిలుపివ్వగలిగితే అదే రోజున హర్తాల్ కూ సిద్ధం కావలసిందిగా సూచించాయి

ఈ రకమైన జాతీయ కార్యాచరణ జరిగితే తప్ప ఈనాటి సంక్షోభానికి కారణభూతమైన తన ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం విసర్జించదు. అభివృద్ధి నిరోధక స్వప్రయోజనపరవర్గాలు వర్తమాన సంక్షోభాన్ని తమ ప్రజావ్యతిరేక జాతీయ వ్యతిరేక స్వీయప్రయోజనాలకు వినియోగించుకోకుండా నిలవరించాలన్నా యిలాంటి ఐక్యకార్యాచరణకు పూనుకోక తప్పదు

తిండి దొంగలూ; తోడు దొంగలూ

కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనవున్న ప్రాంతం ఢిల్లీ ఆహార సంక్షోభ పరిష్కారానికి కేంద్రం నిర్ణయించిన విధానాలను అమలు జరపడంలో అడ్డు తగిలే రాష్ట్ర ప్రభుత్వమేదీ అక్కడలేదు కేంద్ర ప్రభుత్వం నిజాయితీ సంగతేమిటో ఢిల్లీ గీటురాయిని పరీక్షిస్తే ఇది ఎంతవరకు ఇత్తడి అనేది తేలిపోతుంది

"హోంశాఖ' ప్రత్యక్ష జోక్యం మూలంగా ఢిల్లీ పోలీసు అధికారులు దొంగ వ్యాపారుల గోదాములపై దాడిచేశారనీ లక్షలాది మణుగుల ధాన్యం స్వాధీనం చేసుకొన్నారని అన్ని వార్తా సంస్థలు దేశం నలుమూలలకు రెండు రోజులపాటు వార్తలందించాయి పత్రికల ద్వారా ప్రచారమూ జరిగింది. మూడవరోజున ఇది కేవలం గోదాముల తనిఖీకి తీసుకొన్న చర్యే నని వ్యాపారుల లెక్కలూ సరుకూ అంతా సవ్యంగా వుందనే చావు కబుర్లు చల్లగా అందజేశారు అధికారులు.

అధికారులు తనిఖీజరిగిందెక్కడ? లైసెన్సు పొందిన నిల్వదారుల గోదాముల్లో అందరికి తెలిసిన గోదాములలో దొంగ నిల్వలు వుండవనే విషయం అధికారులకు తట్టలేదా? దొంగ సరకు వున్నది కాపురాలున్న భవనాల్లో ఇది పోలీసులకు తెలుసు కాని కాపురాలున్న ఇళ్ళలోనికి ప్రవేశించడానికి పోలీసులకు అధికారం లేదట. పైగా వ్యక్తులు వ్యాపారులు కానివారు ధాన్యం నిల్వచేయకూడదనే ఉత్తర్వు ఎక్కడాలేదు కాబట్టి అధికారులు చేయగలిగింది ఏమీలేదని ప్రభుత్వానికి అప్పటికప్పుడు స్ఫురణకువచ్చి పోలీసులను వెనక్కు పిలిపించి వేశారట ఇటువంటివిషయాల్లో ప్రభుత్వానికి న్యాయశాస్త్రంపట్ల భయభక్తులుమెండు

ధాన్యం నిల్వల లైసెన్సింగ్ ఉత్తర్వును కాపురాలున్న ఇళ్లకు వ్యాపారేతర వర్గాలకు వర్తింపచేస్తూ ఆ తరువాత ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది

అసలు జరిగిందేమంటే హోం శాఖ ఉత్తర్వుపై పోలీసులు గోదాముల్లో ప్రవేశించడం తోటే వ్యాపారవర్గాల ప్రతినిధులు ఢిల్లీ సచివాలయంలో ప్రవేశించి చూడవలసిన వారిని చూడారు. నొక్కవలసిన చోట నొక్కారు వర్తకుల ఒత్తిడికి స్థానికాధికారులు లొంగినా లొంగకపోయినా వారుతెచ్చిన రాజకీయఒత్తిడికి సచివాలయం లొంగక తప్పిందికాదు. ఢిల్లీ ప్రహసనం తరువాత ఏ రాష్ట్రప్రభుత్వం తిండి దొంగలను పట్టుకొంటుంది? నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష' అంటున్నాయి అవన్నీ

ఉత్తరప్రదేశ్

వ్యాపారులే స్వచ్ఛందంగా ధరలు నిర్ణయించి వాటిప్రకారం ధాన్యం అమ్మటం మంచిదని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం వర్తకులకు సూచించింది మా వ్యవహారాల్లో జోక్యం కల్పించుకుంటే వ్యాపారాన్ని బంద్ చేస్తామని వారు బెదిరించేసరికి మరునాటికే ప్రభుత్వం "వ్యాపారులలో తాము అపోహలు కల్గించినందుకు క్షమాపణ చెప్పుకొంటూ ప్రకటన చేసింది.

కాని రాష్ట్రంలో పరిస్థితి విషమిస్తుంటే ఏమీచేయలేదనే అపవాదొకటే వుండికదా? కాబట్టి వ్యాపారులు తమకుతామై ధరలను అరికట్టకపోతే గోదాముల్లోని ధాన్యాన్ని వశం చేసుకొంటామని ఆహారమంత్రి జగ్ మోహన్ సింగ్ నేగి ఒక సవాలు విసిరారు కాని ధరలు పెరుగుతూనే వచ్చాయి సవాలు విసిరిన మంత్రి చేసిందల్లా ఏమంటే వ్యాపారులు తాము నిర్ణయించిన ధరకే గోధుమ బియ్యం అమ్మేలా ఒత్తిడి చేయవలసిందిగా జిల్లామేజిస్ట్రేట్లకు ఉత్తర్వు చేయటం దీనితో ఇదంతా ప్రదర్శనకోసంచేసే 'చాలూని' కుస్తీ అనేది వ్యాపారుల కర్థమైపోయింది. మరుసటి రోజు మార్కెట్ లో బియ్యం గోధుమలు అదృశ్యమయినాయి పట్టపగలే ముఖ్య నగరాల నుండి ధాన్యం రహస్య ప్రాంతాలకు తరలించారు.

పరిస్థితి మరింత విషమించింది. ప్రభుత్వం అయోమయావస్థలో పడిపోయింది వెంటనే ముఖ్యమంత్రి ఆహార మంత్రి ధాన్య వ్యాపారుల ప్రతినిధులను పిలిపించి సుదీర్ఘమైన చర్చలు జరిపారు. చర్చల అనంతరం ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ధాన్యం ధరలను నిర్ణయించడం కాని ధాన్యంలెక్కలు అందజేయవలసిందిగా వర్తకులను కోరడం కాని ప్రభుత్వ ఉద్దేశం కాదని ప్రభుత్వం అందులో నిర్ద్వంద్వంగా ప్రకటించింది అంతటితోనే ఊరుకోక బియ్యం లెవీలను ఆపుచేసింది.

ఈ లోగా మార్కెట్ లో తిండిగింజలు అదృశ్యమయ్యాయి గోధుమ ధర మణుగు 1 కి 33 రూపాయాలకు పెరిగింది. ప్రజలు చౌక ధాన్యం డిపోలకు పరుగెత్తారు. ప్రభుత్వ గోదాముల్లో నిల్వలు తరిగిపోయినందువల్ల అక్కడా సరుకు అందటం కష్టమయింది ఈ పరిస్థితుల్లో కూడ వ్యాపారుల వద్దనున్న నిల్వలను బయటికి లాగి అమ్మించడానికి మారు రేషన్ కోటా 2 కిలో గ్రాములనుండి 1½ కిలో గ్రాములకు తగించి వేసింది

దీనితో ప్రజలు సహనం కోల్పోయారు గ్రామీణ ప్రాంతాలలో కొట్లపై పడి తిండి గింజలు స్వాధీనం చేసుకొన్నారు కొన్నిచోట్ల గూడ్సుబళ్ళను కూడ ఆపివేసి దొరికిన ధాన్యం తీసుకోవడం ప్రారంభమయింది

అయితే రాజకీయ చైతన్యమున్న పట్టణాలంతటా ప్రజలు బ్రహ్మాండమైన ప్రదర్శనల ద్వారా తమ నిరసన తెలియ జేశారు.

ఇప్పటికయినా వ్యాపారుల నిల్వలనుస్వాధీనము చేసుకొని అమ్మించుంటే పరిస్థితి మెరుగై వుండేది. ధాన్యం వ్యాపారుల లైసెన్సింగ్ ఉత్తర్వు ప్రకారంవారు ప్రభుత్వానికి అందించిన సమాచారాన్నిబట్టే జూన్ ఆఖరుకు వారివద్ద 60 వేల టన్నుల గోధుమ వున్నట్లు తేలింది కనీసం మరో 60 వేల టన్నుల సరకు దాచి వుంటారని అధికారుల అంచనా

ధాన్యం నిల్వలపై పరిమితి విధిస్తూ ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు కూడా ప్రాపకుల ఒత్తిడివల్ల జారీ చేస్తున్నారే కాని దీనికి తాను వ్యతిరేకమని ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలాని శాసనసభలో చేసిన ప్రకటన ప్రభుత్వ విధానాన్ని ప్రతిబింబించే అద్దమని చెప్పవచ్చు

పంజాబ్

ఇప్పుడు పంజాబ్ లో ధాన్యానికివున్న ధర రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ లేదు గ్రామాల్లో పెద్ద పెద్ద భూస్వాములు గోధుమలు నిల్వచేసి ఉంచారు. ఏటా వచ్చే సరకులో సగం మాత్రమే ఈ ఏడు పట్టణాలలోని మండీలకు వచ్చింది.

ప్రభుత్వం స్వయంగా ఆహార ధాన్య వ్యాపారం చేపట్టడంతప్ప వేరే మార్గం లేదనే అభిప్రాయం వ్యాపిస్తూ వుంది కాని రామకిషన్ మంత్రివర్గంలో ఈ విషయమై తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నాయి ప్రభుత్వంలోను కాంగ్రెస్ లోను భూస్వాముల టోకు వ్యాపారుల ప్రతినిధులు బలంగా వున్నందువల్ల వారిమాటే చెల్లుబడి అవుతూవుంది రాష్ట్రంలో కృత్రిమమైన కరువు సృష్టించింది

బీహారు

బీహారు రాజకీయాలలోనూ రాష్ట్ర ప్రభుత్వంపైన వాణిజ్యవర్గాలకున్న పట్టు ఎంత బలమైనదో ఈ సంక్షోభంలో అందరికి అర్థమయింది

బీహారు ప్రదేశ్ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ కృష్ణనందన్ సాహో ఈ దబాయిలు కొట్టినట్లు చెప్పిన మాటలివి:

"వ్యాపారస్తులు మూర్ఖులుకారు. లైసెన్సులు సంపాదించడానికి వేలాది రూపాయలు మేము ఖర్చుచేయవలసి వస్తోంది పైగా కోటాలు తెచ్చుకొనే టప్పుడు అధికారులకు ముడుపులు చెల్లించవలసి ఉంటుంది ఈ డబ్బంతాను చేతినుండి ఎట్లు పెట్టుకొంటాము? వినిమయదారులే భరించాలి"

ప్రస్తుత సంక్షోభానికి రాష్ట్రఆహారమంత్రి శ్రీమంగేరిలాల్ చెప్పే కారణాలివీ: జనాభా పెరుగుదల ధాన్యం ఉత్పత్తి తగుదల రేవు కార్మికుల సమ్మెలు. మేలిరకం బియ్యం తినే అలవాటు ప్రజల్లో హెచ్చటం మొదలగు కారణాలను శాసనసభలో ఏకరువుపెట్టారు దొంగనిల్వలు కారణంగా అయనకు కనిపించలేదు 1951 వ సంవత్సరంతో పోల్చిచూస్తే బీహారులో ఆహార ధాన్యాల ఉత్పత్తి 22 శాతం పెరగా జనాభా 19.78 శాతమే పెరిగిందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రదీప్ సింగ్ ప్రభుత్వం లెక్కలనే ఉదహరించారు మనుషులు తినకూడని కేసరి మొదలగు ముతక ధాన్యాల ధర విపరీతంగా పెరిగినట్లు రుజువుచేస్తూ ప్రజల్లో మరీ నాజూకు ఎక్కువయిందనే మంత్రి వాదనను ఇతర ప్రతిపక్ష సభ్యులు పూర్వపక్షం చేశారు.

బ్లాక్ మార్కెట్ చేస్తున్న పెద్ద వ్యాపారుల పేర్లనుకూడా ప్రతిపక్ష సభ్యులు శాసనసభలో వెల్లడించారు ప్రభుత్వ సబ్సిడీ పొందుతున్న కొన్ని పిండి మిల్లులు ఒక్కొక్క రోజుకు 15 వేలవరకు లాభాలు తీస్తున్నాయని మాజీమంత్రి శ్రీ దారోగరాయ్ వివరించారు. అయితే ఇవేవీ ప్రభుత్వాన్ని కదలించలేదు ధరలు పెరుగుతూనేవున్నాయి గతవారం మధ్యరకం బియ్యం మణుగు మరొక రెండు రూపాయల మేరకు పెరిగింది పాట్నాలో నేడు బియ్యం మణుగు 1 కి 34 రూపాయలు అమ్ముతున్నది.

మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్ లో అత్యవసర సరకులచట్టం క్రింద 400 మందిపై ప్రభుత్వం కేసులు పెట్టినమాట వాస్తవమే అయితే వీరంతా చిల్లర వ్యాపారస్తులు భోపాల్ ఇండోర్ జబ్బల్ పూర్ ఉజ్జయిని గ్వాలియర్ మొదలగుచోట్ల టోకు వ్యాపారులు వేలాది బస్తాల ధాన్యం గోదాముల్లో దాచివుంచిన సంగతి బహిరంగ రహస్యం కాని ప్రభుత్వం వారిపై ఇంతవరకు ఈగనుకూడా వాలనివ్వడంలేదు

పశ్చిమ బెంగాల్

కలకత్తా టోకువ్యాపారులులక్షలాది టన్నుల బియ్యం నిల్వచేశారని అభిజ్ఞుల అంచనా ఈ దొంగ నిల్వలు 6 లక్షల టన్నులకుమించవని ప్రభుత్వాభిప్రాయం అయితే వీటినయినా బయటకు లాగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదా అంటే లేదు ఒక వేళ ప్రజాభిప్రాయం ఒత్తిడికి అలాంటిచర్యలకు ప్రభుత్వం పూనుకొనేటప్పటికే దొంగ నిల్వలకు కాళ్ళు రాకుండా వుంటాయా?

తరుగు మిగులు రాష్ట్రాలనే భేదంలేకుండా దేశమంతటా అవరించిన ఆహార సంక్షోభంలో టోకు వ్యాపారులు తిండి దొంగలైతే కేంద్ర ప్రభుత్వం మొదలుకొని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తోడుదొంగలు ఎవరికెవరూ తీసిపోరు.

అధికధరల వ్యతిరేక ప్రదర్శనలు

(5 వ పేజీ తరువాయి)

మైన కాంగ్రెసు ప్రభుత్వాన్ని వాదిలిపెట్టి దొంగ నిల్వలపైకి ప్రజల దృష్టిని మరల్చజూస్తున్నారు అని మమ్ములను [illegible] మాది సర్వతోముఖ పోరాటం కాంగ్రెసు ప్రభుత్వంపై పోరాటం పేరుతో ప్రకటనలిచ్చి ఊరుకోవడం కాదు ధాన్యం ఎక్కడుందో ఆ నిల్వలను బయటికి లాగి ప్రజలకు నిర్ణీత ధరలకు ఆహారాన్ని అందించే క్రియాశీలక విధానం మాది అదే సమయంలో ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలనీ ఆహార సంక్షోభాన్ని పరిష్కరించాలని మొదట కాంగ్రెసు ప్రభుత్వం గద్దె దిగిపోవాలనే దశవరకూ మా పోరాటం సాగుతుంది. ఇది ఆహార సంక్షోభానికి మూల కారణమైన కాంగ్రెసు ప్రభుత్వాన్ని వదిలి పెట్టడమనేది కానే కాదు ఆగస్టు 24 నుండి 29 వరకూ దేశవ్యాప్తంగా జరిగే యీ సత్యాగ్రహ పోరాటాలలో అందరూ సాగిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాను"

అంతకు ముందు శ్రీ ప్రభాకర వాదిరి మాట్లాడారు శ్రీ వరదా బ్రహ్మానందం తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. శ్రీ ఎడాల రామారావు వందన సమర్పణతో సభ ముగిసింది

అదే రాత్రి 10 గంటలకు పొట్టి శ్రీరాములు గ్రంథాలయంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం శ్రీ ఏ వి రమణయ్యగారి అధ్యక్షతను జరిగింది. అతి తక్కువవ్యవధి పిలుపుకే అంతమాత్రం మించిన సభ్యులు హాజరయ్యారు.

శ్రీ రాజేశ్వరరావుగారు, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులలోనూ పోటీ పార్టీవారి అపహాస్యంపాలైన తెనాలి సదస్సు మార్క్సిజమ్-లెనినిజమనీ చెప్పుకొంటూనే ఒక విధానాన్ని రూపొందించలేని వారి దివాళాకోరు రాజకీయాలను వివరిస్తూ సుదీర్ఘ ప్రసంగం గావించారు

అన్ని రాష్ట్రాల్లోనూ పోటీపార్టీవారి విప్రవాదానికి కొట్టుకుపోయిన అనేకమంది పార్టీ సభ్యులు తిరిగి పార్టీలోకి చేరుకొంటున్నారని అచిరకాలంలోనే మన పార్టీ చీలికకు పూర్వపు శక్తిని పుంజుకొంటుందని చెప్పారు

మంగళగిరిలో 500 మందిచే నిరసన ప్రదర్శన

మంగళగిరి, ఆగస్టు 10

ఆహార పదార్థాల ధరల పెరుగుదలకు నిరసనగా గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణ కమ్యూనిస్టు పార్టీ పట్టణ చేనేత సంఘం ఆధ్వర్యాన అయిదు వందల మందితో పెద్ద ఊరేగింపు జరిగింది

అధిక ధరలను అరికట్టాలనీ, ప్రతి ఐదు వందల మందికి చౌక డిపోను పెట్టాలనీ బ్యాంకులను జాతీయం చేయాలనీ ప్రభుత్వమే ధాన్యంకొని ప్రజలకు విక్రయించాలనీ నినాదాలు ఇస్తూ గ్రామమంతా ఊరేగినఅనంతరం ఇవే కోర్కెలుగల మెమోరాండం డిప్యూటీ తహసీల్దారుకు సమర్పించబడింది

ఈ విషయాలు ప్రభుత్వానికి తెలియచేస్తాననీ, సాధ్యమైనంత వరకు ఎక్కువగా చౌక డిపోలు పెట్టించేటందుకు ప్రభుత్వానికి వ్రాస్తాననీ తాశీలుదారు తెలియచేశారు

శ్రీయుతులు వంగులూరి కోటేశ్వరరావు ఎం ఎల్ ఏ నాగళ్ళ రామకృష్ణయ్య పట్టణ చేనేత సంఘ కార్యదర్శి చిమ్మన నాగభూషణం గార్లు డిప్యూటీ తహశీలుదారుకు మెమోరాండం సమర్పించారు.

అనంతరం సాయంత్రం 7 గంటలకు హనుమంతుని మిద్దె వద్ద జరిగిన బహిరంగ సభకు పట్టణ చేనేత సంఘ అధ్యక్షుడు శ్రీ గంజి నారాయణగారు అధ్యక్షత వహించారు సభకు మూడు వేల మంది వచ్చారు

ఈ బహిరంగ సభలో శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకుడుశ్రీ వేములపల్లిశ్రీకృష్ణ గుంటూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వంగులూరి కోటేశ్వరరావు యమ్ యల్ ఎ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు పెదవడ్లపూడి పంచాయతీ అధ్యక్షుడు అయిన శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్యగార్లు ఉపన్యసించారు ఆహార సమస్యపై ప్రభుత్వం లొంగి వచ్చేదాకా ఆందోళనచేయాలని భారతకమ్యూనిస్టుపార్టీ పిలుపు యిచ్చిందనీ, ధరలు పెరుగుతుంటే ప్రభుత్వం కబుర్లు చెబుతున్నదే కాని పెరుగుదలను అరికట్టడానికి పూనుకొనటంలేదనీ శ్రీ శ్రీకృష్ణ విమర్శించారు దేశంలో ఆహార ధాన్యాలు దొంగ నిల్వదారుల గోదాముల్లో యిరుక్కుపోయినవనీ వాటిని వెలికితీస్తేగాని సమస్య తీరదనీ అన్నారు.

మెదక్ లో

మెదక్ లో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన నిరసన ప్రదర్శనలు జరిగాయి కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం నుండి ప్రజానీకం ఊరేగింపుగా కలెక్టరు కార్యాలయానికి వెళ్ళి మెమోరాండం సమర్పించారు. చౌక దుకాణాలు నెలకొల్పాలని ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను నిరోధించాలని బ్యాంకులను సత్వరమే జాతీయం చేయాలని ఆహార ధాన్యాల వ్యాపారాన్ని పంపకాన్ని సత్వరమే ప్రభుత్వం చేపట్టాలని మెమోరాండంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నర్సాపూర్ లో

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా 15 గ్రామాలనుండి వచ్చిన మూడువేలమందికి పైగా ప్రజానీకం ఈ నెల 9 వ తేదీన నర్సాపూర్ పట్టణంలో ప్రదర్శనలు జరిపింది.

ఆహార ధాన్యాల ధరలను అరికట్టాలని గొర్రెల కాపర్లు అడవుల్లో మేకలను మేపుకునేందుకు హక్కు యివ్వాలని కోరుతూ ప్రదర్శకులు నినాదాలుచేశారు

తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం నుండి ప్రదర్శన ప్రారంభమై ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను అరికట్టాలని గ్రామానికొక చౌకదుకాణాన్ని నెలకొల్పాలని, అడవుల్లో మేకలు మేపుకొనే హక్కు యివ్వాలని నినాదాలు యిస్తూ ఎట్లా ప్రధాన వీధులగుండా వూరేగింపు తహసీల్దారు కార్యాలయంవద్దకు వెళ్ళింది. పై కోర్కెలతో ఒక మెమోరాండాన్ని ప్రదర్శకులు తహసీల్దారుకు సమర్పించారు.

తహసీల్దారు కార్యాలయంనుండి ప్రదర్శన ఫారెస్టు రేంజర్ ఆఫీసుకు సాగింది. మేకలను అడవుల్లో మేపుకొనే హక్కును కోరుతూ ప్రదర్శకులు ఫారెస్టు రేంజర్ కు ఒక మెమోరాండాన్ని సమర్పించారు.

తరువాత తిరిగి ప్రదర్శకులు ఊరేగింపుగా తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంవద్దకు చేరారు. అక్కడ జరిగిన బహిరంగసభలో శాసనసభ్యులు శ్రీ పి. విఠల్ రెడ్డి జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. గోపతి, జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ లక్ష్మీనరసయ్య బ్లాకు ఉపాధ్యక్షుడు శ్రీ నాగయ్య బహిరంగసభలో ఉపన్యసించారు

తరువాత పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది.

తూర్పుపాకిస్తాన్ లో వరదల ఉధృతం
నదులు పొంగి గ్రామాలు తుడిచి పెట్టుకపోయిన ఉదంతం

ఢాకా ఆగస్టు 9

తూర్పు పాకిస్తాన్ లోని ముఖ్య నదులు పొంగుతూ ఉన్నందువల్ల ఈ వరదల మూలంగా దెబ్బతిన్న 6 జిల్లాలలో మరి కొన్ని ప్రాంతాలు కూడా నేడు విపరీతంగా నష్టపడ్డాయి

ఈ సంవత్సరంలోనే ఈ నదులు మూడవసారి పొంగిన ఫలితంగా దాదాపు 20 లక్షలమంది ప్రజానీకం ఈ వరదలవల్ల బాధలకు గురిఅయ్యారని తెలుస్తున్నది.

తీస్తా ధాలేశ్వరి జమున ఎలాంటి నదుల పొంగుమూలంగ రంగపూర్ కొమిల్లా సిల్హెట్ ఫరీద్ పూర్ పాబ్నా జిల్లాలలోని అనేక గ్రామాలు గ్రామాలకు గ్రామాలే నామరూపాలులేకుండా తుడిచిపెట్టుకొని పోయాయి

ఢాకా నగరానికి చుట్టుపట్ల ప్రాంతాలు నారాయణగంజ్ చుట్టుపట్లనున్న అనేక ప్రాంతాలు జలమయమైనాయి ఈ ప్రాంతాల్లో మోకాటి లోతు నీరు నిలచివుంది

ఢాకా నారాయణగంజ్ మధ్య బస్ సర్వీసు బంద్ అయింది

మరణాలను గురించి జననష్టానికి సంబంధించి సమాచారమేమీ ఇంతవరకూ అందలేదు

ఢాకా నారాయణగంజ్ లలో నిర్వాసితులైన అసంఖ్యాక ప్రజానీకం పాఠశాలలలోను కళాశాలలలోను తలదాచు కొంటున్నారు.

కరువుభత్యం పెంపుకై ప్రభుత్వోద్యోగుల ఆందోళన సమంజసం కాదని శ్రీ నందా వ్యాఖ్య

న్యూఢిల్లీ ఆగస్టు

కేంద్ర ప్రభుత్వోద్యోగులు తమ కరువు భత్యం పెంపుదలకై ఆందోళనోద్యమాన్ని చేపట్టడం సమంజసం కాదని కేంద్ర హోం మంత్రి నేడిక్కడ చెప్పారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా తమకు తాత్కాలిక సహాయాన్ని అందించాలన్న కేంద్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెల పరిష్కారానికి ఈనెల 12 వ తేదీనుండి ప్రజా సమీకరణలూ ప్రదర్శనలూ జరపాలని కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఫెడరేషన్ నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే

ఈ నిర్ణయాలపై వ్యాఖ్యానిస్తూ ఉద్యోగుల కోర్కెల పరిశీలనకు ప్రభుత్వం పూనుకొన్నదని అయినప్పటికీ ఉద్యోగుల సంఘం ఈ నిర్ణయం చేపట్టడం న్యాయరహితమైనదని బాధ్యతా రహితమైనదని శ్రీ నందా అన్నారు

మిర్యాలగూడాలో

మిర్యాలగూడా తాలూకా కమ్యూనిస్టు కమిటీ నాయకత్వాన ఈ నెల 9 వ తేదీన మిర్యాలగూడా పట్టణంలో అధిక ధరలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన జరిగింది

అనేక మంది పార్టీ సభ్యులు సానుభూతిపరులూ రెండు వందలకు పైగా ప్రజానీకం పట్టణంలో ప్రదర్శనలు జరిపారు ఊరేగింపు న్యాయవాది శ్రీ వి వెంకటరెడ్డిగారి యింటివద్ద నుండి ప్రారంభమైంది.

ప్రదర్శకుల తరపున శ్రీయుతులు వి వెంకటరెడ్డి జి సూర్యనారాయణ అబ్దుల్ గనీ యం వెంకట్రామయ్యగార్లు తాలూకాలోని వివిధ గ్రామాల ప్రజానీకంనుండి అందిన మెమొరాండాలను తహశీల్దారుకు సమర్పించారు ఈ మెమొరాండా లన్నింటినీ ప్రభుత్వానికి పంపుతానని తహశీల్దారు వాగ్దానంచేశారు

స్థానిక పార్టీ నాయకులు వి [illegible] జాకట్ జి రామిరెడ్డి యాదగిరి పంచాయితీ అధ్యక్షులు శ్రీ యం బలరామరెడ్డి తదితరులు ప్రదర్శనలో పాల్గొన్నారు

ప్రదర్శనల అనంతరం సాయంత్రం బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు: వి. వెంకటరెడ్డి (న్యాయవాది) జి సూర్యనారాయణగారు బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆహార సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం సక్రమమైన చర్యలు తీసుకోని పక్షంలో సత్యాగ్రహోద్యమానికి సన్నద్ధంగా ఉండవలసిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో దేశ సమైక్యత చాలా అవసరమని కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య కలకత్తా సభలో అన్నారు.

• • •

కలకత్తాలో తన కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని సిక్కిం మహారాజా నేడు గాంగ్ టక్ కు బయలు దేరారు

• • •

బర్మా సింహళం తూర్పుఆఫ్రికాదేశాలలో భారతీయులపట్ల ఆ ప్రభుత్వాలు వ్యవహరించు తున్న తీరు మన ప్రతిష్ఠను మంటగలుపు తుందని దేవప్రసాద్ ఘోష్ అన్నారు.



దేశాన్ని ముంచెత్తుతున్న సమ్మెల వెల్లువ

జూలై, ఆగస్టు మాసాలలో పోరాట ఉధృతి

ధరలు కరువుభత్యం బోనస్ సిఫార్సుల అమలులో జాప్యం యిత్యాది సమస్యలపట్ల కార్మిక వర్గం కుతకుత లాడుతూ వుంది

జూలై నెలలో జరిగిన సమ్మెలూ ఆగస్టు మాసంలో వివిధ ప్రాంతాలలో వివిధరూపాలలో జరుగుతున్న ఆందోళనా సన్నాహాలు యిదే విషయాన్ని వ్యక్తం చేస్తున్నవి

జూలై 31 వ తేదీన కేరళ రాష్ట్రమంతటా జనరల్ సమ్మె హర్తాల్ జరిగాయి

స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు

స్టేట్ బ్యాంకు నిర్వాహకులు అనుసరిస్తున్న అక్రమ ప్రమోషన్ల విధానానికి నిరసనగా అగస్టు 3 న మహారాష్ట్ర గుజరాత్ మధ్యప్రదేశ్ గోవాల్లో 7 వేల మంది స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేశారు సౌరాష్ట్ర స్టేట్ బ్యాంక్ ఉద్యోగులుకూడా యిందులో పాల్గొన్నారు

షోలాపూర్

ఈ నగరంలో 5 జౌళి మిల్లులో పనిచేస్తున్న 10 వేల మంది కార్మికులు జూలై 29 న సమ్మె చేశారు.

ఈ సంవత్సరారంభం నుండీ మూత పడి వున్న షోలాపూర్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్ కార్మికులపట్ల (వారి సంఖ్య 6 వేలు) సంఘీభావ సూచకంగా యీ సమ్మె జరిగింది

రాష్ట్ర రాజధానిలో సచివాలయం ముందు కొందరు కార్మికులు నిరాహారదీక్ష పూనారు

కార్మికుల సమ్మెకు సానుభూతిగా షోలాపూర్ విద్యార్థులు ఆరోజు స్కూళ్ళు మాని వేశారు

గుజరాత్ బంద్

జౌళి కార్మికుల కరువుభత్యం చెల్లింపుకు అధికధరల సమస్యలపై మహా గుజరాత్ జనతా పరిషత్తు సంగ్రామ సమితి ఆధ్వర్యాన రాష్ట్రమంతటా అగస్టు 5 న సమ్మెలు హర్తాల్ జరిగాయి పోలీసుకాల్పుల్లో 8 గురు మరణించారు. పలుచోట్ల లాఠీచార్జీలు బాష్పవాయు ప్రయోగాలు జరిగాయి.

బ్యాంక్ ఉద్యోగులు

20 శాతం వేతనాల పెంపుదల దేశాయ్ అవార్డు పొడిగింపుకు నిరసనగా దేశ వ్యాపితంగా 80 వేలమంది బ్యాంక్ ఉద్యోగులు జూలై 20తో ప్రారంభించి అగస్టు 7వ తేదీ వరకు 'నిబంధనలమేరకే పని' రూపంలో నిరసన సాగించారు ఓవర్‌టైమ్ పని నిరాకరణ కొనసాగుతూ వుంది.

కేంద్ర చీఫ్ లేబర్ కమీషనర్ అగస్టు 13న త్రైపాక్షిక సభ జరుపుతున్నారు.

గోవా

మార్మగోవారేవులో ఐ ఎన్ టి యు సి నాయకత్వాన బార్జిమెన్‌ల సమ్మె ముగియటంతోనే జూలై 23 న ట్రాన్స్‌పోర్టు డాక్ వర్కర్సు యూనియన్ ఆధ్వర్యాన మరో సమ్మె ప్రారంభమైంది యూనియన్‌ల గుర్తింపు సమస్యపై హెచ్ యం యస్ ఏ ఐ టి యు, సి అనుబంధ సంఘాలు సమ్మె చేశాయి.

"బొంబాయి బంద్"

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు హెచ్ యం యస్ హిందీ మజ్దూర్ పంచాయత్ రాష్ట్రంలోని యితర ప్రతిపక్షాలతో కలిసి యీ నెల 12 వ 'బొంబాయిబంద్'"కు పిలుపు నిచ్చాయి

ప్రభుత్వరంగ పరిశ్రమలు

ఏ, ఐ టి యు సి యిండిపెండెంటు కార్మిక సంఘాలూ కలసి యీ నెల 9 వ ప్రభుత్వరంగ పరిశ్రమల్లో కోర్కెల దినోత్సవం జరుపుతున్నవి.

రైల్వేలు

అఖిల భారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన యీనెల 9 మొదలుకొని 'కోర్కెల వారోత్సవం' జరుగుతుంది.

కేంద్ర ఉద్యోగులు

తమ కరువుభత్యంలో తాత్కాలికంగా 10 రూపాయలు పెంచాలని డిమాండు చేసేటందుకు కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సమాఖ్య యీ నెల 12 న 'కోర్కెల దినం' యేర్పాటు చేస్తూవుంది.

మద్రాస్ లాంఛన సమ్మె

మద్రాస్ కోయంబత్తూర్‌లలోని ఏ ఐ టి యు. సి జౌళి కార్మిక సంఘాలు 14 వ తేదీన లాంఛన సమ్మెకు నోటీసు యిచ్చినా హింద్ మజ్దూర్ సభ అనుబంధ సంఘాలు కూడా యీ సమ్మెలో పాల్గొనే సూచనలున్నవి.

కాన్పూరులో

హింద్ మజ్దూర్ సభ, ఏ ఐ టి యు సి హెచ్ యం యస్ అగస్టు 18 న లాంఛన సమ్మెకు సన్నాహాలు చేస్తున్నవి.

పంజాబ్ ఐ యన్ టి యు సి

పంజాబ్‌రాష్ట్ర ఐ యన్ టి యు సి. కార్యవర్గం ధరలు, కరువుభత్యం సమస్యలపై యీనెల 17 నుండి ఆందోళన ప్రారంభించాలని తీర్మానించింది.

ఆర్. టి. సి. పనివారి కరవుభత్యం సమస్య

రాష్ట్రరవాణా మంత్రి వద్దకు కార్మికనాయకుల రాయబారం

హైదరాబాద్ అగస్టు 8

ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు మగ్దుం మొహియుద్దీన్ యం ఎల్ అంజయ్య ఈ మధ్య రాష్ట్ర రవాణాశాఖా మంత్రి శ్రీబి వి గురుమూర్తిని కలుసుకొని ఆర్ టి సి ఉద్యోగుల కరువుభత్యం పెంచే సమస్యను త్వరితగతిని పరిష్కరించవలసినదిగా కోరారు

ఈ సమస్యా పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ యిచ్చారు

జీవనవ్యయ సూచికి అనుగుణంగా కరువుభత్యాన్ని నిర్ణయించాలని ఈలోపున వెంసరి 15 రూపాయలు కరువుభత్యం హెచ్చించాలని ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్‌చేసిన విషయం పాఠకులకు విదితమే ఈ విషయాన్ని రోడ్డు రవాణా కార్పొరేషన్ ప్రభుత్వానికి నివేదించింది.

ఈ సమస్య పరిష్కారం కాకుండా విపరీతమైన జాగు జరుగుతున్న దృష్ట్యా ఆహార ధాన్యాల ధరలు నిరంతరాయంగా పెరిగి పోతున్న దృష్ట్యా ఈ విషయంలో సత్వర పరిష్కారాన్ని సాధించే నిమిత్తం ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ ప్రత్యక్ష కార్యాచరణకు నిర్ణయించింది. దీనిలో భాగంగానే సమ్మె బ్యాలెట్ తీసుకోవడం నూటికి 95 మంది ఆర్ టి సి ఉద్యోగుల సమ్మెకు అనుకూలంగా ఓటుచేయడం పాఠకులకు విదితమే

పరిస్థితిని మొత్తం పరిశీలించి ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించని పక్షంలో సమ్మెకు తేదీని నిర్ణయించడానికి ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కౌన్సిల్ ఈ నెల 22 వ తేదీన సమావేశమవుతుంది.

రాణీపూరులోని భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

డెహ్రాడూన్ అగస్టు 8

హరిద్వార్ సమీపంలో రాణీపూర్ వద్ద నిర్మిస్తున్న భారీ విద్యుచ్ఛక్తి పరికరాలఫ్యాక్టరీ అనుకొన్న దానికి కొన్ని నెలలు ముందుగానే 1965 సంవత్సరాంతంలోపల ఉత్పత్తి ప్రారంభిస్తుందని ఆశిస్తున్నానని కేంద్ర భారీఇంజనీరింగ్ శాఖామంత్రి శ్రీ టి ఎన్ సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

డెహ్రాడూన్ హరిద్వార్‌లలో రెండు రోజులపాటు పర్యటించిన తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హరిద్వార్ వద్ద ఋషికేష్‌వద్ద పారిశ్రామిక వాడలను నిర్మించటానికి అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు.

ప్రైవేటు రంగంలోనివారు సహాయ పరిశ్రమలు నిర్మించటానికి ముందుకు రాకపోతే పబ్లిక్ రంగంలోనే ఆ పరిశ్రమలు స్థాపించవలసి వుంటుందన్నారు

భూమి విద్యుచ్ఛక్తి నీరు మొదలయినవంటి అవసరమైనసౌకర్యాలు లభ్యమైనప్పుడు సహాయ పరిశ్రమలు స్థాపించటానికి పరిశ్రమదారులను ఆకర్షించటంలో కష్టమేమీ వుండదన్నారు.

అంతకుముందు విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణంలో పనిచేసే ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ తక్కువ ఖర్చులో తక్కువ వ్యవధిలో సాధ్యమైనంత ఎక్కువ నైపుణ్యంతో పనిచేయాలని ఉద్బోధించారు.

విదేశీ నూనె కంపెనీలకు ఇండొనీషియా హెచ్చరిక

జకార్తా అగస్టు 8

తమ దేశంతో కుదుర్చుకున్న వివిధ ఒప్పందాలను తు. చ తప్పకుండా పాటించాలని ఇండొనేషియా భారీ పరిశ్రమల మంత్రి నిన్న విదేశీనూనె కంపెనీలకు హెచ్చరిక చేశారు.

దక్షిణ సుమత్రాలోని నూనె గనుల కేంద్రంలో గని కార్మికుల సభలో మాట్లాడుతూ ఆయన ఈ హెచ్చరిక చేశారు

వచ్చే 15 సంవత్సరాల వ్యవధిలో తమ ప్రభుత్వం నూనెపరిశ్రమ నంతటిని స్వాధీనం చేసుకుంటుందనీ యీ లోపుగానే 5 సంవత్సరాల కాలంలో నూనె పంపిణీ వ్యవస్థను జాతీయం చేస్తుందని ఆయన చెప్పారు

1963,64 సం॥లో కొన్ని ఇంజనీరింగ్ కంపెనీల అపార లాభాలు

(లక్షల రూపాయలలో)

కంపెనీ పేరు	లాభాలు '62 63	63-64
1 గస్టకిన్ విలియమ్స్	133 6	217 3
2 ఇండియన్ స్టాండర్డ్ వాగన్	178 1	198 0
3 ఫిలిప్స్ ఇండియా	128 1	168 4
4 జెసప్ అండ్ కో	163 3	166 3
5 మెటల్ బాక్స్	123 6	154 1
6 హిందూస్థాన్ కన్‌స్ట్రక్షన్	136 8	142 0
7 బ్రైత్ వైట్ అండ్ కో (ఇండియా)	111 0	131 5
8 నేషనల్ మిషనరీ మాన్యుఫాక్చరర్స్	72 3	115 1
9 మహేంద్రఅండ్‌మహేంద్ర	83 5	99 5
10 బరన్ అండ్ కో	127 2	99 9
11 ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్సు	99 0	88 0
12 రాలీస్ ఇండియా	44 5	78 3
13 అశోక్ లేలండ్	71 3	66 9
14 ఎసోసియేటెడ్ బ్యాటరీ	48 0	53 2
15 కలకత్తా స్టీల్	38 8	53 0
16 భారత్ ఎలక్ట్రికల్ స్టీల్	34 6	45 0
17 కిర్లోస్కర్ బ్రదర్స్	31 9	41 9
18 ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్స్	23 8	33 5
19 కామని ఇంజనీరింగు	25 3	32 1
20 నేషనల్ పైప్స్ అండ్ ట్యూబ్సు	23 5	31 4
21 ఎలక్ట్రికల్ కన్‌స్ట్రకన్ అండ్ ఎక్విప్‌మెంటు	18 8	30 0
22 అల్‌కాక్ అష్‌డౌన్ అండ్ కో	24 2	24 6
23 బ్రిడ్జి అండ్ రూఫ్ కో (ఇండియా)	21 6	24 3
24 బినాని మెటల్ వర్క్స్	15 3	23 5
25 సదరన్ స్ట్రక్చరల్స్	11 7	23 2
26 బ్రిటిష్ ఇండియా ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్	14 3	22 6
27 నేషనల్ ఏకో	22 9	22 7
28 ఇంగ్లీషు ఎలక్ట్రిక్ కో	9 2	21 9
29 అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్	18.8	21.5
30 జైపూర్ మెటల్స్ అండ్ ఎలక్ట్రిసిటీ	16 4	19 0

(ఐ పి పి)

అఖిల భారత వినిమయ వస్తు ధరల సూచిక

(1949 ప్రాతిపదికగా)

	ఏప్రియల్ 1964	మే 1964
ఎల్‌చార్	122	131
బరహంపూర్	141	148
కటక్	155	161
తిన్‌సుకియా	147	151
అజ్‌మీర్	124	126
డెహ్రాఆన్‌సోన్	124	128
ఖరగ్‌పూర్	134	136
జబల్‌పూర్	157	158
లూధియానా	126	123
గౌహతి	121	121
అకోలా	131	131
ఆల్ ఇండియా	144	147

(ఐ పి పి)

అధికధరల సమస్యపై

ఆగస్టు 12న కేంద్ర ఉద్యోగుల నిరసన

న్యూఢిల్లీ అగస్టు 7

ధరల పెరుగుదల కరువుభత్యం రేట్ల పునర్వ్యవస్థీకరణ కోసం దేశంలోని వివిధ కేంద్ర కార్మిక సంస్థలతో కలిసి పనిచేయాలని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సమాఖ్య జూలై చివరి వారంలో ఇక్కడ నిర్ణయించింది.

ఈ సమావేశంలో రక్షణ తంతితపాలా ఆడిట్ అండ్ అకౌంట్స్ ఇన్‌కంటాక్స్ సి పి డబ్ల్యు డి తదితర శాఖల ఉద్యోగుల ప్రతినిధులు పాల్గొన్నారు

అగస్టు 12 వ తేదీన దేశవ్యాపితంగా 'అధికధరల నిరసన దినం' జరపాలని కూడా వారు నిర్ణయించారు.

ధరల పెరుగుదలకు అనుగుణంగా నూటికి నూరువంతుల చొప్పున కరువుభత్యం చెల్లించాలని వారు డిమాండు చేశారు

తాత్కాలిక సౌకర్యంగా నెలకు 600 రూపాయలవరకు వేతనంపొందే ఉద్యోగులందరికీ రు 10 ల కరువు భత్యం పెంచాలని కూడా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బోధన్ చక్కెర కార్మికుల విజయం

మధ్యవర్తి తీర్పు

హైదరాబాద్ అగస్టు 6

నిజాం చక్కెర ఫాక్టరీ సివిల్ వర్క్స్ విభాగంలోని పనివారందరికీ చక్కెర పరిశ్రమ వేజ్‌బోర్డు నిర్ణయించిన వేతనాల రేట్లు 1963 జూలై మొదటి తేదీనుండి అమలు జరపాలని డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీ బి యస్ వాహ్ యీ వారం తీర్పుయిచ్చారు

ఈ ఫ్యాక్టరీ సివిల్‌వర్కర్స్ విభాగం పనివారికి కంపెనీకి మధ్య యేర్పడిన వివాదంలో యీయన మధ్యవర్తి తీర్పరిగా వ్యవహరించారు

ఈ తీర్పుమేరకు పనివారిని పర్మనెంటు టెంపరరీ క్యాజువల్ అనే మూడు భాగాల క్రింద వర్గీకరిస్తారు వీరికి క్యాజువల్ అనారోగ్య సెలవులు గ్రాట్యుటీ సౌకర్యాలు వర్తింప చేయబడతాయి

2 వారాలపాటు 80 వేలమంది బ్యాంకు ఉద్యోగుల ఆందోళన

మధ్య తరగతి ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఉజ్జ్వల ఘట్టం

దేశమంతటా విస్తరించివున్న 95 బ్యాంకులకు చెందిన 1000 శాఖలలో పనిచేస్తున్న 80,000 మంది ఉద్యోగులు జూలై 20 తేదీనుండి అగస్టు 6 వ తేదీ వరకు నిబంధనల మేరకే పని ఓవర్‌టైమ్ నిరాకరణ అనే రూపంలో ఒక కొత్త తరహా ఉద్యమాన్ని నిర్వహించారు

ఈ ఉద్యమం అతి ప్రశాంతంగానూ క్రమశిక్షణతోనూ జరిగింది దేశం నలుమూలలా ఒకే నినాదాలపై ఒకే విధంగా జరిగింది

మధ్య తరగతి ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో యిది అపురూపమైన ఉజ్జ్వల ఘట్టం

సహాయ నిరాకరణ పద్ధతుల్లో జరిగిన యీ ఉద్యమంనుండి యావత్తు కార్మికోద్యమం ఉచితమైన గుణ పాఠాలు తీసుకోవలసి వుంటుంది

- ఉద్యోగులందరి వేతనాల్లో 20 శాతం పెంపుదల;
- సబార్డినేట్ స్టాఫ్‌వేతనాల స్కేళ్ల అభివృద్ధి
- వేతనాలపై నూటికి నూరు వంతుల ప్రావిడెంట్‌ఫండు గ్రాట్యుటీ చెల్లింపు;
- 4 వ శ్రేణి ప్రాంతం వర్గీకరణ రద్దు

ఈ కోర్కెలకోసం ఆల్‌యిండియాబ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకత్వాన ఉద్యోగులు 1964 మార్చి నుండి ఆందోళన చేస్తూనే వున్నారు ఎప్పటికప్పుడు బ్యాంకుల యజమానులతో ముఖాముఖి చర్చలద్వారా పరిష్కారానికి ప్రయత్నిం చుతూను వచ్చారు మే నెలలో ప్రధాని నెహ్రూ మృతితో వారు తమ ఆందోళనను తాత్కాలికంగా నిలుపు చేసుకున్నారు.

గోరుచుట్టుపై రోకటిపోటు

ఇంతలో (జూలై 30) దేశాయ్ అవార్డు వ్యవధి ముగియవచ్చింది ఈ అవార్డులో అనేక పొరపొచ్చాలున్నాయనీ వీటిని సవరించాలనీ ఉద్యోగులు మొదటినుండీ ఆందోళన చేస్తూనే వున్నారు ప్రభుత్వం యీ అవార్డునే మరో సంవత్సరంపాటు పొడిగించనున్నదనీ తెలియ రావడంతో బ్యాంకు ఉద్యోగులలో ఆందోళన మరింత హెచ్చింది

ఈ సమస్యపై అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ జూన్ 22 వ తేదీన ఒక మెమొరాండాన్ని 30 వ తేదీన మరో మెమొరాండాన్నీ ప్రభుత్వానికి సమర్పించింది అవార్డు కాలపరిమితి పొడిగించరాదని డిమాండు చేసింది ఇందుకు యీ క్రింది కారణాలను తెలియజేసింది

— దేశాయి అవార్డు నిర్ణయించిన వేతనాల రేట్లకూ పరిశ్రమ ఆర్థిక స్తోమతుకూ పొంతనలేదు ఈ వేతనాలరేట్లు శాస్త్రీయపద్ధతులపై నిర్ధారణ చేయబడలేదు

— సబార్డినేటు స్టాఫుకు నిర్ణయించిన ఒక రూపాయి యింక్రిమెంటు రేటు బొత్తిగా సరిపోదు ఇతర వాణిజ్యసంస్థలలో యింతకంటే హెచ్చుయింక్రిమెంటు రేట్లు అమల్లో వున్నవి

— ప్రావిడెంటు ఫండు గ్రాట్యుటీ మదింపు విషయంలో కూడా యీ అవార్డు పనివారిని నష్టపరచింది క్లరికల్‌స్టాఫ్ వేతనాలకు 80 శాతం చొప్పున సబార్డినేట్ స్టాఫ్‌కు 70 శాతం చొప్పున మాత్రమే లెక్కించాలని చెప్పింది.

— 4 వ శ్రేణి ప్రాంతం అనే వర్గీకరణ రద్దు చేయాలనీ ఈ వర్గం క్రింద ఉంచిన ఉద్యోగులను మూడవశ్రేణి క్రిందనే పరిగణించి ఆ లెక్కప్రకారమే వేతనాలివ్వాలని దేశాయ్ అవార్డు నిర్దేశించింది ఈ సిఫార్సును ప్రభుత్వం పాటించనేలేదు

ఆదినుండీ ఆందోళన

ఈ వార్డు వెలువడినప్పటి నుండే ఉద్యోగులు యిందులోని అంశాలపట్ల తమ తీవ్ర అసంతృప్తిని వెల్లడించ నారంభించారు లోపాలను సవరించాలనీ 1962 నుండి క్రమేణా పెరుగుతున్న ధరల దృష్ట్యా వేతనాల స్కేళ్ళను పెంచాలని డిమాండుచేస్తూ వచ్చారు.

అయినా వారి ఆందోళనను ఖాతరుచేయకుండా ప్రభుత్వం అవార్డు వ్యవధిని 1963 జూలై 31 నుండి ఒక సంవత్సరంపాటు పొడిగించింది

శ్రీ నందా వాగ్దానం

ఉద్యోగుల సంఘం 1963 జూలైలో యీ విషయాలన్నింటినీ అప్పటి కార్మికమంత్రి శ్రీ నందాకు నివేదించింది అవార్డు వ్యవధి పొడిగించబడిందనే సాంకేతిక అడ్డంకిని చూపకుండా ఉద్యోగులతో ముఖాముఖి చర్చలకు సిద్ధపడవలసిందిగా తాను యజమానులకు సలహాయిస్తానని ఆయన చెప్పారు. అవసరమైతే త్రైపాక్షిక సమావేశం యేర్పాటు చేయడానికికూడా ప్రభుత్వం సిద్ధపడుతుందని ఆయన అనాడు హామీయిచ్చారు.

టి ఎల్ నరసింహారావు

ఆ తరువాత అసోసియేషన్ బ్యాంకు యజమానులతో సంప్రదింపులు ప్రారంభించింది ఎప్పటికప్పుడు పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించుతూనూ వచ్చింది ఉద్యోగుల కోర్కెలు న్యాయంగానే వున్నవని అధికారులు సైతం అనేక సందర్భాలలో అంగీకరించారు. అయినా ఫలితం మాత్రం లేకపోయింది.

అసోసియేషన్ 1963 సెప్టెంబర్‌లో తాజా పరిణామాలన్నింటినీ మరోసారి ప్రభుత్వానికి నివేదించింది. అవార్డును యిక నేమాత్రం పొడిగించరాదని కోరింది

1964 ఫిబ్రవరిలో తిరువనంతపురంలో యూనియన్‌వార్షిక మహాసభజరిగింది మహాసభ పరిస్థితినంతటినీ సమీక్షించి ఆందోళనా కార్యక్రమం రూపొందించింది

అనాటినుండి యిప్పటివరకూ ఈ ఆందోళన దశలవారీగా కొనసాగుతూనే వుంది (1964 జూలై 20 తేదీ నుండి నిబంధనల మేరకే పని ఓవర్‌టైము పని నిరాకరణ అనే ప్రస్తుతరూపం తీసుకొంది)

'పరిస్థితి విషమిస్తూవుందనీ పారిశ్రామిక శాంతిని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవలసిందనీ అసోసియేషన్ జూలై 18 న కేంద్ర కార్మిక మంత్రికి ఒక జాబు రాసింది ఉద్యోగుల కోర్కెలు తీర్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని అవార్డును ఎట్టి పరిస్థితిలోనూ పొడిగించరాదని తుదిసారిగా గట్టి హెచ్చరిక చేసింది.

కుతర్కం

ఈ లేఖను అందుకొని కార్మిక మంత్రిత్వశాఖ అండర్ సెక్రటరీ చాలా విచిత్రమైన హాస్యాస్పదమైన సమాధానం రాశారు

యావత్తు బ్యాంకింగ్ పరిశ్రమకు సంబంధించిన వివాదాలపై అడ్జుడికేషన్‌కు చాలా కాలమూ డబ్బూకూడా ఖర్చుచేయబడింది. అదీగాక ఈఅవార్డు యిప్పటికి రెండుసంవత్సరాలు మాత్రమే అమలుజరిగింది. అందుకని అదే అవార్డును మరో యేడాదిపాటు పొడిగించడం సర్వుల ప్రయోజనాలకూ అనుగుణంగా వుండగలదని ప్రభుత్వం భావిస్తున్నదంటూ ఆయన రాశారు

అదీగాక అవార్డులోని వివిధ లోపాలను సరిదిద్దే విషయం అసోసియేషన్ ప్రతినిధులు చీఫ్ లేబర్ కమిషనర్‌తో సంప్రదించుతున్నారు అసోసియేషన్ తాను అవార్డులో లోపాలని భావిస్తున్న అంశాలను యిటీవలనే ప్రభుత్వానికి అందజేసి చీ. లేబర్ కమిషనర్ వాటన్నింటినీ పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తారు అవసరమైన సందర్భాలలో యజమానులతో సంప్రదించుతారని కూడా ఆయన యీ లేఖలో చెప్పారు.

అసోసియేషన్ సమాధానం

మధ్యవర్తి తీర్పు అవార్డు రూపొందించడానికి చాలా శ్రమ డబ్బు సమయమూ వెచ్చించబడిందనటం అందుకని అవార్డును పొడిగించాలనడం చాలా అసందర్భమైన విషయాలని అసోసియేషన్ ఆ లేఖకు జూలై 21 న సమాధానం పంపింది.

అవార్డులోని లోపాల గురించి అసోసియేషన్ చాలాకాలంక్రితమే ప్రభుత్వానికి తెలియ జేసిందనీ అడ్జుడికేషన్‌లో జాప్యం బాధ్యత తనది కాదనీ, అసోసియేషన్ చెప్పింది.

'కార్మిక' మంత్రిత్వ శాఖ?

ప్రస్తుత బ్యాంకు వివాదంలో కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ అసమర్థత యజమానులపట్ల పక్షపాతబుద్ధి మరోసారి స్పుటంగా వెల్లడైంది

ఉద్యోగులు, కాదు కూడదంటున్నా యజమానులకొమ్ముకాసి అవార్డును మరో సంవత్సరం పొడిగించింది

మూడు సంవత్సరాలకు పైగా ఉద్యోగులు ఆందోళనచేస్తున్నా తనకేమీ పట్టనట్లుగా వారు కోరుతున్నదేమో కూడా తనకు తెలియదన్నట్లు మరోసారి వ్యవహరించి తన అసమర్థతను రుజువు చేసుకొంది

దేశమంతటా 80 వేల మంది ఉద్యోగులు ప్రభుత్వం జరుపుతున్న అక్రమాన్ని సంఘటితశక్తితో ఎదుర్కొన్నారు

తాజా: ఈ నెల 13 వ తేదీన చీఫ్ లేబర్ కమిషనర్ త్రైపాక్షిక సమావేశం యేర్పాటుచేస్తున్నారు ఈ సమావేశంలో పాల్గొనడానికి బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ సమ్మతించింది 7 వ తేదీ నుండి తన సభ్యులంతా యథాప్రకారం పనులుచేస్తూ వుండాలనీ త్రైపాక్షికసభ నిర్ణయాలకోసం వేచిచూడాలని పిలుపిచ్చింది.

(అగస్టు 7)

ఇండొనీషియాకు వెళ్తున్న రష్యా విమానాలు

సింహళ వైఖరి

కొలంబో అగస్టు 7

మాస్కోనుండి ఇండొనీషియా వెళ్లే ఆరు ఇండొనీషియా యుద్ధ విమానాలు తమదేశంలో ఎక్కడా దిగడానికి వీలులేదని సింహళ ప్రభుత్వం నేడు అధికారయుతంగా ప్రకటించింది.

ఇండొనీషియాకు వ్యతిరేకంగా మలేషియాకు మద్దతుగా వెళ్ళే అమెరికా, బ్రిటన్ విమానాలకుగాని నౌకలకుగానీ సింహళంలో ఆగడానికి అనుమతిని కోరుతూ ఇంతవరకు ఎటువంటి విజ్ఞాపనరాలేదని ఆ ప్రకటనలో ఉంది.

ఒకవేళ మలేషియానుండి కూడా ఇండొనీషియానుంచి వచ్చినమాదిరి విజ్ఞప్తివస్తే ఇప్పుడు ఏ విధమయిన వైఖరి అవలంబించామో అదేవైఖరి అవలంబిస్తామని స్పష్టం చేసింది

14 వందల మంది భారతీయుల స్వదేశపయనం

రంగూన్ అగస్టు 9

బర్మానుండి భారతీయ నిర్వాసితులను కొనివస్తున్న యస్ యస్ ముజఫరీ అనే ఒక ప్రయాణీకుల నౌక నిన్న రంగూన్ నుండి బయలుదేరింది. వారంతా విశాఖపట్టణంలో దిగుతారు

బర్మాలోని భారత రాయబారి శ్రీ రామ్‌దాస్ కటారి రేవుకువచ్చి ప్రయాణీకుల యేర్పాట్లను తనిఖీ చేశారు

రాయబార కార్యాలయంలోని మరో సీనియరు ఉద్యోగి సోమవారంనాడు రంగూన్ నుండి బయలుదేరి విశాఖపట్టణం వస్తారు ఆయన యిక్కడ నిర్వాసితుల పునరావాస యేర్పాట్లను చూచి తిరిగి వెళ్ళిపోతారు

ప్రపంచ శాంతి రక్షణకై శ్రీ శాస్త్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ అగస్టు 8

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా దాడి గురించి భారత ప్రధాని శాస్త్రి నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతసంఘర్షణ పెద్దయెత్తున యుద్ధంగా వ్యాపించ నీయకుండా చూడాలని యావత్తుఆగ్నేయాసియాలోను శాంతిని పునరుద్ధరించాలని అన్నారు

తిండి దొంగలెవరో ప్రభుత్వానికితెలియదా

తెలుసు . కాని వారిని ఎందుకు నిర్బంధించదు?

ఆహారం కొరతవలన నేడు ఈ సంక్షోభం ఏర్పడలేదని ప్రభుత్వం అంగీకరిస్తోంది అధికలాభాపేక్షతో ప్రజల ఆహారాన్ని దాచివేసిన నిల్వ వ్యాపారస్తులవల్ల ఈ సంక్షోభం ఏర్పడిందని ప్రభుత్వం ఒప్పుకుంటూంది ఈ తిండి దొంగలు రెండు చేతులా కోట్లకొలదీ రూపాయలను ఆర్జించుకున్నారని తెలుసును భారత దేశంలోని బడా పెట్టుబడిదారు ఆకొన్న ప్రజలను తన లాభానికి బలిచేస్తున్నారని ప్రభుత్వానికి తెలుసు ఈ బందిపోటు దొంగలెవరో ప్రభుత్వానికి తెలుసు కాని వారిని పట్టుకోదేం? అసలు ఈ ఆహార విధానాన్ని ప్రభుత్వానికి రూపొందించింది ఎవరు? ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ బందిపోటు తిండిదొంగలే కాదా?

—భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే

కర్నూలు జిల్లాలో కోటి రూపాయల బకాయీలకు రైతాంగంపై ఒత్తిడి

పంటకాలం వరకు వాటిని వాయిదా వేయాలని జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ స్వామిరెడ్డి విజ్ఞప్తి

కర్నూలు అగస్టు 8

చేతిలో పైసాకూడా లేకుండా రైతాంగం యిరుకులో వున్న ప్రస్తుత తరుణంలో సుమారు ఒక కోటి రూపాయల మేరకు వివిధ ప్రభుత్వ బకాయీల వసూళ్ళకు జిల్లా కలెక్టర్ ఒత్తిడిచేసి వసూలు చేయ పూనుకొనడం ఎంతమాత్రం తగదనీ వచ్చే పంటకాలం వరకూ వాటిని వాయిదా వేయాలనీకోరుతూ కర్నూలుజిల్లా రైతుసంఘాధ్యక్షులు శ్రీ వై. స్వామిరెడ్డిగారొక ప్రకటనచేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

వారి ప్రకటనలో యిలా వుంది

"కర్నూలుజిల్లా కలెక్టరుజిల్లాలో భూమిశిస్తు బకాయీలు రు 54 లక్షలు అభివృద్ధి పన్ను వగైరా బకాయీలు రు 33 లక్షలు ప్రభుత్వ ఋణాలు రు 12 లక్షలు మొత్తం రు99 లక్షల దాకా బకాయీలు వున్నవనీ వాటి వసూలుకు ప్రత్యేక సిబ్బందిని వేయనున్నామనీ తెలిపారు

పంటకాలం ఇంకా 3 4 నెలలకుగానిరాదు పండిన పంటలను అవసరాల వత్తిడివల్ల తక్కువ ధరలకు అమ్ముకొన్న రైతులకు చేతిలో పైసా కూడా లేని ఈ తరుణంలో శిస్తు బకాయీల వసూళ్ళకు ప్రభుత్వం పూనుకుంటుందనే వార్త రైతులను భయభ్రాంతం జేస్తున్నది

జిల్లాలో పంటల పరిస్థితి బాగా లేదు మార్కాపురం తాలూకాలో గత సంవత్సరం కరువు వలన 75 గ్రామాలకు శిస్తు రెమిషన్ ఇవ్వబడింది ప్రత్తిపంట పడని దువల్ల ఆదోని తాలూకాలో 25 గ్రామాలకు పత్తికొండ తాలూకాలో 11 గ్రామాలకు, ఆలూరు తాలూకాలో మొత్తం అన్ని గ్రామాలకు శిస్తు రిమిషన్ ఇవ్వబడింది

జిల్లాలో ప్రధానమైన వ్యాపారపంటలు ప్రత్తి వేరుశనగ ప్రత్తిపంట మూడుతాలూకాల్లో పండలేదు మిగతా తాలూకాల్లోగూడ ప్రత్తి వేరుశనగ పంటలకు అమనిలోనే తక్కువ ధరలకు అమ్ముకున్నారు.

ఇప్పుడు చేతిలో డబ్బులేక విత్తనాలు, ఎరువులు వగైరా వ్యవసాయ ఖర్చులకోసం వడ్డీవ్యాపారులచుట్టూ బ్లాక్‌మార్కెటు వ్యాపారులచుట్టూ రైతులు ప్రదక్షిణం చేస్తూ వున్నారు వేరుశనగ రైతులు అమ్ముకున్నప్పటి ధర రు 7-50 లు ఇప్పుడు విత్తనాలకోసం కొనవలసి వచ్చేటప్పటికి నిల్వ వుంచుకొన్న భూస్వాముల దగరకు వెళ్ళితే మణుగు 18 రు 18-50 ధర నూటికి రు 2 ల వడ్డీకి ప్రోనోట్లు వ్రాసి తెచ్చుకోవలసి వస్తున్నది అక్లో బస్తా రు 22 లు వున్న సూపర్ అప్పుగా రు 25 ప్రకారం నూటికి రు 2 ల వడ్డీతో ప్రోనోటు వ్రాసి తెచ్చుకుంటున్నారు

చాలినంత ధాన్యం లేకున్నా అప్పుల వాళ్ళ బాధలు పడలేక కల్లంలోనే పేద మధ్య తరగతి రైతులు తక్కువ ధరలకు ధాన్యాన్ని అమ్ముకున్నారు. ఇప్పుడు పెరిగిన ధరలవల్ల వారికిలాభం లేదు సరికదా? ఆకాశాన్నంటుతున్న ఇప్పటి విపరీత ధరలకు ధాన్యంకొని వ్యవసాయం పనులు జరుపుకోవలసి వస్తున్నది.

ఇప్పటి తెరపిలేని జడివానలవల్ల ముఖ్యంగా ఆళ్ళగడ్డ నంద్యాల నందికొట్కూరు తాలూకాల్లో కె సి కెనాలు ప్రాంతంలో గడ్డి విపరీతంగా పెరిగి పొలాలు బీళ్ళవుతున్నాయి వరినాడు వచ్చిపోతూ వుంది. వేసిన మొక్కపైర్లతో పాటు గడ్డికూడ పెరిగిపోతూవున్నది కలుపులు తీయించుకొనుటకు ధాన్యం నిల్వలేక అధిక ధరలకు కొనలేక అల్లాడిపోతున్నారు.

7 ఎ కెనాలు క్రింద తుంగభద్ర దిగువ కాల్వ క్రింద వేల ఎకరాలు సాగులోకి తీసుకొని రావడానికి రైతాంగం పెద్ద మొత్తాలను ఖర్చుచెయ్యవలసిన అవసరంఎంతో వుంది.

ఇటీవల పెంచిన అదనపు పన్ను అభివృద్ధి పన్నులు భారం ఇందుకు తోడైనవి శిస్తు చెల్లించుటకు రైతులు అశక్తులై వున్నారు ఇందువల్లనే కె సి. కెనాలు క్రిందశిస్తు బకాయీలు ఎక్కువగా పేరుకొని పోయినవి వ్యవసాయం చెయ్యడం విపరీతమైన వ్యయ భారంతో కూడుకొని వున్న ఈ ప్రాంతంలో పంటలు రాని ఈ తరుణంలో ప్రభుత్వం ప్రత్యేక ఒత్తిడి ద్వారా నిర్బంధంగా శిస్తు వసూలుకు పూనుకోవడం రైతు ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసి అధికోత్పత్తికి తీరని ఆటంకం కల్పిస్తుంది.

ఎరువులు న్యాయమైన ధరలకు అందించి, విత్తనాలు వగయిరా వ్యవసాయ ఖర్చులకోసం అప్పులిచ్చి జీవితావసర వస్తువుల ధరలను తగ్గించి రైతాంగాన్ని ఆదుకోవలసిన ఈ తరుణంలో శిస్తు బకాయీలకోసం నిరంకుశంగా వారిపై విరుచుకొనిపడటం ఏమాత్రం న్యాయం కాదని విజ్ఞప్తి చేస్తున్నాము "

మతతత్వ ధోరణిలో అబ్దుల్లా ప్రసంగం

శ్రీనగర్ అగస్టు 7

కాశ్మీర్‌లోని మహమ్మదీయులను చీల్చటానికి ప్రధాని జీ. ఎం. సాదిక్ ప్రయత్నిస్తున్నాడని షేక్ అబ్దుల్లా నేడుఆరోపించారు

ఇక్కడకు 8 మైళ్ళదూరంలోని పాంపోరెలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ కాశ్మీర్ మహమ్మదీయులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం జరుపు తున్నట్లు చిత్రించారు

ప్లెబిసైట్ ఫ్రంటును "కాశ్మీర్‌లోని స్వాతంత్ర్య పోరాటాన్ని" విమర్శిస్తూ భారత దేశంలోని "హిందూ" పత్రికలు దీర్ఘ సంపాదకీయాలు వ్రాశాయని అబ్దుల్లా ఆరోపించారు

కాశ్మీర్ లోయలో జనసంఘం శాంతిని భగ్నం చేస్తోందని ఆరోపించారు

కాశ్మీర్ ప్రజలు తమ భవిష్యత్తును యింకా నిర్ణయించుకోలేదనే తన పాత వాదనను ఏకరువు పెట్టారు

అమెరికాకు 'ప్రావ్దా' హెచ్చరిక

మాస్కో అగస్టు 8

సోవియట్ వ్యాపార నౌకల మీద అమెరికా విమానాలు ఎగరటంపై మాస్కో గత సోమవారం నిరసన తెల్పిన తరువాత 50 సార్లు అదే విధంగా అమెరికా విమానాలు ప్రమాదకరంగా చాలా తక్కువ ఎత్తులో సోవియట్ నౌకలపై ఎగిరాయని ప్రావ్దా నేడు తెలియజేసింది.

శాంతియుతమైన నౌకలపై ఈ విధంగా అమెరికా విమానాలు దాడులు కొనసాగించటం వల్ల సోవియట్ ప్రజలు ఆందోళన చెందుతూ సముద్రంలో బందిపోటు కార్యకలాపాలకు అమెరికా అధికారులు స్వస్తిచెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నారని ప్రావ్దా పేర్కొన్నది.

మానవుని ఆయుస్సు పెంచిన మహావిజ్ఞాని డాక్టర్ యల్లాప్రగడ

డాక్టరు యల్లాప్రగడ సుప్రసిద్ధ విజ్ఞాని తెలుగువారి ప్రతిభకు గీటురాయివంటివాడు నాటి ఇండియాలో (1921) పరిశోధనావకాశాలు అంతగా లేనిచో స్వదేశం విడచి మొదట ఇంగ్లండుకు ఎదప యునైటెడ్ స్టేట్స్ [అమెరికా]కు వెళ్ళి పెక్కు ఇబ్బందులకు లోనై అద్వితీయమైన పరిశోధనా కృషిచేసి విదేశంలోనే 1948 ఆగస్టు 9 వ తేదీన తనువు చాలించారు ఆయన అందుకున్న ఉత్కృష్ట స్థాయి సాధించిన ఫలితాలు మన తెలుగు బిడ్డలకు పరిచయం చేసే బాగుంటుందని ఊహ శ్రీ పర్వతనేని గంగాధరరావు [రీడర్ ఇన్ లైబ్రరీ సైన్స్ మద్రాసు యూనివర్సిటీ] కృషిచేసి వివరాలు సేకరించి పొందుపర్చారు ప్రఖ్యాత వైద్యశాస్త్ర వేత్తలు ప్రస్తుతం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ అధ్వర్యాన స్థాపింపబడిన [వైద్యశాస్త్ర చరిత్ర సంస్థ] ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిస్టరీ ఆఫ్ మెడిసిన్‌కు డైరెక్టరూ ప్రొఫెసరుగా ఉన్న డాక్టరు దండా వెంకట సుబ్బారెడ్డి ముఖ్య సంపాదకత్వాన వెలువడుతున్న విజ్ఞాన వాహినిలో ఈ వ్యాసం ప్రచురితమైనది

శ్రీ పర్వతనేని గంగాధరరావు

“ఒకప్పుడు యల్లాప్రగడ బ్రతికి యుండడంవల్ల మానవుని ఆయుస్సు పెరిగింది” అని ఒక ప్రఖ్యాత అమెరికన్ విద్వాంసుడు డాక్టరు సుబ్బారావు సాధించిన పరిశోధనా కృషి ఫలితాన్ని శ్లాఘిస్తూ పేర్కొన్నాడు ఆయన పట్టుదలను ప్రతిభను సఫల కృషిని చిన్న పాఠకులకు పరిచయంచేసి వారిలో విజ్ఞాన తృష్ణను కార్యదీక్షను ఇనుమడింపచేయగలిగితే, ఆ మనిషికి శ్రద్ధాంజలి సమర్పించడానికై ఉద్దిష్టమైన ఈ వ్యాసలక్ష్యం సార్థకమవుతుంది

వైజ్ఞానిక రంగంలో పేరెన్నికగన్న న్యూయార్కు లీడర్లీ లేబొరేటరీలో అందంగా అలంకరించబడిన అతిథుల గదిలో కాలు పెట్టగానే ఒక ప్రతిభావంతుని తైలవర్ణ చిత్రం కనిపిస్తుంది. మరికొంత దూరంలో కొన్ని భవనాలు దాటివెళ్ళితే లీడర్లీ లేబొరేటరీ భవనం వస్తుంది ఆ ప్రాంగణం లోనికి వెళ్ళగానే ఒక భారతీయుని కంచు విగ్రహం కనిపిస్తుంది. ఆ తరువాత లీడర్లీవారి లైబ్రరీకి వెళ్లితే ఆ లైబ్రరీ కూడా ఒక విదేశీయుని పేరుతోనే పిలువబడుతున్నట్లు తెలుస్తుంది

ఎవరీ విదేశీయుడు ఎవరీ భారతీయుడు ఎవరీ ఆంధ్రుడు భారత దేశంలోగాని, కనీసం ఆయన పుట్టి పెరిగిన గడ్డ ఆంధ్ర దేశంలో గాని ఆయన పేరు వినమే అని ఆశ్చర్య పడతాము, మరోక్షణంలో అవమానంతో చిన్నబోతాము కూడా ఆయన ఎవరు సర్వమానవ కోటిని మృత్యుముఖంనుండి తప్పించటానికి తపించిన తపస్వి ఆహోరాత్రాలు నిద్రాహారాలు మాని ఆశయసిద్ధికొరకు కష్టించినకర్మిష్ఠి వైద్య పురోగమనాన్నే మార్చి చరిత్ర కెక్కిన ఆ వ్యక్తి మరెవ్వరో గాదు - డాక్టరు యల్లాప్రగడ సుబ్బారావు.

పిన్న వయస్సులో

డా సుబ్బారావు 1896 లో తూర్పు గోదావరిజిల్లా అనపర్తి గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రికి గవర్నమెంటులో చిన్న గుమస్తా ఉద్యోగం చాలీచాలని జీతపు రాళ్లతో సతమతమయ్యే మామూలు గుమస్తా జీవితం ఎలా వుంటుందో చెప్పనవసరం లేదు అందులోసుబ్బారావు సోదరుడు రోగిష్టి స్ప్రూ అనే పాండు రోగంతోబాధపడి చివరకుదాని వల్లనే చనిపోయాడు అలాంటి పరిస్థితులలో సుబ్బారావు బాల్యం ఎలాంటి కష్టాలతో గడిచిందో ఊహించవచ్చును కాని ఆ చిన్ననాటి పరిస్థితుల ప్రభావం జీవిత గమనాన్ని మార్చటమేగాదు మానవాళికేమేలుకే దారితీసింది. సోదరుడు స్ప్రూవ్యాధితో బాధపడి చనిపోవడం సుబ్బారావు స్వయంగా చూశారు. సోదరుని మరణం అలా నిస్సహాయతతో చూడడంతో ఆయన హృదయం తల్లడిల్లింది ఆ సంఘటన సుబ్బారావు హృదయ ఫలకంపై గాఢంగా హత్తుకుపోయింది. ఏమైనాసరే, మానవుడు అంతదారుణంగా చనిపోవటానికి వీలులేదు వీళ్ళందర్నీ మృత్యుముఖంనుండి తప్పించాలి అనే తపన ఆరంభమైంది

వైద్య విద్యార్థి

అందుచేత ఉపనిషత్తులు గీత బైబిలు ఖురాను క్షుణ్ణంగా చదివి ఆకళింపుచేసుకొని రామకృష్ణామిషన్‌లోచేరి ‘సన్యాసి’గా జీవితాన్ని గడపదలచుకొన్న సుబ్బారావు ఆ ప్రయత్నం విరమించి, మద్రాసు మెడికల్‌కాలేజీకి బయలు దేరారు. సుబ్బారావు మెడికల్‌కాలేజీ రిజిస్ట్రారు వద్దకు వెళ్లి ‘నేను స్ప్రూ వ్యాధి నివారణోపాయాలు కనిపెట్టాలి నాకు వైద్యం చదవటానికి సీటు ఇవ్వండి’ అని అడిగారట. రిజిస్ట్రారు సుబ్బారావు కోరికను అతిహేళనగా తీసుకుని నవ్వేశారు. కాని ఆటుతర్వాత వారి పట్టుదల చూసి స్నేహితులు కొందరు ముందుకు వచ్చి జీతం కడుతుండేవారు.

1921 లో డాక్టరు పట్టం పొంది ఒక సంవత్సరం మద్రాసు మెడికల్ కాలేజీలోనే అధ్యాపకులుగా పనిచేశారు

లండన్ లో

అనంతరం సుబ్బారావు లండన్ యూనివర్సిటీలో చేరి ఉష్ణమండలానికి సంబంధించిన వ్యాధుల నివారణోపాయాలు (ట్రాపికల్ మెడిసిన్) అను శాఖలో కృషి చేసి అందులో కూడా డాక్టరు పట్టా పొందారు. లండన్‌లో ఉన్నప్పుడే హార్వర్డు స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్ అధిపతి డా రిచర్డు స్ట్రాంగును కలుసుకొనుట తటస్థించినపుడు ఆయనను వైద్య విద్యమీద డా॥ యల్లాప్రగడ అనేకప్రశ్నలువేశారు. ‘తెలుసుకోవాలి’ అని ఆ విద్యార్థికిగల తృష్ణను పట్టుదలను చూసి డా॥ స్ట్రాంగు ఆశ్చర్యపోయారు. హార్వర్డు యూనివర్సిటీకి వచ్చి చదువుకొనవలసినదని సుబ్బారావుకు సలహా ఇచ్చి వారే ప్రోత్సహించారు

అమెరికాకు ప్రయాణం

కాకినాడలోని మల్లాది సత్యలింగ నాయకరు ధర్మసంస్థవారు స్కాలర్‌షిప్ ద్వారా లభింపజేసిన అతి స్వల్ప ధనంతోను డా॥ స్ట్రాంగు సహాయసానుభూతులతోను శ్రీసుబ్బారావు 1923 సెప్టెంబరు మాసంలో అమెరికా వెళ్లారు మొదటి ఒకటి రెండు సంవత్సరాలు ఆర్థికంగా వారికి గడ్డు దినాలు కేవలం ఉడకబెట్టినచిక్కుడు గింజలు తిని పొట్టగ్రాగి వుండేవారట మొదట ఆసుపత్రిలో రోగుల పీకదానాలు కడగటం లాంటిదాకిరీచేసి పొట్టపోసుకునేవారు పగలంతా చదువు. తెల్లవారుఝాము రెండు గంటలవరకు ఆసుపత్రి ఉద్యోగం రోజుకు ఐదు గంటలే విశ్రాంతి ఇలా సుబ్బారావు ఎనిమిది నెలలు గడిపారు ఆ తరువాత సంవత్సరం హార్వర్డు మెడికల్ కాలేజీ లైబ్రరీలో ఉద్యోగం లభించింది అది సాయంకాలము ఆరు గంటల నుండి పది గంటలవరకు మాత్రమే ప్రతిదినం పదిహేను నిముషాలకన్న పనిలేదని తక్కిన కాలమంతా చదువుకుంటూ గడుపుతున్నానని ఇంటికి వ్రాసిన ఉత్తరాలలో ఒకసారి వ్రాశారు ఆ రోజులలో ఆయనదినచర్య ఉదయంఎనిమిది గంటలకు కాలేజీకివెళ్ళడంలో ప్రారంభమయ్యేది సాయంకాలం అయిదున్నర గంటలవరకు కాలేజీలోనే ఉండి అక్కడ ఆరుగంటలకు మరల పనిచేయడానికి లైబ్రరీకి వెళ్ళేవాడు లైబ్రరీ నుండి రాత్రి పదిగంటలకు బయలుదేరి లేబరేటరీకి వెళ్ళి రాత్రి ఒంటిగంట తరువాత రూముకు తిరిగి వచ్చేవాడు. అలా లైబ్రరీతో ఏర్పడిన పరిచయం తరువాత సుబ్బారావుకు పరిశోధనలలో ఎంతగానో ఉపయోగ పడింది ‘ఏదైనా ఒక సమస్యను పరిశోధనకు తీసుకునేముందు వారాలు తరబడి లైబ్రరీలో కూర్చుని ఆ సమస్యగురించి క్షుణ్ణంగా చదివిన తరువాతనే ఆయన ప్రయోగానికి పూనుకుని సాధించేవారు.

హార్వర్డు యూనివర్సిటీలో చేరి డా స్ట్రాంగ్ క్రింద పనిచేస్తూ వుండగా సుబ్బారావు తను రసాయనికశాస్త్రంలో చాల వెనుకబడి వున్నట్లు తెలుసుకుని, డాక్టరు ఓటోఫోలిన్ అను ప్రొఫెసరు వద్ద శిక్షణపొంది జీవరసాయన శాస్త్రంలో కూడ కృషిచేసి 1930 లో డాక్టరు పట్టా పొందారు తరువాత ప్రొఫెసరు సైరస్ హెచ్ ఫిస్కు క్రింద పనిచేస్తూ జీవకణాల్లో భాస్వరం ఉనికిని కనుగొనేపద్ధతిని కనిపెట్టారు ఆ పద్ధతినే నేటికిని అనేకమంది వైజ్ఞానికులు అవలంబిస్తున్నారు. ఈ ప్రయోగం మానవుని కండరాలలో ఉండే భాస్వర సంబంధ మయిన ఫాస్ఫోక్రియేటైన్ అనే మరొకపదార్థాన్ని కనుగొనడానికి ఉపయోగపడింది ఇది మానవుని కండరాలు ముడుచుకునే ప్రక్రియను గూర్చిన విషయాలలోనే విప్లవాత్మకమైన పరిణామాన్ని తెచ్చింది.

ఇండియాకు రావాలని ప్రయత్నం

భారతదేశపు దురదృష్టం వల్లనైతేనేమి మానవజాతి అదృష్టంవల్లనైతేనేమి సుబ్బారావు భారతదేశానికి రావటానికిచేసిన ఒకే ఒక ప్రయత్నం విఫలమయింది. కలకత్తాలో రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్‌వారు నడుపుతున్న ‘ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైజిన్ అండ్ పబ్లిక్ హెల్త్’లో ఉద్యోగానికి దరఖాస్తు పెట్టారు భారతప్రభుత్వం ప్రతినిధులు సుబ్బారావును ఇంటర్వ్యూచేసి వారు కావలెనను కొన్న ఉద్యోగం ఒక విదేశీయునకిచ్చి మరొక ఉద్యోగం సుబ్బారావు గారికి ఇష్టమన్నారు కాని అది సుబ్బారావు పరిశోధనలకు దోహదమిచ్చేది కానందువల్ల దానిని వదులుకొన్నారు అప్పుడే వారు చాలా బాధతో ఒక పుత్తరంలో ‘నేను ఇంత పెద్ద చదువు చదివింది పెద్ద జీతం కోసమేనని నన్ను చాలామంది అపార్థం చేసుకొన్నారు నాకు ఇష్టమైన పరిశోధనకు ఉపయోగపడే ఉద్యోగం ఇచ్చి మూటయాభై రూపాయలు జీతం ఇస్తే చాలు నాకు ఇష్టంలేని ఉద్యోగం ఇచ్చి ఐదు వందల రూపాయలు ఇచ్చినా దానికి నేను అంగీకరించను” అని వ్రాశారు.

హార్వర్డులో ఉద్యోగం

ఆ తరువాత హార్వర్డు యూనివర్సిటీలో అధ్యాపకుడుగా చేరమని సుబ్బారావుకు ఆహ్వానం వచ్చింది. ఆయనకు అధ్యాపకపదవి యందు అభిరుచిలేదు పరిశోధన ద్వారానే ఆయన ఆశయము సిద్ధిస్తుందని ఆయనకు దృఢమైన నమ్మకం అందువల్లనే యల్లాప్రగడ ఆ పదవికి అంగీకరించలేదు తరువాత లీడర్లీ లేబొరేటరీలో కూడా పనిచేయుటానికి అవకాశం ఇవ్వడంవల్ల హార్వర్డు యూనివర్సిటీలో అధ్యాపకుడుగా చేరారు. యల్లాప్రగడ జీవితంలో చెప్పుకోదగిన మరొక ఘట్టం ఆయన 1933 డాక్టరు జి డబ్ల్యు క్లార్కుతో కలిసి లీడర్లీ పరిశోధనా కేంద్రంలో కాలేయపు రసాల మీద చేసిన కృషి డా సుబ్బారావు కావలసిన కాలేయపు రసం లీడర్లీ సంస్థవారు అందిస్తూ ఉండేవారు పెర్ల్‌రివర్ వద్దనున్న లీడర్లీ లేబొరేటరీకి వారానికొకసారి వెళ్ళి అచట జరుగుతున్నవి కాంప్లెక్సు విటమినులపై కృషి పర్యవేక్షిస్తూ ఉండేవారు పిదప 1940 లీడర్లీ లేబొరేటరీలకు డైరెక్టరు అయ్యారు ఒక భారతీయుడు అమెరికా లాంటి దేశంలో అలాంటి అత్యున్నత స్థానాన్ని పొందగలగ మనేది సామాన్యమైన విషయంగాదు

మొదలుపెట్టబోయేముందు రెండు గంటలు మళ్లీ రాత్రి పడుకోబోయే ముందు అయిదు గంటలు చదువు కోసం వినియోగించేవారు.

నిద్రాహారాలుకూడా మాని పనిలో తనను తాను మరచిపోయి ముప్పైఆరు గంటలు ఏకధాటిగా పనిచేసిన సందర్భాలున్నవి

ప్రతిభ

హెమటాలజీ అను రక్త సంబంధమైన విజ్ఞానరంగంలో 1900-1950 సంవత్సరాల మధ్య ఏభై ఏళ్ళలో వెలసిన పదిమందిలో యల్లాప్రగడ ఒకరని హెమటాలజీ పత్రిక సంపాదకులు డాక్టరువిలియమ్‌డామెషెక్ తమ సంపాదకీయంలో పేర్కొంటూ సుబ్బారావు ఈ రంగంలో సాగించిన కృషిని ఉగ్గడించారు ఆయన ఔషధ పరిశోధనా కృషిని నిర్వహించడంలో భిన్న పరిశోధకులు సాధించిన ఫలితాన్ని సమన్వయపరచి రూపురేఖలనుదిద్ది ఒక ఔషధ రసాయనాన్ని రూపొందించడంలో సిద్ధహస్తుడు అనికూడా ఆయన పేర్కొన్నారు

విదేశంలో అష్టకష్టాలు అనుభవించి నిద్రాహారాలు మాని ఈ తపస్వి సాధించినది ఏమిటి? డాక్టరు సుబ్బారావు, ఆయన సహచరులు కలసి స్పినాక్ వంటి ఆకుకూరలో దొరికే ఫోలిక్ ఆసిడ్ రాసాయనిక ధర్మాలను పరిశోధించారు 1945 వ సంవత్సరం జూలై ఇరువదవ తేదీన వారు ఈ ఫోలిక్ ఆసిడ్‌ను బంగారువన్నెగల పొడిగా కృత్రిమంగా సాధించగలిగారు ఇది పాండురోగం (స్ప్రూ మొదలైన దీర్ఘవ్యాధులతో బాధపడే వారికిసంజీవిలాంటిది. అలాంటి స్ప్రూ వ్యాధియే సుబ్బారావు సోదరుని పొట్టన బెట్టుకున్నది రసాయనిక శాస్త్ర చరిత్రలో ఈ ప్రయోగం ఒక వినూత్నాధ్యాయం ఫోలిక్ ఆసిడ్‌ను కృత్రిమంగా సాధించిన తరుణంలో టెరోప్టెరిన్ అమినోప్టెరిన్ అను రాసాయన ద్రవ్యాలుకూడా యల్లాప్రగడ అధ్వర్యమునవే సాధించబడ్డాయి ఫోలిక్ ఆసిడ్ పోషణసంబంధమైన పాండు రోగం మీద పనిచేస్తే అమినోప్టెరిన్ టెరోప్టెరిన్ పుట్టకురుపు (కేన్సర్) ల్యూకేమీ (తెల్ల రక్తకణములకు సంబంధించిన) వ్యాధులపై పనిచేశాయి వాటినిబట్టి మరింత పటిష్టమైన మందులను కనుగొన వీలైంది. బోదజ్వరానికి (ఫైలేరియాసిస్) చిచ్చులాగ పనిచేసే హెట్రజన్‌కూడ యల్లాప్రగడ అధ్వర్యాన పరిశోధనలో బయటపడిందే ఆ తరువాత ఆరోమైసిన్ అను పెన్సిలిన్‌వంటి యాన్టీబయాటిక్ మందును కనుకొన్నారు ఏ మందులకూ లొంగని అమెరికాలోని ఒక విధమైన విషజ్వరం రాకీపర్వతప్రాంతాల్లోవచ్చే మచ్చల జ్వరం ఘోరమగు వ్యాధులు ఆరోమైసిన్ మోతాదు పడగానే నివారణ అయిపోతాయి డాక్టరు యల్లాప్రగడ నిర్వహణ క్రిందనే క్షయ రోగ నాశకమగు ఐసోనికోటినిక్ ఆసిడ్ హైడ్రజైడ్ రూపొందింపబడింది.

పట్టుదల

యల్లాప్రగడ జ్ఞాన తృష్ణకు అంతులేదు ప్రతి చిన్నవిషయాన్ని గురించి అది తన పరిశోధనకు నిరుపయోగమే అయినా ఇంకా - ఇంకా వివరంగా తెలుసుకోవాలి అని ఆయన తహ - తహ విషజ్వరం పాండు రోగం రక్త సంబంధవ్యాధులు శరీర వాపులు మొదలైన అనేక వ్యాధులకు ఔషధాలు కనిపెట్టిన నిపుణుడు మాత్రమేకాదు - తత్వశాస్త్రం కార్డ్లు విమానాల పుట్టుపూర్వోత్తరాలు రోజూ అప్పాయగా తాను త్రాగే నారింజ రసం ఆహార విలువలు ఫలవృక్ష పరిశోధనలు బౌలింగు అనే ఆటలో ఎలా ఆడితే ఎక్కువ పాయింట్లు సంపాదించవచ్చు మొదలగు ఇతర విషయాలు కూడా క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి ‘సుబ్బారావు నీవు ఏదైనా సాధించవచ్చు గానీ ‘ఆపిల్ పైను’ మాత్రం తయారుచేయలేవు’ అన్నదట ఒకసారి పరిచయురాలైన ఒకామె పందెం కూడా కట్టినదట. వెంటనే సుబ్బారావు ఒకబేకరీకివెళ్ళి యజమానిని తనకు జీతంలేకుండా పనిచేయడానికి అనుజ్ఞ ఒప్పించి తనకు తీరిక దొరికినప్పుడల్లావెళ్ళి రెండునెలలు పనిచేసి ఆ ‘ఆపిల్‌పైను’ చేయటం నేర్చుకున్నారు. పందెంలో ఆయన నెగ్గారు. యల్లాప్రగడ కార్యదీక్షకు ఇదొక చిన్న కార్యాణము

యల్లాప్రగడ - మానవత

సుబ్బారావు శాస్త్రజ్ఞుడే కాదు మానవత్వం మూర్తీభవించిన కరుణామూర్తి ‘నేను యీ ప్రపంచంలోనికి నాది అనేది ఏమీ లేకుండానే వచ్చానుగదా అలాగే నాది అనేది లేకుండానే నేను ఈలోకాన్నుంచి తిరిగి వెళ్ళిపోవాలి’ అంటూ ఉండేవారట వారు అలా అంటూ వుండటమే కాదు ఆచరణలో జరిగింది కూడాను అంత గొప్ప పదవిలో వుండి ఎంతో సంపాదించినా సంవత్సరం ఆఖరువచ్చేటప్పటికి చేతిలో చిల్లిగవ్వ ఉండేదికాదు వారు ఆపదలో ఉన్నవారికి డబ్బు పరోక్షంగా ఇచ్చి సహాయపడ్డ సమయాలనేకమున్నాయి ఒక వైద్య విద్యార్థికి జీతం కడుతూ వుండేవారు ఒక స్నేహితురాలు క్షయ వ్యాధితో బాధపడుతున్నదని తెలిసి ఆమెను ఆసుపత్రిలో చేర్చి ఎనిమిది సంవత్సరాలు ఆమె వైద్యఖర్చులన్నీ భరించారు సుబ్బారావు నిగర్వి తనతో కలసి పరిశోధనచేసే వ్యక్తులకు సమాన గౌరవం ఇచ్చి వారిని ప్రోత్సహించటం సుబ్బారావులోని ఉదాత్తభావాన్ని తెలియజేస్తుంది. తోటి వారిలోని ఉన్నతిని గ్రహించగల విశాలహృదయం కలిగి ఉండటంవల్ల ఆయన సహచరులు ఆయనతో కలసి పనిచేయడం అదృష్టంగా పరిగణించేవారు. డా సుబ్బారావు అవివాహితులయినా పిల్లలంటే ఆయనకు అపరిమితమైన ఆప్యాయత క్రిస్టమస్‌పండుగ దినాల్లో ‘శాంతాక్లాసు’గా వెళ్ళి పేదవారి పిల్లలకు బహుమతులు తినుబండారాలు ఇచ్చి వచ్చేవారు

చరమదశ

డా సుబ్బారావు పందొమ్మిది వందల నలభై ఎనిమిదవ సంవత్సరం ఆగస్టు తొమ్మిది సోమవారంనాడు ఆఫీసుకు రాకపోయేసరికి వారిక్రింద పనిచేసే వ్యక్తి ఆయన ఇంటికి వెళ్లి శాశ్వతంగా విశ్రాంతిగా నిర్మలంగా కన్నులు మూసిన యల్లాప్రగడను చూసి ఎలా ద్రవించిపోయి వుంటాడో ఆనాటి మహనీయ వ్యక్తికొరకు ఎలా విలపించి ఉంటాడో ఆనాడే ‘కరోనరీ థ్రాంబోసిస్’ అను హృద్రోగం సుబ్బారావును పొట్టన పెట్టుకున్నది

మానవజీవిత ప్రమాణం పెంచ ప్రయత్నించిన ఆ అన్వేషణలో సఫలీకృతుడైన ఆదర్శ మూర్తి చిరస్మరణీయుడు అయిన యల్లాప్రగడ సుబ్బారావు జీవిత ఆంధ్రులకు, భారతీయులకే కాదు మానవుల కందరకూ ఆదర్శప్రాయమైనది. లీడర్లీవారు భారతదేశంలో వారి శాఖాసంస్థను ఈ తెలుగుబిడ్డ స్మృతికి చిహ్నంగా చేయడం ముదావహం.

తమచర్యలు శాంతికోసమేనట!

అమెరికా అధ్యక్షుని బుకాయింపు

జాన్సన్ సిటీ టెక్సాస్ ఆగస్టు 8

తమ చర్యలన్నీ శాంతి కోసరమేనని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పుతున్నారు

ఉత్తర వియత్నాంకు చెందిన టార్పెడో బోటులపై అమెరికా చేసిన దాడిపై వ్యాఖ్యానిస్తూ ఆ ప్రాంతంలో దురాక్రమణకు పూనుకుంటే త్రిప్పి కొట్టడానికి అమెరికా నిశ్చయించుకున్నదని ఆచర్య ద్వారా రుజువైందని తాము చేసిన దాడిని సమర్థించుకున్నారు

ఈ చర్యపట్ల తమ మిత్ర దేశాలనుండి వచ్చిన అభిప్రాయాలు చాలాప్రోత్సాహకరంగా ఉన్నాయని కూడా చెప్పుతున్నారు

టాంకిన్ సింధుశాఖలో బాంబులు వేసిన తరువాత అమెరికాలో కానవచ్చిన ఐక్యతను గురించి ఉత్సాహంతో చెప్పారు

వియత్నాం సంక్షోభ సమయంలో రష్యా ప్రధాని కృశ్చేవ్‌తో ఏ పద్ధతిద్వారానైనా సంబంధాలు పెట్టుకొన్నారా? అని అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పకుండా దాటవేశారు

అనేక రాజధానులతో చాలాకాలం సంబంధాలు పెట్టుకున్నామని మాత్రంచెప్పి ఆపైన ఏమి చెప్పలేదు.

భారత నౌక “మైసూర్” సౌహార్ద సందర్శనకోసం ఆల్జీర్సు రాక

ఆల్జీర్స్ ఆగస్టు 8

భారత నౌక “మైసూరు” నేడు సౌహార్ద సందర్శనం కోసం నేడిక్కడకు వచ్చింది ఆల్జీర్సు ఓడరేవులోకి యీ నౌక రాగానే 21 పార్లు తుపాకులు (పేల్చి) స్వాగతం చెప్పారు

ఆల్జీర్సులో యీ నౌక ఆగస్టు 13 వ తేదీ వరకు ఉంటుంది

ఆల్జీరియాలోని భారతరాయబారి శ్రీ సమర్‌సేన్ సోమవారం నాడు మైసూరు నౌకపై అతిథుల గౌరవార్థం విందుచేశారు.

గుల్బర్గా విద్యార్థుల సమ్మె కొనసాగింపు

గుల్బర్గా ఆగస్టు 8

స్థానిక శ్రీ శరణ్ బసవేశ్వర కళాశాల విద్యార్థులు నేడుకూడా సమ్మె కొనసాగించారు జీతాల విధానంలో ఉన్న వత్యాసంపట్ల నిరసనగా వీరు గత గురువారంనాడు సమ్మె ప్రారంభించారు.

కర్నాటక విశ్వవిద్యాలయంలో ఫీజులు తగ్గించాలని కోరుతూ సోమవారంనుండి ముగ్గురు విద్యార్థులు నిరశనదీక్ష ప్రారంభిస్తారని విద్యార్థి సంఘ కార్యాచరణ సమితి ప్రకటించింది

వాయువ్య సైప్రస్‌లోని టర్కీ జాతీయుల గ్రామమైన కొక్కినా చుట్టుపట్ల ఉన్న సైప్రస్‌లోని గ్రీకు స్థావరాలపై టర్కీ విమానాలు నేటి సాయంత్రం దాడి చేశాయని నికోషియాలోని ఐ రా స ప్రతినిధి చెప్పారు

గ్రీకు సైప్రస్ విమాన విధ్వంసక దళాలు వీటిపై కాల్పులు జరిపాయని ఆయన తెలియజేశారు

జనసంఘ నాయకుని వింత వైఖరి

ఉత్తర వియత్నాంకు వ్యతిరేకంగా అమెరికాకు మద్దతు

న్యూయార్కు ఆగస్టు 7

ఉత్తర వియత్నాంకు వ్యతిరేకంగా అమెరికాను బలపరచుతూ అఖిల భారత జనసంఘం కార్యదర్శి శ్రీ బలరాజ్ మధోక్ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు

శ్రీ మధోక్ ఆరు వారాలపాటు అమెరికాలో తన పర్యటనను ముగించుకొని ఆగస్టు 14 వ తేదీన లండన్‌కు బయలుదేరి వెళుతున్నారు

ఆగ్నేయాసియాలో చైనా విస్తరణ కార్యక్రమాలను” ఎదుర్కొనాలనే పేరుతో శ్రీ మధోక్ భారతదేశం, అమెరికాతో ఏకం కావాలని కోరారు ఇదుకు ఆగ్నేయాసియాలోని అమెరికా అనుకూల దేశాలన్నింటినీ బలపరచడంలో భారతదేశం సహాయ పడడం అవసరమని జనసంఘ నాయకుడు అన్నారు

ఆగ్నేయాసియాలో నేడు ఏర్పడిన ప్రమాదకరమైన ఉద్రిక్త పరిస్థితికి ప్రపంచంలోని స్వాతంత్ర్య కాముకులు ప్రజాతంత్రవాదులూ అమెరికా సైనిక చర్యలు కారణమని ఖండించుచూవుండగా శ్రీ బలరాజ్ మధోక్ చైనాను నిందించారు చైనాకు వ్యతిరేకంగా అమెరికా భారతదేశాలు రెండూ ఏకం కావాలంటూ ఆయన ఒక విజ్ఞప్తి చేశారు

లాలాగూడా వర్కుషాపులో ప్రేలుడు

ముగ్గురు పనివారి మృతి

హైదరాబాద్ ఆగస్టు 8

సికింద్రాబాద్ జంక్షన్ సమీపంలో వున్న లాలాగూడా రైల్వే వర్కుషాపులో నిన్నరాత్రి ఒక సూనెటాంకరు పేలిపోయిన ఫలితంగా 6 గురు పనివారు తీవ్రంగా గాయపడ్డారు ఆసుపత్రిలో చేర్చిన కొద్ది సేపటికే వారిలో ముగ్గురు చనిపోయారు మిగతా ముగ్గురి పరిస్థితిగూడా విషమంగానే వుంది

ఈ ప్రమాదం గురించి సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన రైల్వేశాఖ ఉన్నతాధికారులు దర్యాప్తు ప్రారంభించారు

స్టాన్లీవిల్లీకి ఐ. రా. స డాక్టర్లు

విముక్తి సేనలకు విజ్ఞప్తి

లియోపోల్డ్‌విల్లీ ఆగస్టు 8

కాంగో విముక్తి సేనలు వశపర్చుకున్న స్టాన్లీవిల్లీ నగరానికి కొందరు డాక్టర్లను పంపడానికి అనుమతించవలసిందిగా ఐ రా స కేంద్రం విముక్తి దళాల అధికారులను అభ్యర్థించింది

ఈ వారం తొలి భాగంలో స్టాన్లీవిల్లీలో పోరాటం ముమ్మరంగా సాగుతున్న దశలో తమకు తోడ్పడేటందుకు అదనంగా మరి కొందరు సహాయకులను పంపాలని అక్కడ వున్న ఐ రా స డాక్టర్లు కోరారు

తాము పంపే డాక్టర్లను విమానాశ్రయంలో దిగనివ్వాలనీ, వారికి స్వేచ్ఛగా సంచరించేటందుకు సదుపాయాలు కల్పించాలనీ ఐ రా స కేంద్రకార్యాలయం అధికారులు కోరుతూ వున్నారు

బైటనుండివచ్చే ఒకటి రెండు విమానాలను విముక్తి దళాలు అనుమతించితే నగరంలో యింకా మిగిలిపోయిన 450 మంది విదేశీయులు గూడా తరలిపోవడానికి సిద్ధంగా వున్నారు.

నగరంలో నిన్నామొన్న అంతా ప్రశాంతంగావుంది అమెరికా బెల్జియం దౌత్య ఉద్యోగులూ ఐ రా స అధికారులూ స్వేచ్ఛగా సంచరించుచున్నారు. అయితే వారిని విముక్తిదళాల సైనికులు కొందరు అనుసరిస్తున్నారు

బుకావోలో అలజడి

మధ్య కీవు రాష్ట్ర రాజధాని బుకావోలో పరిస్థితి చాలా అలజడిగా వున్నట్లు నిన్న యిక్కడికి వార్తలందాయి విముక్తి దళాలు మూడు వైపులనుండి ఆ నగరాన్ని సమీపించుచున్నవి ఒక వైపున వున్న దళం నగరానికి 10 మైళ్ళ చేరువగా వచ్చినట్లు తెలిసింది

తూర్పు పాకిస్తాన్‌లో భారత ఆహారశాఖ ఉద్యోగి

ఢాకా ఆగస్టు 8

తూర్పు పాకిస్తాన్‌నుండి కొనడానికి నిర్ణయమైన లక్ష టన్నుల గోధుమ నిల్వను తనిఖీ చేసేటందుకు భారత ప్రభుత్వ ఆహారశాఖ ఉన్నతాధికారి ఒకరు నిన్న యిక్కడకు వచ్చారు.

పి యల్ 480 క్రింద అమెరికా నుండి దిగుమతి చేసుకొనగా వాడుకకాకుండా మిగిలిపోయిన యీ సరుకును పాకిస్తాన్ మన దేశానికి అమ్మజూపింది

భారతీయ ఉద్యోగి నిన్న ఖుల్నాజిల్లాలో నిల్వవున్న సరుకును పరిశీలించి అదిన తృప్తికరంగానే వుందనే అభిప్రాయం ప్రకటించారు ఈయన నాల్గురోజులపాటు యిక్కడవుంటారు

బీహారులో వరదలవల్ల 15 లక్షలమందికి దెబ్బ

పాట్నా ఆగస్టు 8

బీహారు రాష్ట్రంలో వరదల మూలంగా పదిహేను వందల చదరపుమైళ్ళ ప్రాంతంలో జీవిస్తున్న సుమారు పదిహేను లక్షల మంది ప్రజలు దెబ్బతిన్నారని అధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది.

ప్రతివార్డు కొక చౌకడిపో, డిపోకు పదిబస్తాల బియ్యం

ముఖ్యమంత్రికి గుత్తి పట్టణ కమ్యూనిస్టుపార్టీ మెమోరాండం

గుత్తి (అనంతపురంజిల్లా) ఆగస్టు 8

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్ర నీటిపారుదలశాఖామంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డిగార్లు మొన్న గుత్తికి వచ్చిన సందర్భములో గుత్తి పట్టణ కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీయుతులు బి మహమ్మద్ ఇబ్రహీం వై వెంకటప్ప వి యస్ రంగస్వామిగార్లు ముఖ్యమంత్రికొక మహజరు సమర్పిస్తూ వార్డుకు ఒక్క చౌక ధాన్యం డిపో పెట్టాలని, ప్రతి డిపోలో రోజుకు వెయ్యిశేర్ల ధాన్యం ఇవ్వాలని కోరారు

ఇదే సందర్భములో గుత్తి పంచాయతీ తరఫున సర్‌పంచ్ శ్రీయుస్ జాఫర్‌సాహెబ్ ఉపసర్‌పంచ్ శ్రీ యస్ నాగేంద్రరావు పంచాయతీ సభ్యులు శ్రీ బి మహమ్మద్ ఇబ్రహీం సాహెబు శ్రీ వి. యస్ రంగస్వామిగార్లు గుత్తికిత్రాగు నీటిస్కీము త్వరగాప్రారంభించాలనీ నీటివసతికొనికికావలసినమొత్తంలో సగము గ్రాంటుగాను సగము అప్పుగాను ఇచ్చివెంటనే అమలు జరిపించవలెననీ మహజరు సమర్పించారు

భిలాయ్ విస్తరణ పథకాల పరిశీలన

రాయ్‌పూర్ ఆగస్టు 8

భిలాయ్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తిని 35 లక్షల టన్నులకు పెంచే నిమిత్తం తయారైన డిజైనింగ్ నివేదికలను ప్రస్తుత పరిశీలిస్తున్నామని భిలాయ్ జనరల్ మేనేజరు శ్రీ ఇంద్రజిత్‌సింగ్ నిన్న ఇక్కడ కార్మికుల బహిరంగసభలో చెప్పారు

రష్యాతో కుదిరిన ఒప్పందం క్రింద నిర్మాణం అవుతున్న 6 వ బ్లాస్టు ఫర్నేస్ పని 1967 సంవత్సరం మధ్యలో పూర్తి అవుతుంది, ఇదే భిలాయ్ పరిశ్రమ అంతటిలోకి పెద్ద బ్లాస్టు ఫర్నేస్‌గా వుంటుందని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నామ్‌పై ద. వియత్నామ్ సాకు

చైనా జెట్ విమానాలు హనోయ్ వస్తున్నాయట

సైగాన్ ఆగస్టు 8

క్రిందటి శుక్రవారం చైనా జెట్‌విమానాలు ఉత్తర వియత్నామ్‌కు తరలించబడ్డాయని నిన్న దక్షిణ వియత్నామ్ ప్రధాని చెప్పినట్లు వియత్నామ్ వార్తా సంస్థ నేడిక్కడ వెల్లడించింది

ఉత్తర దక్షిణ వియత్నామ్‌ల సరిహద్దు రేఖపై ఉత్తర వియత్నామ్ సైనిక కేంద్రీకరణ జరుపుతూందని దక్షిణ వియత్నామ్ కీలుబొమ్మ ప్రభుత్వ ప్రధాని ఆరోపించారు

అమెరికా రక్షణ విమాన దళాధికారులతో చర్చలు జరపానని దక్షిణ వియత్నామ్ సీమను అతిక్రమించేలోపునే 90 శాతం విమాన దాడులను ఎదుర్కొ గలమనే నమ్మకం తనకు చర్చల అనంతరం కల్గిందని ద వియత్నాం ప్రధాని ఖాన్ అన్నారు

పాకిస్తాన్ ‘ద్విపాత్రాభినయం’

కరాచీ ఆగస్టు 8

ఉత్తర వియత్నామ్ సంక్షోభంలో పాకిస్తాన్ ప్రభుత్వం ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు ఇప్పుడు వెల్లడైంది.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమాన దాడులనుపాకిస్తాన్ ప్రభుత్వం సమర్థించినదని వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగ ప్రతినిధి ప్రకటించారు. ఈ ప్రకటనను పాకిస్తాన్ ప్రభుత్వం అధికారరీత్యా ఖండించలేదు

అయితే ఈ విషయంలో కొంతగ దగోళం జరిగి ఒకరకమైన అపోహ అమెరికా ప్రభుత్వానికి కలిగివుంటుందని నిజానికి ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడుల విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్దిష్ట వైఖరిని తీసుకోలేదని డాన్ పత్రిక ప్రపంచానికి సంజాయిషీ చెప్పుకొన్నది.

ఉత్తర వియత్నాం లేఖ బ్రిటన్‌కు అందలేదట!

లండన్ ఆగస్టు 8

రెచ్చగొట్టే విచ్ఛిన్నకర చర్యలను అమెరికా వెంటనే ఆపుచేసేటట్లుగా బ్రిటన్ తక్షణం సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ఉత్తర వియత్నాం పంపిన లేఖ ఇంకా తమకందలేదని బ్రిటిష విదేశాంగశాఖ అధికారులు నేడిక్కడ అన్నారు

దక్షిణ వియత్నాంలో అమెరికా జరుపుతున్న దురాక్రమణ యుద్ధాన్ని అరికట్టి 1954 జెనీవా ఒప్పందాన్ని అమలు జరిగేటట్లు చూడమని ఉత్తరవియత్నాం ఆ లేఖలో కోరిందని నవ చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

టోంకిన్ ఘటనల విచారణకై విజ్ఞప్తి

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు ఉ. వియత్నామ్ కోరిక

న్యూఢిల్లీ ఆగస్టు 8

టోంకిన్ సింధుశాఖలో జరిగిన ఘటనలపై విచారణ జరపవలసిందిగా అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు ఉత్తర వియత్నాం చేసిన విజ్ఞప్తి పుస్తేకాలూ అంతరార్థాలూ ఏమిటో విదేశాంగ శాఖ పరిశీలిస్తున్నట్లు తెలుస్తూంది

ఉత్తర వియత్నాం పంపిన ఈ విజ్ఞప్తి మీద అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ యొక్క భారతీయ అధ్యక్షుని వివేచన కోసం భారత ప్రభుత్వం వేచి వున్నదని తెలుస్తున్నది.

అస్సాం వరదలు తిరుగుముఖం

షిల్లాంగ్ ఆగస్టు 8

అస్సాంలోని తెరిపి ప్రాంతాల జిల్లాల పిడింటిలో 10 లక్షలకు పైగా ప్రజలు నివసిస్తున్న 22 500 చ మైళ్ళ ప్రదేశం వరదలతో దెబ్బతిన్నదని అధికార వార్తలు తెలుపుతున్నాయి

ఈ తెరిపి జిల్లాలలో బ్రహ్మపుత్ర దాని ఉపనదులూ వరలా వరచుకొని ఉన్నాయి ఆ నదులన్నీ పొంగి పంటలమీదవున్న చేలనన్నిటినీ ముంచివేశాయి

మనుష్య నష్టం జరిగినట్లు తెలియడంలేదు కాని పశునష్టం చాలఎక్కువగా వుందని తెలుస్తూంది

రాష్ట్ర ప్రభుత్వం సహాయ కార్యక్రమాలకై 4 లక్షలు కేటాయించింది. మంత్రులూ పెద్ద వుద్యోగులు వరద ప్రాంతాలలో పర్యటనలు సాగిస్తున్నారు వరదలవలన కలిగిన నష్టం ఇంకా అంచనా వేయలేము అంటున్నారు

అయితే గౌహతికి చేరుతున్న వార్తల్ని బట్టి వరదలు తగ్గుముఖంపట్టినట్లు తెలుస్తూంది.

బీహార్‌లో

బీహార్‌లోని సమస్తిపూర్ సబ్ డివిజన్ బడిగండక్ నది గండిపడి సమీపంలోవున్న ప్రభుత్వ వ్యవసాయక్షేత్రం అరడుగుల నీటిలో మునిగింది. ఇండ్లు షెడ్డులు ఖరీదయిన యంత్రాలు విజ్ఞానశాస్త్ర పరికరాలు అన్నీ నీటిలో మునిగివున్నాయి

కోసి కమలాబాలాన్ బడిగండక్ తిరోతి కారే, బాగ్మతి మొదలయిన నదులన్నీ పొంగి దర్భాంగా జిల్లాలో 500 చదరపు మైళ్ళ మేర నీట మునిగింది. 150 గ్రామాలు నష్టపడ్డాయి మొక్కజొన్న సజ్జ పైరులు ధ్వంసమైనాయి

ముజఫర్‌పూర్ ప్రాంతంలోని ఒక గ్రామములో ఒక వ్యక్తి వరదల్లో మరణించాడని వార్త

కేరళలో

ఎర్నాకుళంజిల్లాలోని తూర్పు ప్రాంతపు తాలూకాలలో విశాల ప్రదేశాలు పెరియార్ నది వరదలతో మునిగి పోయాయి.

అల్వాయి నగరంలో చాలా ప్రాంతాలు నాల్గయిదడుగుల వరద నీట మునిగివున్నాయి రాకపోకలు రహదారి యావత్తూ పడవలమీదనే జరుగుతూంది.

ఎర్నాకుళం - మున్నార్ రోడ్డుమీద పలుచోట్ల గుట్టలు మిట్టలు జారిపడి రహదారిబంద్ అయింది

మున్నార్‌కు 20 మైళ్ళ దిగువన ఒక వంతెన వరదలలో కొట్టుకుపోయింది.

కావేరీనదిలో నలుగురి మరణం

మరి పద్నాలుగు మంది పత్తా లేదు

సేలమ్ ఆగస్టు 8

నిన్న సేలం జిల్లాలోని మోహనూర్ వద్ద కావేరీనదిలో ఒకపడవ తల్లక్రిందులై నలుగురు మరణించారు మరి 14 మంది పత్తా తెలియడంలేదు

46 మందిగల ఆ పడవ త్రిచి జిల్లాలోని వంగల్‌నుంచి సేలం జిల్లాలోని మోహనూర్‌లో తీర్థానికి యాత్రికులను తెస్తూంది. మోహనూర్ వద్దకు వచ్చేక పెద సుడిగాలిలో చిక్కుకొని పడవ బోల్తాపడింది. 28 మంది ఈదుకొని గట్టు చేరారు

ఈవేళ నలుగురు స్త్రీల శవాలు దొరికాయి ఇంకా పద్నాలుగు మంది జాడ తెలియడంలేదు

కెన్యాలోని విదేశీయులు నిజాయితీతో పనిచేస్తే హర్షిస్తామని

ప్రభుత్వ వార్తాసంస్థ ప్రకటన

నైరోబి ఆగస్టు 8

కెన్యా శ్రేయస్సుకు విదేశీయులు నిజాయితీగా పనిచేసి తమ సహకారం పూర్తిగా కొనసాగించితే హర్షించుతామని విదేశీయులకు హామియిస్తూ కెన్యా ప్రభుత్వ వార్తాసంస్థ నేడు ప్రకటించింది

కెన్యానుండి నలుగురు బ్రిటిష్ వారిని యీ వారంలో బహిష్కరించిన దానిపై విదేశాలలోనూ స్వదేశంలోనూ పత్రికల్లో వచ్చిన వ్యాఖ్యానాలపై ఆ వార్తాసంస్థ వ్యాఖ్యానిస్తూ యీ విషయం తెలియజేసింది

ప్రపంచంలోని ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా ఒకే విధంగా కెన్యాలో వర్ణసామరస్యసమాజం స్థాపించడమే ప్రభుత్వలక్ష్యమని అనేక సార్లు తెలియజేయబడిందనీ కెన్యా దేశం ఎన్నో విశ్వాసంతోనూ కెన్యా అభివృద్ధికి నిజాయితీతో పనిచేసేవారి కృషిని సహకారాన్ని గౌరవిస్తామనీ అభినందిస్తామనీ హామీ యిచ్చినట్లూ ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

రిక్షాపుల్లర్స్ కోఆపరేటివ్ సొసైటీ

భీమవరం, ఆగస్టు 4

భీమవరం సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎం జె డేవిడ్ పర్యవేక్షణ క్రింద భీమవరంలోని జిల్లా సహకార విద్యా ప్రచారక్ శ్రీ సి వి. అరవాలు, స్థానికంగా రిక్షాత్రొక్కుకుని జీవించేవారికి సహాయం చేయదగు ఒక రిక్షా పుల్లర్స్ కోఆపరేటివ్ సొసైటీని స్థాపించడానికి కావలసిన ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు ఈ సంఘమునకు శ్రీ దివ్వి వెంకటరెడ్డి నాయుడు చీఫ్ ప్రమోటర్‌గా నియమితులయినారు. నెలరోజులలో సంఘం తన పనిని ప్రారంభించగలదని శ్రీ అరవాలు తెలియజేశారు

రిక్షాతొక్కి జీవించేవారు చాల దుర్భర స్థితిలో వున్నారని వారికి సహాయంచేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యీ సంఘాలు స్థాపించి ఒక్కొక్క సంఘానికి 37 వేల రూపాయలు సహాయంగాను అప్పుగాను యివ్వ నిర్ణయించి దని నాలవ పంచవర్ష ప్రణాళికాంతానికి దేశంలోని రిక్షా డ్రైవర్లందరు సహకార సంఘాలలో చేరాలని ప్రభుత్వ సంకల్పమని కూడ శ్రీ అరవాలు తెలియజేశారు. (వి వి)

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ ఆగస్టు 10

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగు డైరెక్టరు నేడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి ది 7-8-64న కొనుగోలుచేయబడిన టోకుధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు, లేక 220½ పౌనులు):

ధాన్యం

(75 కిలో గ్రాములకు)

నంబర్లు:	విజయవాడ	రు 46 00	34 50
"	కాకినాడ	—	—
"	చిత్తూరు	53 33	40 00
అక్కుళ్లు:	విజయవాడ	41 00	30 75
"	తాడేపల్లిగూడెం	41 33	31 00
"	కాకినాడ	41 40	31 12
"	ఆముదాలవలస	43 33	32 75
సన్నకృష్ణకాటుకలు:	తాడేపల్లిగూడెం	44 67	33 50
సన్నాలు:	ఆముదాలవలస	45 00	33 75
మొలకొలుకులు:	నెల్లూరు	—	

మిల్లు బియ్యం

నంబర్లు:	విజయవాడ	రు 69 00
"	కాకినాడ	69 00
అక్కుళ్లు	విజయవాడ	64 00
"	తాడేపల్లిగూడెం	64 00
"	కాకినాడ	64 00
"	ఆముదాలవలస	64 00
సన్నకృష్ణ కాటుకలు:	తాడేపల్లిగూడెం:	68 00
నంబర్లు	చిత్తూరు	—
సన్నాలు:	ఆముదాలవలస	89 00
మొలకొలుకులు:	నెల్లూరు	77 00

వేరుశనగ

కాయలు	విజయవాడ	81 00
"	నంద్యాల	93 75
"	ఆదోని	—
"	విజయనగరం	—
పప్పు	విజయవాడ	125 00
"	నంద్యాల	122 00
"	ఆదోని	—
"	విజయనగరం	—
నూనె	విజయవాడ	200 00
"	నంద్యాల	240 00
"	ఆదోని	—
"	విజయనగరం	—

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 78 75
"	గుంటూరు	81 00
"	ఆముదాలవలస	79 57
మినుములు:	విజయవాడ	69 50
"	గుంటూరు	70 00
"	ఆముదాలవలస	63 44
పెసలు:	విజయవాడ	86 00
"	గుంటూరు	67 00
"	ఆముదాలవలస	81 72
శనగలు:	విజయవాడ	78 00

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	56 00
నంద్యాల:	పచ్చవి	52 25

బెల్లం

అనకాపల్లి:	మొదటిరకం	100 00
"	మూడవరకం	75 00
చిత్తూరు	మొదటిరకం	80 33
"	మూడవరకం	63 00

జీడిపప్పు

వేటపాలెం:	అమెరికన్‌రకం	రు 700 00
"	దేశవాళి	659 00
"	బద్దలు	582 00
"	ముక్కలు	491 00

మిర్చి

జి2 ఒకటవ రకం గుంటూరు	165 00
జి రెండు 2వ రకం	159 00
జి2 చర్ల రకం	"

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	600 00	610 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి
విజయవాడ	170 00	220 00
రాజమండ్రి	150 00	200 00
పాలకొల్లు	150 00	200 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 145 00
"	కాస్పుడు	153 00
"	దుంపలు	126 00
కడపలో	కొమ్ములు	143 00
"	దుంపలు	—

జనపనార

విజయనగరం:	మొదటిరకం	66 98
	రెండవరకం	61 62
	మూడవరకం	58 28
ఆముదాలవలస	మొదటిరకం	60 00
	రెండవరకం	58 00
	మూడవరకం	54 8

సైప్రస్‌పై టర్కీ దండయాత్ర

పెద్ద ఎత్తున విమాన దాడులు: యుద్ధ నౌకల మోహరింపు

నికోసియా ఆగస్టు 9

పశ్చిమ రాజ్యాల సైనిక కూటమిలో భాగస్వామియైన టర్కీ అలీన రాజ్యమైన సైప్రస్‌పై అప్రకటిత యుద్ధం ప్రారంభించింది.

టర్కీ యుద్ధ విమానాలు నిన్న ఈవేళకూడా సైప్రస్‌పై అగ్నివర్షం కురిపించాయి. టర్కీ యుద్ధ నౌకలు సైప్రస్ తీరప్రాంత సమీపంలో మోహరించి వున్నట్లు తాజా వార్తలు తెలుపుతున్నాయి.

సైప్రస్ కొన్ని విదేశాల సైనిక సహాయాన్ని అర్థించినట్టు నేడిక్కడ అధ్యక్ష కార్యాలయం నుంచి అధికారరీత్యా ప్రకటించారు.

సైప్రస్ సైనిక సహాయం అర్థించిన రాజ్యాలలో రష్యా, ఈజిప్టు, సిరియా దేశాలు కలవని ధ్రువపడని వార్తలు తెలుపుతున్నాయి.

నేడు సైప్రస్ రేడియో ప్రసారం చేసిన వార్త ప్రకారం వాయువ్య సైప్రస్ ప్రాంతంపై టర్కీ జెట్ విమానాలు దాడులు చేస్తున్నాయని టర్కీకి చెందిన రెండు డిస్ట్రాయర్లు సైప్రస్ తీరానికి 4 మైళ్ళ దూరంలో మోహరించి వున్నవని తెలుస్తున్నది.

వాయువ్య సైప్రస్‌లోని సైనిక స్థావరాలపై తమ యుద్ధ విమానాలు నేడు అగ్నివర్షం కురిపించిన మాటనిజమేనని అంకారాలో టర్కీ ప్రభుత్వ ప్రతినిధి అధికారరీత్యా ధ్రువపర్చారు.

నిన్న జరిగిన విమానదాడులలో సైప్రస్ బలాలు నేలకూల్చిన విమానం ఉత్తర అట్లాంటిక్ కూటమికి చెందిన 112 వ ఫైటర్ దళానికి సంబంధించిన విమానమని నేడు తేలింది.

సైప్రస్ గ్రామాలలోని అమాయక ప్రజలపై టర్కీ విమానాలు అమానుషంగా అగ్నివర్షం కురిపించి, విపరీతమైన జన నష్టం కల్పిస్తున్నవని సైప్రస్ రేడియో తెలుపుతున్నది.

మా దేశంపై దండెత్తడానికి టర్కీ సిద్ధంగావున్న పరిస్థితిలో మేము విదేశాల సైనిక సహాయం అర్థించవలసి వచ్చిందని సైప్రస్ అధ్యక్ష కార్యాలయం ప్రతినిధి వివరించారు.

టర్కీకి చెందిన ఆరు యుద్ధనౌకలు సైప్రస్ తీరానికి 20 మైళ్ళ దూరంలో మోహరించి వున్నవని ఆయన పేర్కొన్నారు.

ఏఏ దేశాల నుంచి సైనిక సహాయం అర్థించినదీ తెలపడానికి ఆయన నిరాకరించారు. సోవియట్, ఈజిప్టు, సిరియా దేశాల నుంచి సైనిక సహాయాన్ని సైప్రస్ అర్థించినట్టు బయలుదేరిన వదంతి నిజమా? అని విలేకరులు ప్రశ్నించగా అతను ఆ వదంతిపై ఎట్టివ్యాఖ్యానం చేయ నిరాకరించారు.

ప్రెసిడెంటు మకారియోస్ అధ్యక్షతన సైప్రస్ మంత్రివర్గం గత రాత్రంతా సమావేశమవుతూనే వచ్చిందని సైప్రస్ రేడియో ప్రకటించింది.

కేరళలో తిరిగి 28 న అసమ్మతి ప్రదర్శనలు

ఐక్య కార్మిక సంఘటన సదస్సు నిర్ణయం

ఎర్నాకుళం ఆగస్టు 9

ఐక్య కార్మిక సంఘటన కమిటీ ఆధ్వర్యంలో 81 కార్మిక సంఘాల ప్రతినిధులతో ఈ రోజు సదస్సు జరిగింది. జీవితావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసికోవాలని జీవనవ్యయ సూచీని సవరించేందుకు ప్రత్యేక కమిటీని నియమించాలని డిమాండు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రికి, కార్మిక మంత్రికి మెమొరాండం సమర్పించాలని సదస్సు నిర్ణయించింది.

సమర్పించనున్న మెమొరాండంను బలపరుస్తూ ఆగస్టు 28 న ప్రదర్శనలను జరపవలసినదిగా వివిధ కార్మిక సంఘాలకు కార్మిక ఐక్యసంఘటన కమిటీ విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ ఉత్తర్వులకు ఢిల్లీలోనే గతిలేని వైనం

న్యూఢిల్లీ ఆగస్టు 9

కొన్ని జీవితావసర వస్తువులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు రాజధాని ఢిల్లీలోనే అమలు జరగడంలేదని ప్రధాని లాల్‌బహాదూర్‌శాస్త్రి నిన్న పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఆకస్మికంగా మార్కెట్‌లోకి వెళ్ళి ధరవరలను తనిఖీచేసిన అధికారులే యిది ప్రత్యక్షంగా చూచారు.

దుకాణదారులు తాము అమ్మే సరుకులకు ఓచరు యివ్వ నిరాకరిస్తున్నారు. ఓచరు కావాలంటే అదనంగా డబ్బు అడుగుతున్నారు.

ఇండోర్‌లో అరెస్టులు

ఇండోర్ ఆగస్టు 9

అధిక ధరలకు నిరసనగా ఆగస్టు 12 వ తేదీన ఇండోర్ బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంలో నేడు ఎనమండుగురు సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యకర్తల్ని అరెస్టు చేశారు.

స్థానిక పార్టీ యూనిట్ కార్యదర్శి, 5 గురు కార్యవర్గ సభ్యులు అరెస్టయిన వారిలోవున్నారు.

నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ దివాకర్‌నుకూడా రక్షణచట్టం క్రింద అరెస్టు చేశారు.

సోషలిస్టు కార్యకర్తలలో 8 మందిని రక్షణ చట్టం క్రింద అరెస్టు చేశారు.

కరపత్రాలు పంచుతున్నారని యిద్దరిని 144వ సెక్షన్ను ధిక్కరించి ఆగస్టు 12న దుకాణాలు మూసి వేయమని నినాదాలు యిస్తూ ప్లేకార్డులు చేతబట్టి జంతా చౌక్‌వద్ద ప్రదర్శన జరిపారని ముగురినీ అరెస్టు చేశారు.

ఇండోర్ బంద్ ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి 144వ సెక్షన్ను ధిక్కరించదలచి 9 10 11 తేదీలలో విరివిగా ప్రచారం చేయమని సభలు ప్రదర్శనలు జరపమని ఇండోర్‌పట్టణ సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యవర్గం పార్టీ కార్యకర్తలకు పిలుపు యిచ్చింది.

హోమీదాజీ ప్రభృతుల నిరాహారదీక్ష విరమణ

ఆహారధాన్యాలధరల పెరుగుదలకు నిరసనగా నిరాహారదీక్ష సాగిస్తున్నందుకు రక్షణచట్టంక్రింద అరెస్టు కాబడిన కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు హోమీదాజీ మరో నలుగురు నేడు తమ దీక్షను ఇండోర్ జైల్లో విరమించారు.

ఆగస్టు 8 న "ఇండోర్ బంద్" కు యిచ్చిన పిలుపు సందర్భంలో హోమీదాజీతో పాటు అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తల్ని అరెస్టు చేసి జైళ్ళలో పెట్టారు.

రతలంలో అరెస్టులు

భోపాల్‌లో సమీపానగల పారిశ్రామిక పట్టణం రతలంలోని దుకాణాలలో నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారని 6 గురు సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్తల్ని పోలీసులు అరెస్టుచేశారు.

ఆగస్టు 22వ తేదీ వరకు పట్టణంలో 144వ సెక్షన్ ప్రకటించారు.

నగరంలో ఈ రోజు ఎటువంటి ఘటనలు జరగలేదు. అయితే 144 సెక్షన్ ఉల్లంఘించారని 7 గురిని అరెస్టు చేశారు. వారిని ప్రత్యేక కోర్టుముందు హాజరుపరిచారు.

దక్షిణ కొరియాలో ప్రభుత్వం తెస్తున్న పత్రికా నిబంధనల బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనకు దేశంలోని పాత్రికేయులు సన్నద్ధమవుతున్నారు.

యుద్ధానికి దక్షిణ వియత్నాం సన్నద్ధత

సైగాన్‌లో 'విమానదాడుల' తర్ఫీదు

సైగాన్ ఆగస్టు 9

ఉత్తర వియత్నాంపై యుద్ధానికి దక్షిణవియత్నాం సన్నద్ధమవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి

అమెరికా కీలుబొమ్మ మేజర్ జనరల్ ఎన్‌గుయెన్ ఖాన్ ప్రభుత్వం దక్షిణ వియత్నాంలో అవాంతర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించి ఉత్తర వియత్నాం సరిహద్దులలో పెద్ద ఎత్తున సైనిక బలాలను సమీకరిస్తున్నది

సైగాన్‌లో ఈ వేళ విమాన దాడుల హెచ్చరిక చేస్తూ సైరన్‌లను చర్చిలగంటలను అదేపనిగా మోగించడం ద్వారా పౌరులకు తర్ఫీదు ఇవ్వడం ప్రారంభించారు. ఈ విధంగా పౌరుల మనస్సులలో యుద్ధం ప్రారంభమైనదన్న భావాన్ని చొప్పిస్తున్నారు.

అక్టోబరు మొదటి వారంలో ఇక్కడ జరిగే తటస్థరాజ్యాల సభ అణ్వస్త్రాల నిషేధం సమగ్ర నిరాయుధీకరణ సైనిక ఒప్పందాలు విదేశ సైనిక స్థావరాల సమస్యలను చర్చిస్తుందని మధ్య ఆసియా వార్తా సంస్థ నిన్న యిక్కడ ప్రకటించింది.

ఐరాస ప్రణాళిక సవరణ వలస విధానం జాతివివక్ష అంతర్జాతీయ విధానాల పరిష్కారంలో ఐరాస పాత్ర మొదలయిన సమస్యలు కూడా యీ సమావేశంలో చర్చకువస్తాయి

చిలీ రాజకీయాలలో తీవ్ర పరిణామాలు

త్వరలో సంభవమని అభిజ్ఞవర్గాల అంచనా

శాంతియాగో ఆగస్టు 9

చిలీలో సెప్టెంబరు 4 వ తేదీన అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికల ఫలితానికి పెద్ద రాజకీయ ప్రాధాన్యం వుంటుందని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

చిలీ కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటుతో పోటీ చేస్తున్న అభ్యుదయవాది సెనేటర్ సాల్వడార్ అలెండీ అధ్యక్ష పదవికి ఎన్నికైతే చిలీ రాజకీయాలు పూర్తిగా మారిపోతాయని లాటిన్ అమెరికాలో రెండవ సోషలిస్టు దేశంగా చిలీ మారిపోవచ్చుననికూడా ఇక్కడి రాజకీయ పరిశీలకులు అంటున్నారు

చిలీ రాజకీయ రంగంలో ఇటీవల కాలంలో మితవాద పక్షాలకు స్థానంలేకుండా పోయిందని కూడా వారు వ్యాఖ్యానిస్తున్నారు. చిలీలో మొత్తం ఓటర్లసంఖ్య ముప్పయి లక్షలమంది ఇందులో సగానికిపైగా స్త్రీ ఓటర్లు వున్నారు

ఫిలడెల్ఫియాలో దొరికిన నీగ్రో శవం

చేనీ అనే నీగ్రో కార్యకర్తదేనని ధృవీకరణ

ఫిలడెల్ఫియా ఆగస్టు 9

ఇక్కడకు సమీపంలోవున్న ఒకగ్రామంలో మొన్న మంగళవారంనాడు అపరాధ పరిశోధన శాఖకు లభించిన 3 మృతదేహాల్లోను మూడవది నీగ్రో పౌరహక్కుల ఉద్యమ కార్యకర్త చేనీ అనే అతనిదేనని నిన్న నిర్ధారణయింది.

చేనీ నీగ్రోజాతీయుడు ఇతని వయస్సు 22 సంవత్సరాలు ఇతను మరోయిద్దరు శ్వేతజాతి కార్యకర్తలతో కలిసి దక్షిణాదిరాష్ట్రాల్లో నీగ్రో ఓటర్లను చేర్పించే ఉద్యమ సందర్భంగా గత జూన్‌లో యిక్కడకు వచ్చాడు. వారి ముగురినీ జాత్యహంకారులు హత్యచేశారు. జూన్ 21 వ తేదీ నుండి వీరి ఆచూకీ కోసం కేంద్ర అపరాధ పరిశోధకశాఖ ప్రయత్నిస్తూ వుంది.

చేనీ శవాన్ని పరీక్షించిన డాక్టర్ స్పెయిన్ ఈ క్రింది విధంగా చెప్పారు

శవ పరీక్షలు చేయడంలో నాకు 20 సంవత్సరాల అనుభవం వుంది. ఇంత ఘోరంగా విరిగిపోయిన శరీరపు ఎముకలను నేనెన్నడూ చూడలేదు. ఇనుప చువ్వవంటి మొండిసాధనంతోనో యినుప గొలుసుతోనో అతణ్ణి చితకబాది వుంటారు. ఆ దెబ్బలతోనే అతను చచ్చిపోయాడో లేక తుపాకి కాల్పుల వల్లనో చెప్పడంకష్టం అన్నారు. చేనిని మూడుసార్లు తుపాకితో కాల్చిన గుర్తులు కనిపించాయి

చేనీవెంట వుండిన మిగతా యిద్దరు శ్వేత జాతివారిని హంతకులు ఒక్కొక్కసారి మాత్రమే గుండెల్లో కాల్చిచంపివేశారు.

భారతదేశంలో క్రొత్త "ధనిక రైతువర్గం" సృష్టి

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టరు రావు వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 9

భారతదేశంలోవ్యాపార గుణగణాలు కలిగిన 'ధనికరైతుల వర్గ'మొకటి అభివృద్ధి చెందుతుందని ప్లానింగ్‌కమిషన్ సభ్యుడు డాక్టరు వి.కె.ఆర్. రావు నేడిక్కడ వెల్లడించారు

ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలను పొందుతున్న ఈ వ్యవసాయదారులను తరచుగా 'అభ్యుదయ కర్షకుల'ని పిలవటం కూడా జరుగుతుందని భారతీయవిశ్వవిద్యాలయాల వాణిజ్యాధిపతుల సదస్సులో ప్రసంగిస్తూ డాక్టరు రావు అన్నారు

ఎరువుల వాడకంతో అధికవ్యవసాయోత్పత్తిని సాధిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో నిల్వ చేస్తూ వ్యాపార వర్గంగా ఈ వ్యవసాయదారుల వర్గం మారుతుందని, ఈ వర్గం సమర్థవంతమైనదని ఆయన అన్నారు.

వచ్చే సంవత్సరాలలో ఈ వర్గంవారు లక్షల సంఖ్యలో అభివృద్ధి చెందుతారని డా॥ రావు అన్నారు.

గుంటూరు జిల్లా యువజన మహాసభ

ఈ నెల 19 20 తేదీలలో సత్తెనపల్లిలో జరపడానికి సన్నాహాలు

గుంటూరు ఆగస్టు 8

గుంటూరు జిల్లా యువజన సంఘ మహాసభలు ఈ నెల 19 20 తేదీలలో సత్తెనపల్లిలో జరపడానికి గుంటూరు జిల్లా యువజన సంఘ కార్యవర్గ సమావేశం నిర్ణయించింది

జిల్లా కార్యవర్గం ఈనెల 2 తేదీన జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ యస్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన గుంటూరులో సమావేశమై ఈ నిర్ణయం చేసింది

ఈ నిర్ణయానుసారం సత్తెనపల్లిలో యువజన కార్యకర్తలు ఈ నెల 6వ తేదీన సమావేశమై మహాసభ నిర్వహణకు ఈ క్రింది వారితో ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నారు.

ఆహ్వాన సంఘం

అధ్యక్షులు డాక్టరు ఆర్ హనిమిరెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ అన్నే నారాయణరావు (అడ్వొకేటు) కార్యదర్శి శ్రీ దర్శి పానకాలరావు సహాయ కార్యదర్శి శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు సభ్యులుగా శ్రీయుతులు టి హనుమంతరావు షేక్ బికారీ సాహెబ్ కాసుల తిరుపతయ్య వై అంకమ్మచౌదరి (యం ఎ ఎల్ ఎల్ బి అడ్వొకేట్) యు నరసయ్య డి. కృష్ణారావు, ముప్పాళ్ళ భాస్కరరావు డా॥ కాట్రగడ్డ వెంకట నారాయణ కట్టా ఆంజనేయులు (పంచాయతీ అధ్యక్షులు (చిన మక్కెన) యస్ కోటేశ్వరరావు భూమాటి బలవంతరావు (పంచాయతీ అధ్యక్షులు హుస్సేనగరం) కొర్నెపాటి వెంకటేశ్వర్లు వి వీరరాఘవులు కె రామకృష్ణమూర్తి మంచాల నరసింహారావుగార్లను ఎన్నుకున్నారు.

మహాసభ సన్నాహక కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి

మహాసభలకు ప్రఖ్యాత సినీనటులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వీరమాచనేని విమలాదేవి శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి వి. నారాయణరావుగార్లను ఆహ్వానించారు.

బ్లాక్ మార్కెట్ ధరలకు ప్రభుత్వ ఆమోదముద్ర

విజయవాడ సభలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి నిరసన

విజయవాడ ఆగస్టు 9

బ్లాక్‌మార్కెట్ రేట్లకే ప్రభుత్వం తన ఆమోదముద్ర వేసి నిల్వవ్యాపారస్తులను భూస్వాములను సంతృప్తిపరచడానికే పూనుకున్నది తప్పితే అధిక ధరలతో ఆహారధాన్యాల కొరతతో బాధపడుతున్న ప్రజలకు న్యాయం చేకూర్చడానికి సంసిద్ధంకావడంలేదనీ అందుచే ప్రజాపీడకులకులొంగిపోతున్న ప్రభుత్వంపై ప్రజలు ఆందోళన చేయకమానరనీ ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడిక్కడ హెచ్చరించారు. ఈ ఆందోళనను తుపాకులతో అణచడం అసంభవమనీ అందుచేత ఆహారధాన్యాల నిల్వలను బైటకు తీయించి చౌకగా సరఫరా చేయాలని ఆయన హెచ్చరించారు

ప్రజలలో కమ్యూనిస్టుపార్టీ అసంతృప్తిని సృష్టించుతున్నట్టు కాంగ్రెసు మంత్రులు చెబుతున్నారు మరి చౌకడిపోలవద్ద అరమైలు పొడవున క్యూలను ఎవరు సృష్టించుచున్నారు? అని శ్రీ రాజశేఖరరెడ్డి ప్రశ్నించారు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు ననుసరించి రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న నిరసన ప్రదర్శనలో భాగంగా అన్సారీ పార్కులో జరిగిన ఈ సభకు స్థానిక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బెల్లపు శ్రీరాములు అధ్యక్షత వహించారు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావుగారు పట్టణంలో ఆహార పరిస్థితిని వివరించి శ్రీ రాజశేఖరరెడ్డి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు గార్లను వేదికపైకి ఆహ్వానించారు.

శ్రీ రాజశేఖరరెడ్డి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"దేశంలోని అన్ని రాష్ట్రాలలో అన్ని పట్టణాలలో గ్రామాలలో మిగులు తరుగు ప్రాంతాలనే తేడాలేకుండా సమానంగా ఈనాడు ఆహార సమస్య క్లిష్టంగా తయారైంది తిండి గింజలకు విపరీతంగా ధరలు తరుగు సంభవించింది బహుశా కాంగ్రెస్‌వారు చెప్పే సోషలిజంలో ఏ ఇతర సమానత్వం సిద్ధించకపోయినా ఆహార కరువులో మాత్రం సమానత్వం ఏర్పడింది

అనంతపురంవంటి వర్షాభావం ఉన్న ప్రాంతాలలో అంటే, తరుగు ఏర్పడిందనుకోవచ్చు పుష్కలంగా పంటపండే ప్రాంతాలలో తిండి గింజలకు కటకట ఏర్పడిందంటే అది ప్రకృతి వైపరీత్యాలవల్ల ఏర్పడిందికాదు

ఈ ఏడు దేశమంతటా ఒకే ఒక సమస్య పీడించుతోంది అది కిలో బియ్యం ఏవిధం దొరకుతాయన్న సమస్య చౌక డిపోలవద్ద 3 మైలు క్యూలు ఏర్పడుతున్నాయి - గంటల తరబడినిలుచుని స్త్రీలు పిల్లలు నిలబడి అయిపోయాయి వెళ్ళిపోండి అని అంటే ఎక్కువ మంది రిక్తహస్తాలతో వెళ్లిపోతున్నారు.

ఈ ఏడు పంట ఎక్కువ పండింది. గత రెండు మూడేళ్ళకంటే తక్కువ ఏమీ పండలేదు మరి ఎందుకో ఇప్పుడే క్లిష్ట పరిస్థితి ఏర్పడినట్లు? అసలు ఈ ఆహార సమస్య గత 16 సంవత్సరాలుగా వెంటాడుతూనే ఉన్న సమస్య ప్రతి సంవత్సరం రు 100 కోట్లు ఖర్చుపెట్టి విదేశాలనుండి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోకపోతే మనదేశం ఈ సమస్యనుంచి బైట పడలేక పోతున్నది అంటే దాదాపు 1600 కోట్లకు పైగా మనం ఆహార ధాన్యాలకు ఇతరదేశాలకు ధారపోశామన్నమాట.

ఈ దుస్థితికి హేతువేమిటి?

ఇటువంటి దుస్థితి ఎందుకు ఏర్పడింది? మన దేశంలో వ్యవసాయం చేసేవాళ్ళ కొరతా? నూటికి 80 మంది వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. భూమి కొరత ఉందా? సాగుకు లాయకు అయిన భూమి కావలసినంత ఉంది కాని ఆహారం తగినంత ఉత్పత్తి కావటం లేదు. అందుచేత ఈ ఆహార సమస్య ఈనాడు ఏర్పడిన సమస్యకాదు. ఈ జబ్బు దీర్ఘకాలమైన వ్యాధియే అందుచేత దీనికి శాశ్వత నివారణోపాయం కావటం దే ఆహార దిగుమతులతో ఈ సమస్య పరిష్కారం అవదు దేశంలో తగినంత ఆహారోత్పత్తి పెంచడం ఒక్కటే మార్గం. ఆ దుక్కి రైతుకు భూమిమీద హక్కు యివ్వాలనీ గైరుహాజరు భూస్వామ్య విధానాన్ని రద్దు చేయాలనీ ఆ విధంగా భూసంస్కరణలను అమలు జరపాలనీ కమ్యూనిస్టుపార్టీ చెప్పింది కాని సక్రమమైన భూసంస్కరణలను అమలు జరిపి భూమి సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిష్కరించలేదు. దున్నేవానికే భూమిమీద హక్కు యివ్వకుండా ఎన్ని కబుర్లు చెప్పినా ఏమీ లాభంలేదు "అధికోత్పత్తి చేయండి" అని ఇంగ్లీషులో పోస్టర్లు వ్రాస్తే ఇంగ్లీషురాని రైతులు అది చదువుకొని అధికోత్పత్తి చేయరు

ధాన్యం నిల్వలు లేవా?

ఈనాడు మార్కెట్లో బియ్యం లేకుండా పోయినవి. అయితే నిల్వలు వ్యాపారస్థులవద్ద లేవా? గ్రామాలలో భూస్వాములవద్ద లేవా? ఈ విషయం ప్రభుత్వానికి తెలియదా? ధాన్యం నిల్వలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవటం ప్రభుత్వానికి కష్టముకాదు. అయినప్పటికీ ప్రభుత్వం ధాన్యం నిల్వలని బయట పెట్టించడానికి ప్రయత్నించడంలేదు తన అధికారాన్ని వినియోగించడంలేదు

పైపెచ్చు టోకు వ్యాపారస్తులను సంతృప్తి పరచడానికి ప్రభుత్వం ఇప్పుడు హెచ్చుధరలనునిర్ణయించింది. బ్లాక్ మార్కెట్‌ను జయించామని చెబుతుండవచ్చు బ్లాకుమార్కెట్ ధరలను గుర్తించి ఆమోదముద్ర వేస్తే ఇక బ్లాకుమార్కెట్ వేరే ఎక్కడ ఉంటుంది? ఈ విధంగా ప్రభుత్వం వ్యాపార వర్గాలను సంతృప్తి పరచి, ధరల సమస్యను పరిష్కరించానని ఆత్మసంతృప్తి పడుతోంది

మార్కెట్లోకి సరుకురాలేదేమి?

ఈ హెచ్చు ధరలను ప్రకటించిన తర్వాత కూడా మార్కెట్లోకి సరకు రాలేదేమి? మరి కొంత కాలం దాస్తే మరికొంత ధర వస్తుందని వ్యాపారస్తులు ఎందుకు అనుకోరు? కిలో బియ్యం ధర 66 పైసలదాకా లోగడ వుండేది ఇప్పుడు 0-88 పైసలు చేశారు అందుచేత మరి కొంత కాలం దాస్తే మరి కొంత ధరలు పెరుగుతాయని నిల్వ వ్యాపారస్తులు భూస్వాములు అనుకుంటున్నారు

ఇది వెన్నెముకగల ప్రభుత్వం అని అందామా? ప్రజలపై సానుభూతి ఉన్న ప్రభుత్వంఅని అందామా? ఇది వ్యాపారస్తులకు, భూస్వాములకు లొంగిపోయిన ప్రభుత్వమే తప్ప వేరు ప్రభుత్వం కాదు నిల్వ వ్యాపారస్తులు భూస్వాములు ప్రభుత్వానికి లొంగకపోతుంటే అట్టి ప్రభుత్వాన్ని లొంగదీయడానికి ప్రజలు ప్రయత్నించక తప్పదని నేను స్పష్టం చేస్తున్నాను

ఇది మానవుడు సృష్టించిన కరువు. అందుచేత మానవుడు తన సంఘటిత శక్తితోనే పరిష్కరించక తప్పదు

నిల్వవ్యాపారానికి కారణం ఏమిటి?

ఈనాడు ధాన్యం సామాన్య రైతుదగ్గర లేదు భూస్వాములవద్ద ఉంది. నిల్వవ్యాపారస్తులవద్ద ఉంది నిల్వవ్యాపారస్తులు కోట్లకొలది రూపాయలుపెట్టి ఆహార ధాన్యాలను కొని నిల్వచేశారు దేశంలో మిగతా వ్యాపారం అంతాఒకయెత్తు ఆహారధాన్యాల వ్యాపారం ఒకయెత్తు దీనిని ప్రభుత్వమే నిర్వహించాలని కమ్యూనిస్టుపార్టీ చాలా కాలంగా చెబుతూంది పంటల తరుణంలో కళ్ళాలలో చౌకగాకొని ఆ తరువాత హెచ్చుధరలకు అమ్మి లాభాలను మధ్య దళారీలు కాజేయకుండా ప్రభుత్వమే సరియైనరేటు రైతుకు యిచ్చి ఆహారధాన్యాలుకొని నిల్వచేయాలని ఆ సరుకును తరువాత విడుదలచేసి ధరలు పెరగకుండా చేయాలని కమ్యూనిస్టుపార్టీ స్పష్టం చేస్తూంది కాని ఈ విధం చేయడానికి ప్రభుత్వంవద్ద డబ్బులేదని మంత్రులు అంటున్నారు

అయితే నిల్వ వ్యాపారస్తులకు కోట్లాది వ్యాపారం చేయడానికి డబ్బు ఎక్కడిది? బ్యాంకులనుండే ఈ డబ్బు వస్తుంది. లక్ష రూపాయల పెట్టుబడిపెట్టితే పది లక్షల రూపాయల వ్యాపారం చేయడానికి బ్యాంకులు డబ్బు యిస్తున్నాయి నిల్వ వ్యాపారస్తులకు లభించే డబ్బు బ్యాంకుల నుండి ప్రభుత్వానికి ఎందుకు లభించదు? ఇవ్వకపోతే బ్యాంకు యజమానులను ప్రభుత్వం ఇచ్చేటట్లు చేయలేదా? లేకపోతే బ్యాంకులను ప్రభుత్వమే ఎందుకు స్వాధీనపరచుకోకూడదు? బ్యాంకులు ప్రయివేటు యాజమాన్యం క్రింద ఉంటే అవి దేశ ఆర్థిక వ్యవస్థకు అరిష్టదాయకం అవుతాయని గత సంవత్సరం మహావిజ్ఞానోద్యమసందర్భంలో చెప్పాము ఆ అరిష్టం ఈనాడు మనం అనుభవించుచున్నాము.

ధాన్యం వ్యాపారానికి అప్పులు యివ్వవద్దని అన్నాము కాని ప్రభుత్వం వినలేదు మన దేశంలో దొంగ నిల్వలు ఏర్పడడానికి ప్రైవేటు యజమానుల చేతుల్లో ఈ బ్యాంకు ద్రవ్యం ఉండడమే కారణం 31 కోట్లు పెట్టుబడి పెట్టి 2 వేల కోట్లను వారు తమ చేతుల మీదుగా చలామణి చేస్తున్నారు ప్రభుత్వం తక్షణం ఈ బ్యాంకులను స్వాధీనం చేసుకొనడానికి ఏమీ అడ్డంకిలేదు కాని ప్రభుత్వం ఆ విధంగా చేయడం లేదు దానికి కారణంఏమిటి? దొంగ వ్యాపారస్తులపట్ల బడా వ్యాపారస్తులపట్ల ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరించుతూంది. వారిపై ఎట్టిచర్య తీసుకోడానికి సిద్ధంకావడం లేదు అందుకే ప్రజలకు కడుపునిండా తినడానికి ప్రభుత్వం ఆహార ధాన్యాలను అందించలేక పోతూంది.

వాస్తవం ఇలా ఉండగా ప్రజలలో అసంతృప్తిని కమ్యూనిస్టు పార్టీ రెచ్చగొడుతూందని ప్రభుత్వం అనడంలో అర్థం ఏమిటి? చౌక డిపోల దగ్గర 3 మైలు క్యూలను ఎవరు సృష్టించుచున్నారు కమ్యూనిస్టులా? అని ప్రభుత్వాన్ని నేను సూటిగా అడుగుతున్నాను ప్రజలు ఈనాడు అధిక ధరలతో ఆహార ధాన్యాల కొరతతో సతమతమవుతున్నారు. వారిలో అసంతృప్తి పెరిగిపోతూంది ప్రజలఅసంతృప్తి తుపాకిమందు లాంటిది అది ఇంకా ఎక్కువ అయితే భగ్గున మండవచ్చు ప్రభుత్వం ఈనాడు ఒక అగ్ని పర్వతంమీద కూచున్న విషయం మరచిపోయి వారి అసంతృప్తిని లాఠీలతో బాష్పవాయువుతో తుపాకులతో అణచి వేయడానికి పూనుకుంటే అంతకంటే తెలివితక్కువతనం వేరే ఏమీ ఉండదు.

కానిగుజరాత్‌పరిస్థితి చూస్తే ప్రభుత్వం ఇటువంటి తెలివితక్కువ విధానానికే సంసిద్ధమైనట్లు కనబడుతూంది ఇక్కడవలె గుజరాత్‌లోకమ్యూనిస్టుపార్టీఏమంతబలమైనపక్షంగాలేదు అక్కడ మహాగుజరాత్ జనతాపరిషత్తు యిచ్చిన పిలుపును అందుకొని బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిగాయి ఇవి ప్రజల ఆకలిమంటలకు చిహ్నం దీనిని తుపాకి కాల్పులతో అణచడం సాధ్యంకాదు అది ప్రభుత్వం గ్రహించడం మంచిది.

కమ్యూనిస్టుపార్టీ పిలుపు

ప్రభుత్వం ఒకవైపు దొంగ వ్యాపారస్తులకు భూస్వాములకు లొంగిపోతూ అందుకు నిరసన తెలుపుతున్న ప్రజలను అణచడానికి సంసిద్ధమవుతున్నప్పుడు ప్రజలు కదలి రంగంలోకి దిగక తప్పదు - ఆందోళన చేయక తప్పదు అందుకే ఈ నెల 24 29 తేదీల మధ్య దేశవ్యాపితంగా సత్యాగ్రహం చేయాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది ఈ సత్యాగ్రహం వల్ల ఏమౌతుంది? అని అడగవచ్చు ఇది ప్రజలలో ఉన్నఅసంతృప్తిని ప్రభుత్వానికి తెలిపే ప్రథమ హెచ్చరికగా తోడ్పడుతుంది. ఆరోజుల ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధాన్యాల మార్కెట్లవద్ద బ్యాంకుల వద్ద పికెటింగు జరుపుతాము ఇందుకు అరెస్టులు చేస్తారా? చేయండి లక్ష కాదు పదిలక్షల మంది అందుకు సంసిద్ధంగా ఉన్నారు

మీరు దొంగ వర్తకులను అరెస్టు చేయడానికి సిద్ధం కావడంలేదు మమ్మల్ని అరెస్టు చేస్తారా? చేయండి దాని పర్యవసానం ఏమిటో చూడవచ్చు

ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి పత్రికాధిపతులను ఢిల్లీలో సమావేశానికి పిలిచారు ఆహార ధాన్యాల సరఫరాకు ఏమి గ్యారంటీలు చేయదలచుకున్నదీ చెప్పలేదు. కాని ప్రజాందోళన కూడదని మాత్రం అన్నారు.

అంటే మీరు దొంగవర్తకులను అరికట్టరు బియ్యాన్ని తీసుకురారు ప్రజలను ఆకలితో మాడమంటారు కాని ఆందోళన మాత్రం చేయవద్దంటారు అంటే ప్రజలు తమ ఆహార సమస్యను తామే పరిష్కరించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నమాట ప్రభుత్వానికి చేతనైతే ఆహారాన్ని తీసుకువచ్చి అందించండి లేదా మేమే ఆహార నిల్వలను బైటకి తీసుకువస్తాము అని ప్రజలు చెప్పవలసిన స్థితి ఏర్పడిందన్నమాట అందుచేత ప్రజలు ఐక్యంగా నిర్భయంగా ముందుకువచ్చి ఆందోళన చేయవలసినదని విజ్ఞప్తిచేస్తున్నాను

ఈ ఆందోళనచేసే విషయంలో రాజకీయ భేదాలు అడ్డురానవసరంలేదు కాంగ్రెస్‌కు వోటువేసినవారని చెప్పితే కిలో 46 పైసలకు అమ్ముతారా? అందుచేత అన్నిపార్టీల వెనుక నున్న ప్రజలు ఈ ఆందోళనలో ఐక్యంగా పాల్గొని ప్రభుత్వంచే భూస్వాములవద్ద, నిల్వ వ్యాపారస్తులవద్ద నున్న నిల్వలను బైటకి తీయించుదాము. బ్యాంకులను జాతీయం చేసేటట్టు ఆహార సమస్య శాశ్వత పరిష్కారానికి సక్రమ భూసంస్కరణలు అమలు జరిపేటట్లు చేదాము

మన రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి మొన్న ధరలను ప్రకటించిన తరువాత మాట్లాడుతూ ఈ ధరలు వ్యాపారస్తులకు సంతృప్తి కలిగించాయని అన్నారు ఈ ధరలు ప్రజలకు ఏవిధంగా సంతృప్తి కలిగించాయో శ్రీ బలరామిరెడ్డి చెప్పక పోవడం యావన్మందీ గమనించవలసిన విషయం వ్యాపారస్తులను సంతృప్తి పరచడానికే ఈ ప్రభుత్వం ప్రజలను సంతృప్తి పరచడానికికాదని వేరే చెప్పనవసరంలేదు అందుచేత ప్రజలందరూ కలిసి ఈ ప్రభుత్వానికి తగు హెచ్చరిక చేయటం అవసరం" శ్రీ రాజశేఖర్ అన్నారు

శ్రీ విశ్వేశ్వరరావు ప్రసంగం

తరువాత శాసనసభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ విజయవాడ పట్టణానికి మూడు వేల బస్తాల బియ్యం కావలసి ఉంటే 500 బస్తాలను మాత్రం సరఫరా చేసి సరిపుచ్చుటానికి ప్రయత్నించటం దారుణమని అన్నారు

భారత దేశానికే ధాన్యాగారమయిన ఆంధ్ర దేశం, అందులోను కృష్ణాజిల్లాలోనే ఆహార ధాన్యాల పరిస్థితి ఇంతఘోరంగా ఉంటే మిగిలిన దేశంలో పరిస్థితి ఇంకా ఎంత దుర్భరంగా ఉందో తేలికగానే ఊహించవచ్చునని ఆయన అన్నారు

ధరలను అదుపులో పెట్టుతామని ఆహార ధాన్యాలను కొని నిల్వపోసి సరసమైన రేటుకు సరఫరా చేస్తామని కిలో 46 నయాపైసలకే ఏమ్ముతామని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఆ మేరకు తన వాగ్దానాలను నిలబెట్టుకుంది? అని శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నించారు

వ్యాపారస్తుల దగరకు మిల్లర్ల దగ్గరకు వెళ్ళి, బియ్యం ఇవ్వమని ప్రభుత్వం యాచించటమేగాని వారి దగర ఉన్న బియ్యాన్ని స్వాధీన పరచుకొని సరసమైన ధరకు సప్లయి చేయడానికి ఏచర్యనూ ప్రభుత్వం తీసుకోలేదని ఆయన విమర్శించారు, ఆహార ధాన్యాల ధరలు పెరగటానికి ప్రభుత్వ అసమర్థతే కారణమని ఆయన వక్కాణించారు

పంటకళ్ళాల్లోనే ధాన్యంకొని నిల్వచేసి ఈ తరుణంలో సరసమైన ధరకు సరఫరా చేయడానికి మాని తప్పుడు వాగ్దానాలతో ప్రజలను ప్రభుత్వం సంతృప్తిపరచ ప్రయత్నిస్తున్నదని, తిండిపెట్టలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే హక్కులేదని ఆయన అన్నారు

శ్రీ రాజగోపాలరావు ప్రసంగం

పిమ్మట విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ రాజగోపాలరావు ప్రసంగిస్తూ ఆహార ధాన్యాల కృత్రిమమైన కటకటకు ప్రజలు గురయ్యారని అన్నారు రెండు కిలోల బియ్యానికి ప్రజలు ఎన్ని అవస్థలు పడుతున్నారో ఎన్ని కష్టాలకు లోనవుతున్నారో ప్రభుత్వానికి పట్టినట్లు లేదని ఆయన విమర్శించారు.

ప్రజలమీద పడుతున్న భారాన్ని తగించేందుకు ప్రభుత్వం ప్రయత్నించటంపోయి భూస్వాములమీద వ్యాపారస్తులమీద కనికరం చూపుతున్నదని అన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

అందుచేత ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలే ఏకైక మార్గాన్ని చేపట్టాలి ప్రజలకు లాభకరమగు విధానాలను చేపట్టేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి అందుచేతనే ఆగస్టు 24 నుండి ఆహార ధాన్యాల గోడౌనుల వద్ద బ్యాంకులవద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద సత్యాగ్రహం జరపవలసిందిగా కమ్యూనిస్టుపార్టీ పిలుపునిచ్చింది మన న్యాయమైన కోర్కెలను సాధించాలన్న అన్నిపార్టీలవారు యావత్ ప్రజానీకం కదలి ఈసత్యాగ్రహంలో పాల్గొని దానిని జయప్రదం చేయాలి అని శ్రీ రాజగోపాలరావు ఉద్బోధించారు

ఉత్తర వియత్నాంపై అమెరికా జరిపిన దురాక్రమణను ఖండిస్తూ అహమ్మదాబాద్ బంద్ సందర్భంలో పోలీసు తుపాకి గుండ్లకు బలియైనవారికి సానుభూతిని వ్యక్తంచేస్తూ శ్రీ టి వెంకటేశ్వరరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

అధిక ధరల వ్యతిరేక ప్రదర్శనలు

(1 వ పేజీ తరువాయి)

యాజమాన్యాన అయిదు వందల మందితో ఆకలియాత్ర జరిగింది

ఈ ఊరేగింపు పట్టణంలోని ముఖ్యవీధుల గుండా అధిక ధరలను అరికటాలి చౌక డిపోలద్వారా బియ్యం సరఫరా చేయాలి ఆహార ధాన్య వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి మున్నగు నినాదాలు చేస్తూ జిల్లా కలెక్టరు బంగళాకు చేరింది చుట్టుప్రక్కల గ్రామాలనుంచి వచ్చిన కష్ట జీవులుకూడా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు

స్థానిక శాసన సభ్యులు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ సంకు అప్పారావు తాలూకా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నేతల పోతురాజు చేనేత కార్మిక నాయకుడు శ్రీ కడుపు రాములు తాలూకా వ్యవసాయ కార్మిక నాయకుడు శ్రీ కొండ్రు సుబ్బారావు బంగారు పనివారల నాయకుడు శ్రీ ఎస్ ఎస్ శేఖర్‌గార్లు జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎల్ శివరామ్‌గారిని కలుసుకొని మెమొరాండం సమర్పించారు

జిల్లాకు సరిపడిన ధాన్యం మిగిల్చి ఆ పైన మిగులు తేలిన ధాన్యాన్ని మాత్రమే ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయాలని నెలకు రు 100 ల లోపు ఆదాయం వచ్చే వారందరికి రేషన్ కార్డులపై బియ్యం సరఫరా చేయాలని కిలో 1 కి అర్ధరూపాయి చొప్పున చౌక డిపోలలో బియ్యం అమ్మించాలని ఇతర నిత్య జీవితావసర సరుకుల ధరలను కంట్రోల్ చేయాలని పట్టణంలోను గ్రామాలలోను చౌక డిపోలు పెట్టించాలని ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే సాగించాలని బ్యాంకులను జాతీయం చేయాలని ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని ఆ మెమొరాండంలో కోరారు

జిల్లా కలెక్టరు ప్రజా ప్రతినిధులు సమర్పించిన మెమొరాండానికి సమాధానమిస్తూ ఈ జిల్లాకు అవసరమైనంత ధాన్యాన్ని వుంచి మిగతా ధాన్యాన్ని మాత్రమే యితర ప్రాంతాలకు ఎగుమతి చేయనిస్తామని బియ్యంకోసం ఆందోళన పడవలసిన అవసరం లేదని చౌక డిపోలను ఎక్కువగా స్థాపించడానికి చర్యలు తీసుకోవలసిందిగా పై అధికారులకు వ్రాయగలనని ఏదైనా లోటు కన్పిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురమ్మని బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్మిన వారిపై తీవ్రచర్యలు తీసుకోగలమని హామీ ఇచ్చారు

4 వేల మందితో రాజమండ్రిలో నిరసన యాత్ర

రాజమండ్రి ఆగస్టు 9

రాష్ట్ర వ్యాపిత ప్రదర్శనలకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి యిచ్చిన పిలుపు ననుసరించి ఆహార సంక్షోభం ఎడల ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా 9 వ తేదీన రాజమండ్రిలో అన్ని ట్రేడ్ యూనియనులు బ్రహ్మాండమైన నిరసన ప్రదర్శనలు జరిపాయి ప్రదర్శనం ప్రధాన వీధి సాంతనూ కమ్ముకొని దాదాపు 3 గంటలు సాగింది. జట్లు, బండ్లు అల్యూమినియం, ట్రాన్స్ ప్రెస్ మునిసిపల్ రిక్షా కౌన్సిల్స్ పెట్టు మొదలైన అన్ని సంఘాలనుండి కార్మికులు తండోపతండాలుగా ఉదయం 8 గంటలు అయ్యేసరికి జట్లు లేబర్ యూనియన్ ఆఫీసుకు చేరుకున్నారు. అచటనుండి, "ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలి దొంగనిల్వలను స్వాధీనం చేసుకొని నిర్ణీత ధరలకు పంచాలి బియ్యం కిలో 46 నయా పైసలకు అమ్మించాలి బ్యాంకులను జాతీయం చేయాలి 500 జనాభాకు ఒక చౌక డిపో తెరవాలి." అనే ప్రధాన నినాదాలతో ఊరేగింపు బయలుదేరింది ఊరేగింపు సాగుతుండగా అనేక రోడ్ల మొగల్లో కార్మికులు గుంపులు గుంపులుగా వచ్చి కలవసాగారు. సరిగా ఊరేగింపు రాజవీధిలోని కూరగాయల మార్కెట్టుకు రాగానే అప్పటి వరకూ క్యాసులాంటి సెంటరువద్ద మహాసభ జరుపుకున్న దాదాపు 800 మంది రిక్షా కార్మికులు కూడా కలిశారు. వారినికలుపుకొని దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో ఊరేగింపు సాగిపోయింది ప్రదర్శనకు శ్రీప్రభాకర చౌదరి, రాపువయ్య పడాల రామారావు జట్ల లేబరు నాయకులయిన కనపరెడ్డి వీరరాజు పున్నాక అర్జున్ పెసిరెడ్ల ముత్యాలు ఓడూరి కన్నయ్య ప్రభృతులు నాయకత్వంవహించారు

జాంపేట సెంటర్ కొబ్లాక్ ట్రాన్స్‌వర్కర్స్ యూనియన్ ఆఫీసువద్ద బహిరంగసభ జరిగింది.

ఆ సభకు శ్రీ ఎ వి రమణయ్య అధ్యక్షత వహించారు శ్రీయుతులు ప్రభాకరచౌదరి పడాల రామారావులు ఈ సభలో మాట్లాడారు

మిన్నంటే ఆహారధాన్యాల ధరలపై ప్రభుత్వ విధానాన్ని నిశితంగా విమర్శిస్తూ ఆగస్టు 24 నుండి 29 వరకూ దేశం మొత్తంపై జరిగే చారిత్రక సత్యాగ్రహ సమరంలో కార్మికులంతా సత్యాగ్రహులుగా చేరాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆహారపదార్థాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వమే చేయాలని బ్యాంకులను జాతీయం చేయాలని 500మందికి ఒక చౌకడిపో పెట్టాలని బియ్యం కిలో 46 పైసలకు అమ్మాలని దొంగనిల్వలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఈ సభలో తీర్మానం చేశారు.

ఈ 9 వ తేదీ నిరసనప్రదర్శనను విచ్ఛిన్నం చేయడానికి స్థానిక పోటీపార్టీ నాయకుడైన శ్రీ బాలాజీదాస్ రిక్షాకార్మికులచే రిక్షాలు కట్టించేలా చేయాలని రిక్షాయజమానులకు రాసిన లేఖ పోలీసులకు ఫోనుచేసి యాత్రలో రిక్షా కార్మికులు కలవకుండా చేయడానికి సాగించిన విచ్ఛిన్నకర్యలను వక్తలంతా వెల్లడించినప్పుడు కార్మికులంతా శ్రీ బాలాజీదాస్ చర్యలను అసహ్యించుకొన్నారు ఎన్ని విచ్ఛిన్నకర్యలు సాగినా మునుపెన్నడూ లేనంత ఐక్యంగా కార్మికవర్గం నిలిచి యీ యాత్రను విజయవంతం చేసినందుకు శ్రీప్రభాకరచౌదరి అభినందనలు తెలియచేశారు

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

సాయంత్రం 6 గంటలకు టౌనుహాలులో తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు నాయకుడైన శ్రీ అల్లూరి వెంకటరామరాజు అధ్యక్షతన మరో బహిరంగసభ జరిగింది ఆ సభలో అఖిలభారత కమ్యూనిస్టు నాయకులు శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు ప్రభుత్వం అవలంబించే ఆహారవిధానాన్ని నిశితంగా విమర్శించారు దొంగ నిల్వలను బయటికితీసి ఈ ప్రకటితమైన రేట్లకు ప్రజలకు బియ్యాన్ని పంచకపోతే ఉత్తరప్రదేశ్‌లో జరిగినట్లు అన్నార్తులే ఆహారధాన్యాలను స్వాధీనంచేసుకొనే పరిస్థితి సంభవించవచ్చునన్నారు. అట్టిపరిస్థితికి ప్రభుత్వానిదే బాధ్యత కాగలదని అన్నారు.

"వచ్చే రెండు మాసాలూ అతి గడ్డు మాసాలు. నేడు అవలంబిస్తున్న విధానాన్నే ప్రభుత్వం ఇకముందుకూడా కొనసాగించినట్లయితే బెంగాలులో జరిగినలాంటి మహాక్షామాన్ని భారతావని అంతా ఎదుర్కొనే పరిస్థితి తప్పక ఏర్పడుతుంది." అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

దేశంలో గత సంవత్సరంకంటే యీ యేడు వరి ఎక్కువ పండినట్టు మంత్రులే ఒప్పుకొంటున్నారని అయినప్పుడు బియ్యం దొరక్కపోవడానికి ధరలు విపరీతంగా పెరిగిపోడానికి కారణమేమై వుంటుందో విజ్ఞులంతా ఆలోచించాలని శ్రీ రాజేశ్వరరావుగారు కోరారు ఈ ధరల పెరుగుదల గత 20 సంవత్సరాల్లో ఎంత పెరిగిందో యీఒక్క ఏడాదే అంతపెరిగిందనీ రూపాయి విలువకూడా 100 పైసలనుండి 17 పైసలకు పడిపోయినట్టు అర్థికశాఖ ప్రవీణులే ప్రకటించారని యీ కృత్రిమ పెరుగుదలకు కారణం మన దేశంలోని గుత్తాధిపతుల చేతుల్లో ఉన్న బ్యాంకులు దొంగ నిల్వదారులకు ఇతోధికమైన ఋణాలివ్వటమేనన్నారు అందుచేత బ్యాంకులను జాతీయం చేయాలని డిమాండ్‌ను కమ్యూనిస్టుపార్టీ జాతీయ కోర్కెగా రూపొందించి, గత సెప్టెంబరులో ఢిల్లీకి బ్రహ్మాండమైన మహా విజ్ఞాపన యాత్రను నడిపిందని పార్లమెంటులోనూ బయటా ఉన్న అనేకమంది కాంగ్రెస్ వాదులుకూడా యీ కోర్కెలను బలపరిచారని ఆయన మనవి చేశారు

శ్రీ రాజేశ్వరరావు తన ప్రసంగాన్ని పోటీ పార్టీవారల వైఖరిని బట్టబయలు చేయడంతో ముగించారు.

పోటీ పార్టీవారు భారత కమ్యూనిస్టుపార్టీ ఆహార పరిస్థితిపై తీసుకున్న వైఖరిని దురవగాహన చేసుకొని నిందాప్రచారానికి దిగారు. 'ఆహార సంక్షోభానికి మూల కారణ

(మిగతా 2 వ పేజీలో)

వాతావరణం

ఆగస్టు 10

బంగాళాఖాతంలో పూరీకి ఆగ్నేయంగా ఏర్పడిన వాయుగుండం బలపడి వాయవ్య దిశగా సాగిపోతూంది

ఈ కారణంగా వచ్చే 48 గంటలలో కోస్తా జిల్లాలలోని ఉత్తర ప్రాంతంలో భారీ వర్షం, దక్షిణప్రాంతంలోనూ తేలికరకం వర్షం కురిసే సూచనలున్నాయి

బందరు ప్రముఖుల విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

స్వామి అడ్వకేటు (కార్యదర్శి లైబ్రరీ క్లబ్) బందరు యస్ వి. రాపువయ్య ప్రెసిడెంటు ప్రెస్‌వర్కర్సు యూనియన్ బందరు యం లక్ష్మణరావు అడ్వకేటు కె ఆర్ ప్రసాదరావు, అడ్వకేటు వి రామకృష్ణారావు అడ్వకేటు వి విశ్వనాథశాస్త్రి అడ్వకేటు వి రాధాకృష్ణారావు. అడ్వకేటు.

అంకెం వెంకటపతి అడ్వొకేటు వి సీతారామారావు అడ్వొకేటు, కావూరి మద్దిరామయ్య అడ్వొకేటు తాడంకి వెంకట కృష్ణారావు అడ్వొకేటు టి సదాశివరావు అడ్వొకేటు భాగవతుల రామారావు అడ్వొకేటు వర్మా ప్రసాద్ అడ్వొకేటు కె రంగారావు అడ్వొకేటు ఎలమందలి విశ్వేశ్వరరావు అడ్వొకేటు పోడవరపు మధుసూదనరావు అడ్వొకేటు మోహమూడి శ్రీహరిరావు కార్యదర్శి బందరుపట్టణకమ్యూనిస్టుకమిటీ మెట్లవీరయ్య కార్యదర్శి బందరుతాలూకా కమ్యూనిస్టు కమిటీ గోవాడవీరలక్ష్మణరావు సంపాదకులు భాగ్య వశ

చాకో గ్రూపు ఢిల్లీ పయనం
శంకర్ మంత్రివర్గంపై ఫిర్యాదు చేయడానికి

తిరువనంతపురం ఆగస్టు 9

కేరళలో చాకో గ్రూపుకుచెందిన 4 గురితో కూడిన ప్రతినిధివర్గంనేడు ఢిల్లీకిబయలుదేరింది. వీరు ప్రధాని శాస్త్రిని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంలోని ఇతర సభ్యులను కలుసుకొని శంకర్ మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని కోరతారు.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ చెరియన్ కప్పన్ నాయకత్వం వహించారు ముఖ్యమంత్రిపైగల అవినీతి ఆరోపణలను గురించి వెల్లడి చేస్తామని వాటిపై మంత్రివర్గం రాజీనామా అనంతరం విచారణ జరపాలని కోరతామని శ్రీ కప్పన్ తెల్పారు

ప్రతినిధివర్గంలో శ్రీ కప్పన్‌తో బాటు శ్రీ గోపాలకృష్ణ పణిక్కర్ శ్రీ ఎ యం అంథాపర్ శ్రీ ఇ జె జాన్‌జాకబ్‌లు ఉన్నారు

ఈ ప్రతినిధివర్గం శ్రీ శాస్త్రితోబాటు కామరాజ్, ఇందిరాగాంధీ, సాదిక్ అలీలను కూడా కలుసుకుంటుంది.

ముఖ్యమంత్రి వ్యాఖ్య

ఈ విషయంపై మీ అభిప్రాయ మేమిటని ముఖ్యమంత్రి శ్రీ శంకర్‌ను విలేకరులు ప్రశ్నించగా తాను చేసేదేమీ లేదని వాళ్ళ ఇష్టమొచ్చినట్లు చేసుకోనివ్వమని అన్నారు

దక్షిణ రైల్వేలో రాకపోకలు బంద్

కోయంబత్తూరు ఆగస్టు 8

దక్షిణ రైల్వేలో ఈరోడ్ - తిరుచిరపల్లి సెక్షన్‌లో అమరావతి నదిమీద వున్న రైలు వంతెన బలహీనంగావున్న కారణంచేత నేటి మధ్యాహ్నం 1 గంట తర్వాత రైళ్ళ రాకపోకలు బందుచేయబడినాయి.

టెండరు నోటీసు
గంపలగూడెం పంచాయతీ

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా గంపలగూడెం పంచాయతీకి యీ క్రింద వుదహరించిన వని సప్లయి చేయుటకుగాను డి. 20-8-64 న సాయంత్రం 3 గంటల వరకు సీలు వేయబడిన టెండర్లు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 3 30 గంటలకు తెరువబడును డిపాజిట్టు కట్టని టెండర్లు అంగీకరింపబడవు తదితర వివరములు పంచాయతీ పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును

గవర్నమెంటు అప్రూవుడు కంపెనీలనుండి మెషిన్‌తో చేయబడినవి. ఆర్ సి సి. పైపులు 2 అ 1½ అ 1 అ డయామీటరు కలవి డిపాజిట్టు రూ 100-00
పైర్ల చీడతెగుళ్ళకు కావలసిన మందులు- డిపాజిట్టు రూ 40-00
పశువుల చికిత్సకు కావలసిన మందులు డిపాజిట్టు రూ 10 00

చంద్ర కోటేశ్వరరావు. బి ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

సర్కార్స్ పాలిటెక్నిక్ మచిలీపట్టణం - 2
ఎల్ సి ఇ. ఎల్ ఎం ఇ ఎల్ ఇ ఇ ఎల్ ఆర్ ఇ మొదటి సంవత్సరం పరీక్షలు

గత తొమ్మిది సంవత్సరములనుండి ఆంధ్ర గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు సివిల్ మెకానికల్ ఎలక్ట్రికల్ రేడియో ఇంజనీరింగ్ శాఖలలో శిక్షణ ఇచ్చుచూ రాష్ట్రమునందెల్ల హెచ్చు ఫలితములను వస్తుక్లాసులను పొందుచున్న ఈ సంస్థలో ఎల్ సి ఇ ఎల్ ఎం ఇ ఎల్ ఇ ఇ ఎల్ ఆర్ ఇ మొదటి సం॥ పరీక్షలకు ఏప్రియల్ 1965లో ప్రైవేటుగా వెళ్ళనైయున్నవారికి నిపుణులైన ఇంజనీర్లు లెక్చరర్ల ద్వారా ప్రత్యేకమైన కోర్సులు ప్రారంభింపబడినవి. వివరములకు వెంటనే ప్రిన్సిపాల్‌గార్కి వ్రాయుండి.

ప్రిన్సిపాల్ ఎస్ టి జ్ఞానప్రకాశం. ఎం ఇ ఏ. ఎం ఐ ఇ
రిటైర్డు సూపరింటెండింగ్ ఇంజనీర్


తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును
తయారీదారులు కూంగిరార్ శాస్త్రిమెట్ విజయవాడ

CURRENT IMPORTANT

LENIN S PRINCIPLES AND STANDARDS OF PARTY LIFE L Slepov, Rs 0-20

Lenin was the founder and leader of the world s first Marxist party of a new type the Communist Party of the Soviet Union Lenin regarded the party as the main strength of the working class and all working people for building socialism Given in this study is the significance of Lenin s principles and standards in today s conditions.

V I LENIN ON PROLETARIAN INTERNATIONALISM A Azizyan Rs 0-30

The slogan Workers of all countries unite was given by the founders of scientific socialism and since then it has been the battle cry of communist and worker s movement all over the world Lenin s contribution to the idea of proletarian internationalism is immense and it is of utmost importance in the present situation

Postage extra
VISALAANDHRA PUBLISHING HOUSE,
M chavaram P O VIJAYAWADA-4
VISALAANDHRA BOOK HOUSE,
Sult n Bazar HYDERABAD

బ్యాంకుల సత్వర జాతీయకరణకై దేశవ్యాపిత ఆందోళన
హింద్ మజ్దూర్ సభ కార్యవర్గ తీర్మానం

కలకత్తా ఆగస్టు 9

బ్యాంకుల్ని సత్వరం జాతీయం చేసి తమ ఉత్పత్తులను చౌకగా వడ్డీ వ్యాపారులకు ధాన్యం టోకు వర్తకులకు అమ్ముకునే దుస్థితి నుంచి తప్పించేందుకుగాను పేద రైతాంగానికి విరివిగా పరపతి సౌకర్యాలు కల్పించాలనీ ఎటువంటి ఆలస్యం లేకుండా ధాన్యం వ్యాపారాన్ని చేపట్టి దానికి అవసరమైన యంత్రాంగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అఖిల భారత హింద్ మజ్దూర్ సభ కార్య నిర్వాహక వర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

ఈచర్యలను ప్రభుత్వంతీసుకునేందుకు కార్మికవర్గాన్ని సమిష్టి కార్యాచరణకు సన్నద్ధం చేయాలని తీర్మానించింది

రెండురోజులుగా జరుగుతున్న కార్యవర్గ సమావేశం నేటితో ముగిసింది

ఆహారసమస్యపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి ఫలితంగా దొమ్మీలు కొట్లాటలకు దారితీయవచ్చు అని కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

“దేశమంతటా చౌకడిపోలు ఏర్పాటు చేసి ఉద్యోగులకు, కార్మికులకు నిత్యావసర వస్తువులు సప్లయి చేయడానికి వీలుగా ప్రభుత్వం చట్టంచేయాలి ఇదివరలో కుదిరిన ఒప్పందాలు, అవార్డులతో నిమిత్తం లేకుండా ధరల పెరుగుదల కనుగుణంగా కరువుభత్యం పెంచాలి అని ఆ తీర్మానంలో వుంది

కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో యింకా యిలా వుంది.

చుక్కలంటుతున్న ధరలను వెన్వెంటనే అదుపులో పెట్టకపోతే మూడవ పంచవర్ష ప్రణాళిక దెబ్బ తినటం ఖాయం 4 వ ప్రణాళికలో పారిశ్రామిక అభివృద్ధి ఉద్యోగాల కల్పన అనే ఆశయాలు మాటలుగానే మిగిలి పోతాయి ”

ఆహారధాన్యం టోకు వర్తకుల ఒత్తిడివల్ల కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల అవాస్తవిక ఆలోచనలవల్ల త్రైపాక్షిక మహాసభలో ప్రభుత్వం యిచ్చిన హామీలను నెరవేర్చడానికి ఇంతవరకు ఏ చర్యా తీసుకోలేదు ”

“రక్షణచట్టం క్రింద ప్రభుత్వానికున్న అధికారాలను బ్లాక్‌మార్కెటీర్లమీద, దొంగ నిల్వదార్లమీద ఉపయోగించి ఆహారసమస్యా పరిష్కారానికి తీవ్ర చర్యలు తీసుకోవాలి ”

బర్మాలోని భారతీయుల ఆస్తివివరాలను తమకు కూడా తెల్పమని రంగూన్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది.

షేక్ అబ్దుల్లాకు ఫరూకీ సవాల్
తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయమని

శ్రీనగర్ ఆగస్టు 8

తాను (ఫరూకీ) బక్షీగులాం ఏజెంటని షేక్ అబ్దుల్లా చేసిన ఆరోపణను రుజువు చేయవలసిందిగా ఫరూకీ నేడిక్కడ సవాలు చేశారు.

తన అనుచరులకూ అబ్దుల్లా అనుకూల వర్గానికి మధ్య ఇటీవల జరిగిన ఘర్షణల తర్వాత మొట్టమొదటిసారిగా ఒక బహిరంగ సభలో ఫరూకీ ప్రసంగిస్తూ తన ఆరోపణలను అబ్దుల్లా 15 రోజులలో రుజువు చేయలేక పోతే ఆయన తాను చేసిన ఆరోపణలను ఉపసంహరించుకోవాలి అని అన్నారు

తనకు వ్యతిరేకంగా కాశ్మీరులో తప్పుడు ప్రచారాన్ని సాగించి ముస్లిం ఐక్యతను చిన్నాభిన్నం చేయడానికి అబ్దుల్లా ప్రయత్నిస్తున్నాడని ఫరూకీ విమర్శించారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ భారత ప్రధానితో త్వరలో కలుసుకొని కాశ్మీర్ సమస్య సుస్థిర పరిష్కారానికి ఒక మార్గం కనుగొంటారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

లంచగొండితనం గురించి ఎక్కువ మాట్లాడరాదట!
శ్రీమతి ఇందిరాగాంధి వింత వ్యాఖ్య

న్యూఢిల్లీ ఆగస్టు 9

అవినీతి ప్రపంచంలో ఏదేశంలో లేదు? ప్రతిదేశంలోనూవుంది అలాగే మనదేశంలోకూడా వుంది కాని కొందరుచెప్పేసంత ఎక్కువగాలేదు మన దేశంలో ఎంతమంది అవినీతి పరులున్నారు? లేక అవినీతి పరులుగా వుండటానికి ఎంతమందికి మార్గాలున్నాయి? అనిశ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అవినీతిని గురించి మాట్లాడేవారిపై ఉరిమారు ధనికులు మరింత ధనికులవుతున్నారనే మాట వాస్తవంకాదని బుకాయించారు

స్వాతంత్ర్యయోధుల పునఃసంగమ కమిటీ సమావేశంలో ఆవిడ ప్రసంగిస్తూ ఉన్న సమస్యను గోరంతలు కొండంతలుచేసి చెప్పటంవల్ల ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని అన్నారు

“అవినీతి గురించి అధికంగా మాట్లాడటం సామాన్యుని నిరుత్సాహ పరుస్తుంది. బయటి ప్రపంచ విశ్వాసాన్ని సడలించుతుంది” అని ఆవిడ చెప్పారు.

ఔనత్యము క్రమశిక్షణ లేని ప్రజలున్న జాతికి స్వాతంత్ర్యానికి ముందు ఆ తర్వాత గణనీయమైన విజయాలు సాధించటం ఎలా సాధ్యం అయ్యింది అని ప్రశ్నించారు.

ఆవిడ ఇంకా యిలా అన్నారు.

అవినీతి ఉన్నమాట వాస్తవం ఆ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించాలి మొత్తం మీద ప్రజలు మంచివారేనని అవినీతి పరులు కారని మనం అంగీకరించాలి

మనం అవినీతి పరులం, పెద్దవాళ్ళం అని మినహా వార్త పత్రికల్లో వేరే నాకు కనుపించటం లేదు. మన మంచి పెద్దల గురించి ఆలోచించటం ఇప్పటికి అలస్యమయిందని నా అభిప్రాయం

ఇదివరకటి నైతిక స్థాయినుంచి దేశప్రజలు ఎంతవరకు దిగజారారో మనం పరిశీలించాలి మొత్తం దేశమంతా అవినీతి మయం కాదు వృద్ధులయిన స్వాతంత్ర్య యోధుల వంక చూస్తూ మీరు అవినీతిపరులు కారని నాకు తెలుసు. నేను అవినీతిపరురాల్ని కాదు ఈ దేశంలో మెజారిటీ ప్రజలు అవినీతిపరులు కాదు

మంచానపడివున్న రోగివద్దకు పోయిన డాక్టరు ఆయన మిత్రులు నువ్వు చనిపోతావు చనిపోతావు అంటే ఆ రోగి త్వరగా చచ్చిపోతాడు

అందువల్ల మనల్ని మనం అవినీతి పరుల మని పిల్చుకోవటం సరికాదు మనం వేసే మందు రోగం నయం చేసేదిగా వుండాలి గాని రోగిని చంపేదిగా కాదు

“ధనికులు మరింత ధనికులవు తున్నారు పేదలు మరింత నిరుపేదలవు తున్నారు అనే క్రొత్త నినాదం ఒకటి దేశంలో విన వస్తున్నది. ఇదికూడా పొరబాటు

మొత్తంమీద దేశంలో జీవన స్థాయి గత 17 సంవత్సరాలుగా పెరిగింది ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది

తూర్పుగోదావరిజిల్లా రాజకీయ తరగతులువాయిదా

రాజమండ్రి ఆగస్టు 9

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టుపార్టీ రాజకీయ తరగతులు ఆగస్టు 12 13 14 వ తేదీలలో జరుగుతాయని లోగడ ప్రకటింపబడింది ఆ తేదీలలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశాలు వున్నందున అధిక ధరలపై సత్యాగ్రహ కార్యక్రమం ప్రధాన సమస్యగా వున్న దున్నూ ఈ రాజకీయ తరగతులు వాయిదా వేయబడ్డాయి ఈ మార్పును సభ్యులెల్లరు గమనింపవలెను (వి వి)

బొంబాయి బంద్

(1 వ పేజీ తరువాయి)

శ్రీ యస్ జి పాట్కర్‌లు కూడా ఈ సభలో ప్రసంగించారు

12 వ తేదీన జరిగే మహారాష్ట్రబంద్ ను జయప్రదం చేయడానికి కమ్యూనిస్టు పార్టీ సంయుక్త సోషలిస్టు పార్టీ ఇతర ప్రతిపక్షాలు చురుగ్గా కదలి పని చేస్తున్నాయి ఇక సమ్మెకు రెండు రోజులు ఉంది. ఇంతవరకు సమ్మెలో పాల్గొనాలా లేదా అని ఆలోచనలోవున్న అనేక సంఘాలు సమ్మెలో పాల్గొనడానికి తమ సంసిద్ధతను వ్యక్తంచేస్తూ ప్రకటనలు చేస్తున్నాయి

ఆగస్టు 12 సమ్మెలో షాపులలో పనిచేసే గుమస్తాలు కూడా పాల్గొనబోతున్నట్లు వారి సంఘం ప్రకటించింది ఒక్క బొంబాయి నగరంలోనే షాపు గుమస్తాలు లక్ష మందికి పైగా వున్నారని కార్యావరణ కమిటీ ప్రతినిధి ఒకరన్నారు

మందుల కంపెనీలలో పనిచేసే కార్మికులు కూడా సమ్మెలో పాల్గొనబోతున్నారు. వీరి సంఖ్య 15 వేలకు పైగా వుంది

హర్తాళ్ అక్కరలేదని పూనా కాంగ్రెసు కమిటీ తీర్మానం

ఆహార పరిస్థితిని చక్కబరచడానికి రాష్ట్ర ప్రభుత్వం తన యావచ్ఛక్తిని వినియోగిస్తున్నందున ఆగస్టు 12 వ హర్తాళ్ అవసరంలేదని పూనా కాంగ్రెస్ కమిటీ ప్రకటించింది.

“మహారాష్ట్రబంద్” ఉద్యమం ఆహార పరిస్థితిని చక్కబరచదనీ అందువల్ల ప్రభుత్వానికి సహాయపడే పద్ధతిలో ప్రతి పక్షాలు వ్యవహరించాలని తీర్మానించింది

ఆర్థిక అభివృద్ధి క్రమంలో రైతుల కుపయోగించే గ్రంథాల రచనకు విశ్వ విద్యాలయాలు పూనుకోవాలని వి. కె ఆర్ వి. అన్నారు

* * *

మహార్‌పూర్ణానంద్ అక్బహార్ గ్రామాలకు గండక్ నది వరద కారణంగా ప్రమాద మేర్పడింది.

పారిస్ సభకు సౌవన్నఫౌమా అంగీకారం
ఆగస్టు 24 న జరగాలని సూచన

వియంతియాన్ ఆగస్టు 9

లావోస్ సమస్యపై త్రిపక్ష సమావేశాన్ని లావోస్‌లో జరుపుదామంటూ పాథెట్ లావో నాయకుడు సౌఫనోవాంగ్ చేసిన సూచనను సౌవన్నఫౌమా అంగీకరించినట్లు తెలుస్తూంది.

సమావేశంలో జనరల్ ఫౌమీ నోసవాన్ కూడా పాల్గొంటారు ఈ సమావేశం ఆగస్టు 24న జరగాలని శ్రీ సౌవన్నఫౌమా సూచించారట

త్రిపక్ష సమావేశం పారిస్‌లో జరగడం ఫ్రాన్సు సాధించిన “రాజనీతి విజయం” గా చెప్పబడుతూంది.

వియత్నాం కంబోడియా లావోస్‌లను తటస్థ రాజ్యాలు వుంచాలని జనరల్ డిగోల్ వాదిస్తున్నారు

1962లో జరిగిన జెనీవా సభ సహాధ్యక్షులు బ్రిటన్ సోవియట్‌లూ అంతర్జాతీయ కంట్రోల్ కమిషను సభ్యులు ఇండియా కెనడా పోలెండులు ప్రేక్షకులుగా పాల్గొంటాయా అనేది ఇంకా తెలియలేదు

ఢాకాలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు
ఉత్తర వియత్నామ్‌పై దాడికి మేధావుల నిరసన

ఢాకా ఆగస్టు 9

ఉత్తర వియత్నాంకు వ్యతిరేకంగా అమెరికా సాగించిన సైనిక దురాక్రమణ చర్యలను ఖండించడానికి ఢాకాలోని రచయితలూ న్యాయవాదులూ పాత్రికేయులూ విద్యార్థులూ నేడిక్కడ ప్రదర్శనలు జరిపారు సైనిక కూటాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు

ప్రదర్శనానంతరం సభ జరిపి అమెరికా దురాక్రమణ చర్యలను ఖండించారు.

మాజీ హైకోర్టు న్యాయమూర్తి మహమ్మద్ ఇబ్రహీం ఈ సభలో ప్రసంగించారు.

సైనిక కూటాలన్నింటినీ రద్దుచేయాలని శాంతియుత పద్ధతుల ద్వారానే వివాదాలన్నింటిని పరిష్కరించుకోవాలని కోరుతూ ఈ సభ తీర్మానించింది.

కాంగోకు విదేశాల ఆయుధ సాయం
కోరినట్లు షోంబే ప్రకటన

లియోపాల్డు విల్లే ఆగస్టు 9

కాంగో తూర్పుభాగంలో సాగుతున్న విప్లవాన్ని అణిచేటందుకు తాను ఏ విదేశీప్రభుత్వం యొక్క సహాయంకోరలేదనీ అయితే కాంగో మిత్రదేశాల నుంచి ఆయుధాలు కోరాననీ కాంగోప్రధాని మోసె షోంబే నేడు పత్రికా విలేకరుల సభలో చెప్పారు

నాయందు శక్తివిశ్వాసాలుగల 15 వేల మంది సైనిక పోలీసు బలగాలూ కాంగో జాతీయ సైన్యమూ ఈ విప్లవాన్ని అణచివేయగలవు అన్నారు షోంబే

కావేరి, హేమావతి నదుల వరదలు తగ్గుముఖం పట్టాయి.

కార్మికోద్యమానికి పిడివాదుల విఘాతం
ఇల్లెందు ప్రాంతం పార్టీ కార్యకర్తల సభలో శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ విమర్శ

ఇల్లెందు ఆగస్టు 8

కార్మిక వర్గాన్ని కలవర పెడుతున్న అతితీవ్ర సమస్యల ఆధారంగా మన పార్టీ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ల ఆధ్వర్యాన దేశవ్యాప్తంగా ఉద్యమం ఉధృతమవుతున్న తరుణంలో పిరిగ్గా పిడివాదులు మన పార్టీని విచ్ఛిన్నం చేయ సమకట్టారు. పార్టీ చైర్మన్ శ్రీ డాంగేపై నీచ ప్రచారం ప్రారంభించారు ఇందువల్ల మన ఉద్యమంలో తాత్కాలికంగా గందరగోళం యేర్పడి. వెనుకబట్టు పట్టింది అంటూ శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ యీ నెల 6 వ తేదీన యిక్కడ జరిగిన పార్టీసభ్యుల, సానుభూతిపరుల సమావేశంలో వివరించారు

జోరున వర్షం కురుస్తున్నా ఈ సమావేశానికి ఇల్లెందు ప్రాంతం అంతటినుండి 30 మంది పార్టీ కార్యకర్తలూ సానుభూతిపరులూ హాజరైనారు

శ్రీ ఛత్రూప్‌సింగ్ సమావేశానికి అధ్యక్షత వహించారు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ బోడెపూడి రామకోటేశ్వరరావు రాష్ట్ర సమితి నాయకులు శ్రీయుతులు వై. వి. కృష్ణారావు మఖ్దూమ్ మొహియుద్దీన్‌లను పరిచయం చేశారు

పార్టీ సభ్యులూ అనుయాయులూ పిడివాద ముఠా నాయకుల కవ్వింపులకు రెచ్చిపోరాదనీ, సాధారణ పార్టీ సభ్యులకూ సానుభూతి పరులకూ పార్టీ విధానాలూ సిద్ధాంత అవగాహనలూ యేవిధంగా సరైనవో ఓపికతో వివరించాలని ఆయన చెప్పారు

కార్మికోద్యమం కరువు భత్యం బోనస్ అధికధరలు మొదలైన సమస్యలపై తిరిగి ఆందోళన ప్రారంభించిందని చెబుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించేటందుకు పార్టీ ప్రారంభించనున్న సత్యాగ్రహోద్యమంలో అంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ విఠల్‌రావు పార్టీ ఐక్యతనూ కార్మిక వర్గ ఐక్యతనూ కాపాడుకొంటూ ఉద్యమాన్ని పటిష్ఠం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వై. వి. కృష్ణారావు పోటీపార్టీవారి కవ్వింపులకు పార్టీ సభ్యులుగానీ సానుభూతి పరులుగానీ రెచ్చి పోరాదనీ రాజకీయ సిద్ధాంత ప్రాతిపదికలపై వారి విచ్ఛిన్నచర్యలను ప్రతిఘటించాలనీ ఉద్బోధించారు

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఛత్రూప్‌సింగ్ మాట్లాడుతూ తాను గతంలో పొరబాటు అవగాహనలతో పోటీపార్టీని అనుసరించాననీ తన పొరపాటును గుర్తించి దానిని సరిదిద్దుకొని పార్టీ విధానాలనే అనుసరించడానికి నిశ్చయించుకున్నాననీ ప్రకటించారు.

పోటీపార్టీ వారు అదే రోజు ఇల్లెందులో వేరే ఒక మీటింగ్ యేర్పాటు చేశారు పార్టీ సమావేశానికి సభ్యులూ సానుభూతి పరులూ హాజరు కాకుండా చేయాలని ప్రయత్నించి విఫలమైనారు. (వి. వి)

బ్యాంకు ఉద్యోగులు

(1 వ పేజీ తరువాయి)

పాల్గొనడం లేదు

బ్యాంకు ఉద్యోగులు ఫెడరేషన్‌తో శాంతియుత సంప్రతింపులు జరపడం ద్వారానే వివాదాలన్నింటినీ దరిచి పరిష్కరించుకొనుటమే భావ్యమని ఈ విషయంలో మూడవ పక్షం జోక్యం కల్పించుకొనడం అనవసరమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ చెప్పినట్లు బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ కార్యదర్శి నేడు ఒక ప్రకటన చేశారు.

కాంపెన్‌సేటరీ అలవెన్సుచెల్లించేవిషయంలో సహా బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ డిమాండ్లు నన్నింటినీ చర్చించడానికి ఫెడరేషన్ ప్రతినిధులూ స్టేట్ బ్యాంక్ ఛైర్మన్‌ల మధ్య నిన్న సమావేశం జరిగింది.

బ్యాంకు ఉద్యోగుల కోర్కెల సాధనకు ఆందోళనా పద్ధతులను చేపట్టవలసిన అవసరం యేర్పడినప్పటికీ కూడా అలాంటి ఆందోళన పద్ధతులను చేపట్టడానికి ఇంతవరకూ ఫెడరేషన్ నిర్ణయించలేదనికూడా ఆ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు

బ్యాంకుల చెక్కులను డ్రాఫ్టులను బిల్లులను ఈ నెల 12వ తేదీనుండి ఆమోదించడానికి బ్యాంకర్లు తీసుకున్న నిర్ణయానికి హర్షం ప్రకటిస్తూ ఢిల్లీ స్టేట్‌బ్యాంక్ ఉద్యోగుల ఫెడరేషన్ నేడొక పత్రికా ప్రకటన చేసింది

చెక్కుల స్వీకరణను బ్యాంకర్లు గత కొన్ని రోజులుగా నిలిపివేసిన విషయం పాఠకులకు విదితమే

చెక్కులబిల్లుల మార్పిడి విషయంలో బ్యాంకు మేనేజిమెంటుకూ వ్యాపారులకూ వ్యాపార సంస్థలకూ బ్యాంకు ఉద్యోగులు పూర్తి సహకారం యివ్వగలరని కూడా ఆ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు

బ్యాంకర్లు తీసుకున్న ఈ చర్య వివాదాల పరిష్కారానికి జరగబోయే త్రైపాక్షిక సమావేశం ఫలప్రదం కావడానికి మంచి వాతావరణం ఏర్పరచ గలదన్న ఆశాభావాన్ని ఆ ప్రకటన వ్యక్తపరిచింది.

సైప్రస్‌పై దాడి చేసేహక్కు కలదట
టర్కీ వితండవాదన

అంకారా ఆగస్టు 9

సైప్రస్‌మీద జరిగిన దాడిని టర్కీ ప్రభుత్వం పోలీసు చర్యగా చిత్రీకరిస్తూ నేడొక ప్రకటన చేసింది సైప్రస్‌లోని టర్కీ జాతీయులను రక్షించేందుకు సైప్రస్‌మీద దాడి చేసే అధికారం తమకు కలదని ఆ ప్రకటనలో టర్కీ పేర్కొన్నది

తుదిదాకా సైప్రస్ ప్రతిఘటన

తమదేశ సమగ్రతను కాపాడుకునేందుకు స్వాతంత్ర్య పరిరక్షణకు సైప్రస్‌లోని గ్రీకు జాతీయులు తుదిదాకా పోరాడగలరని సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ గతరాత్రి ఉద్ఘాటించారు.

అమెరికా వైఖరి

గ్రీకు టర్కీల మధ్య పోరాటం తిరిగి ప్రారంభం కావటంపట్ల అమెరికా ప్రభుత్వం తీవ్రఆందోళనను అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు వ్యక్తం చేశారు శాంతియుతంగా సమస్యను పరిష్కరించటంలో ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలకు అమెరికా ప్రభుత్వ అండదండ లుంటాయని ఆయన అన్నారు

బలరామి రెడ్డిచే చౌకదుకాణాలతనిఖీ
అనేక దుకాణాలు తెరవని దుస్థితి

హైదరాబాద్ ఆగస్టు 10

హైదరాబాద్ నగరంలోని కొన్ని చౌకదుకాణాలకు ఆకస్మికంగా వెళ్ళి వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి మొన్న తనిఖీ చేసారు చౌక దుకాణాల పరిస్థితి మంత్రిగారికి దిగ్భ్రమ కల్పించిందట

ప్రభుత్వ సబ్సిడీపై బియ్యం అమ్మవలసిన అనేక దుకాణాలు మంత్రిగారు వెళ్ళేటప్పటికి సరకులేదనో మరో కారణంతోనో మూసివేసి వున్నాయి మంత్రి సందర్శించిన ప్రాంతంలో రోజుకి 24 గంటలు పనిచేసే పిండిమరవుంది పిండిచేయుటకు పైసలకుతప్ప ఇందుగాను ఆమిల్లుకు రోజుకు 4 టన్నుల గోధుమలు వస్తున్నాయి కాని ఆ ప్రాంత ప్రజలెవ్వరికీ ఆ మిల్లుదగ్గర ఒక్క చిటికెడు పిండి అమ్మటలేదు ఆ మిల్లుకు 20 గజాల దూరంలో ఒక చౌకదుకాణంవుంది దుకాణంలోవున్న 1½ బస్తా గోధుమలు తమకు దొరకకుండా పోతాయేమో ననే ఆందోళనకొద్దీ 300 మంది ప్రజలు ముఖ్యంగా స్త్రీలు ఒకరికంటె ఒకరు ముందు నిలబడాలని తోసుకుంటున్నారు

అదే ప్రాంతంలో ఎంఎవాకోటా ఇచ్చే అనేక దుకాణాలు వున్నాయి కాని తమకెవ్వరికి ఒక్క 1/4 కిలో పంచదార దొరకటం లేదని ప్రజలు మంత్రికి తెలిపారు.

మంత్రి ఇటికే వెలుతూ నగర లోని 200 చౌకడిపోలకు గోదాములను వెంటనే విడుదలచేయమని ఉత్తర్వులిచ్చారు తెలపులతో నిమిత్తంలేకుండా రోజూ ఉదయం 7 గంటలనుంచి మనిషికి 5 కిలోల వరకు ఇమ్మని ఎఫ్‌సిఐ సప్లయి అధికారులకు సూచన లిచ్చారు

మంత్రి బలరామిరెడ్డి ఉస్మాన్‌గంజ్ టోకు దుకాణాల వద్దకు వెళ్ళారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మమని ఆయన టోకు వ్యాపారుల్ని కోరారు”

ప్రభుత్వం క్వింటాల్ 62 రూపాయల ధర నిర్ణయించిన బియ్యం 68 రూపాయలకు తక్కువ ఇవ్వనన్న టోకువ్యాపారి పేరును ఒక చిల్లరవ్యాపారి మంత్రికి చెప్పారు మంత్రి ఆ టోకు వ్యాపారిని అడిగితే నేనలా అనలేదని అన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన బియ్యం ధరలున్న పేపరు ఒక దానిని చేత్తో పట్టుకున్న ఒకపాత్రికేయుడు మంత్రితో యిలా అన్నారు:

నేను ప్రొద్దుటినుంచీ దుకాణాలన్నీతిరిగాను మీరు నిర్ణయించినధరకు ఎవ్వరూ బియ్యం ఇవ్వటంలేదు”

ఈ విషయమై పరిశీలన జరుపుతానని మంత్రి అన్నారు

మంత్రి ఉస్మాన్‌గంజ్ వచ్చేసరికల్లా చాలా మంది వ్యాపారులు గబగబా దుకాణాలు మూసివేశారు మరికొంతమంది ముఖాలు చాటు వేశారు.

రికాబ్‌గంజ్ వద్ద అనేకమంది మంత్రిని చుట్టుముట్టి తమ అవస్థను చెబుతూ ముందుకు పోనీయలేదు ఆ ప్రాంతంలో ఒకే ఒక చౌక దుకాణంవుంది ఆ దుకాణదారు సాధ్యమైనంత ఎక్కువమందికి బియ్యంఇవ్వడానికిప్రయత్నించి విఫలుడవుతూండటం మంత్రిచూశారు అక్కడే వున్న పిండిమిల్లు రోజుకు 24 గంటలు పనిచేస్తున్న సంగతిని ప్రజలు మంత్రి దృష్టికి తెచ్చారు ఆ మిల్లులో వున్న 20 బస్తాల పిండిని చౌక దుకాణంలో అమ్మమని అమ్మేవరకు మంత్రి అక్కడ వున్నారు

ఒక దుకాణంలో 55 పైసల కమ్మవలసిన పిండి 80 పైసల కమ్ముతుండటంచూశారు. ఆ వ్యాపారిని హెచ్చరిక చేయటం జరిగింది

పెకింగ్‌లో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

పెకింగ్ ఆగస్టు 9

“అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా న్యాయం పోరాటం సాగిస్తున్న వియత్నాం ప్రజలకు సర్వశక్తులూ సహాయం చేయడానికి చైనీయులు కృత నిశ్చయులైవున్నారు -అంటూ చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు లియావో చెంగ్-చీ నేడు ఇక్కడ జరిగిన ఒక అసమ్మతి ప్రదర్శనలో ప్రసంగించారు

ఆ ప్రదర్శనలో ఐదు లక్షలమందికి పైగా ప్రజలు పాల్గొన్నారు ప్రధాని చౌ ఎన్-లై కూడ సభలో వున్నారు

ఇంకా తాను ఏ చెయ్యదలచినదీ స్పష్టం చేయకపోయినా ఆగ్నేయాసియాలో నిర్దిష్టమైన ఆచరణకు చైనాప్రభుత్వం సంసిద్ధంగా వున్నట్లు పరిశీలకులు ఈ మాటలమీద వ్యాఖ్యానం చేస్తున్నారు.

పీపుల్స్ డైలీ ఒక సంపాదకీయంలో అమెరికన్లకు ఈ విధంగా హెచ్చరిక చేసింది

“ఇప్పుడే సంబరపడకండి వియత్నాం మీద ఆకస్మిక దాడిచేయడంతో సరిపడుతుందను కోకండి.

స్టేషన్ వాగన్ అమ్మకము

చెవర్‌లెట్ మోడల్ 1949 స్టేషన్ వాగన్ సక్రమముగా పనిచేయుచున్నది ఇటీవల రీకండిషన్ కూడా చేయబడినది ప్రతిరోజూ ఉదయము 8 నుండి 9 గంటలమధ్య చూచి నడపవచ్చును కావలసినవారు యజమానిని 38 ఎల్డామ్స్‌రోడ్ తేనాంపేట, మద్రాసు - 18, కలుసుకొనవచ్చును

సర్కార్స్ పాలిటెక్నిక్ మచిలీపట్టణం - 2
ఎల్ సి ఇ ఎల్ ఎం ఇ ఎల్ ఇ ఇ ఎల్ ఆర్ ఇ

గవర్నమెంటు పాలిటెక్నిక్‌లలో పై కోర్సులకు సీటు దొరకనివారు ఆంధ్ర గవర్నమెంటు సివిల్ మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పరీక్షల నిచ్చి గవర్నమెంటు పబ్లిక్ సంస్థలలో మంచి ఉద్యోగములు గ్యారంటీగా సంపాదించగలరు గత తొమ్మిది సం॥లుగా యీ కోర్సులు నడిపించుచూ రాష్ట్రమంతటిలో హెచ్చుఫలితములను వస్తుక్లాసులను పొందుచున్న ప్రసిద్ధసంస్థ ప్రాస్పెక్టసు అప్లికేషన్‌ఫారం ఒక రూపాయి

ప్రిన్సిపాల్, ఎస్ టి జ్ఞానప్రకాశం ఎం ఇ ఏ ఎం ఐ ఇ.
రిటైర్డు సూపరింటెండింగ్ ఇంజనీర్


మీ కోసమే తయారైనది...
కొత్త లైఫ్‌బాయ్

చూడండి మీ ప్రియమైన లైఫ్‌బాయ్
కొత్తసొంపు సుందరమైన
కొత్త కాగితపుపై మూత పట్టుకొనుటకు
వాటమైన కొత్త ఆకారంగల బిళ్ల మీకోసమే
తయారైందనిపించుతుంది దానితో స్నానం మీకు
ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది
కొత్త లైఫ్‌బాయ్ సబ్బును నేడే కొనండి!
ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యమున్నది
హిందూస్తాన్ లీవర్ ఉత్పత్తి

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షుడు) ఏటుకూరి బలరామమూర్తి, తుమ్మల వెంకట్రామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు విజయవాడ.